సాక్షి 24|7
జయశంకర్ భూపాలపల్లి
సోమవారం
21-8-2017

ఉల్లాసంగా.. ఉత్సాహంగా..

బొగత, లక్నవరం, పాకాలలో పర్యాటకుల సందడి



-8లో

వేగవంతంగా 'కాళేశ్వరం' పనులు

- భూనిర్వాసితుల సమస్యలను మంత్రుల దృష్టికి తీసుకెళ్తా
- మేడిగడ్డ ప్రాజెక్టులను సందర్శించిన టీడబ్ల్యూఆర్ డీసీ ప్రకాశ్

-10లో

డబుల్ స్లో



ములుగు మండలం చిన్నగుంటూరుపల్లిలో సెంట్రింగ్ లెవల్‌లో ఉన్న డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లు

- నత్త నడకన సాగుతున్న డబుల్ బెడ్‌రూమ్ పనులు
- సమయానికి అందని సెంట్రింగ్ సామగ్రి
- జిల్లాలో మల్లూరులో మాత్రమే ఇళ్లు పూర్తి
- మిగతా చోట్ల జాప్యమవుతున్న పనులు


ములుగు:

నిరుపేదలకు పక్కా ఇంటి కల సాకారం చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లను మంజూరు చేసింది. కానీ ఆయా ఇళ్ల నిర్మాణ పనులు నత్తనడకన సాగుతున్నాయి. మూడు నెలల్లో నిర్మాణాలు పూర్తి చేసుకొని గృహ ప్రవేశాలు చేయాలని నిర్ణయించినప్పటికీ పలు కారణాలతో ముందుకు సాగడంలేదు. ఇళ్ల నిర్మాణ పనులు వేగంగా, నాణ్యతగా చేపట్టేందుకు అధికారులు ఆయా లబ్ధిదారులను కూడా భాగస్వాములను చేశారు. అయినా ప్రయోజనం లేకపోయింది. నిర్ణయించిన తక్కువ రేటుకు పనులు చేయడానికి మేస్త్రీలు ముందుకురాకపోవడం, స్లాబ్ వేయడానికి జిల్లాలో సెంట్రింగ్ సామగ్రి సరిపడ అందుబాటులో లేకపోవడం అడ్డంకులు మారుతున్నాయి.

చిన్నగుంటూరుపల్లిలో 6 నెలలుగా..

ములుగు నియోజకవర్గంలోని మల్లూరులో డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లు మొదట మంజూరయ్యాయి. ఇక్కడ పనులు మొదలు పెట్టిన తర్వాత జగ్గన్నపేట గ్రామ పంచాయతీ పరిధిలోని చిన్నగుంటూరుపల్లిలో 43 ఇళ్లు నిర్మించేందుకు ఫిబ్రవరి 3న రాష్ట్ర గిరిజన శాఖ మంత్రి అజ్మీరా చందూలాల్ శంకుస్థాపన చేశారు. ఇప్పటివరకు ఆరు నెలలు గడుస్తున్నా ఒక్క ఇల్లు కూడా

- మిగతా 2లో



ఇక పక్కా లెక్క!

- 9లో

మినీ FOCUS

బంజారలు ఆర్థికంగా ఎదగాలి



మాట్లాడుతున్న శాసన సభాపతి సిరికొండ మధుసూదనాచారి

- సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి
- త్వరలో గ్రామ పంచాయతీలుగా తండాలు
- 'బంజార ఉద్యోగ ఉత్తమ సేవా పురస్కార్'లో స్పీకర్ మధుసూదనాచారి

భూపాలపల్లి అర్బన్:

జిల్లాలో వెనుకబడిన బంజార (లంబాడీ)లు ఆర్థికంగా ఎదగాలని, రాష్ట్ర శాసన సభాపతి సిరికొండ మధుసూదనాచారి అన్నారు. తెలంగాణ షెడ్యూల్డ్ ట్రైబ్స్ ఎంప్లాయీస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆదివారం జిల్లా కేంద్రంలోని సింగరేణి కమ్యూనిటీ హాల్‌లో జిల్లా స్థాయి బంజార ఉద్యోగ ఉత్తమ సేవా పురస్కార్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి

- మిగతా 2లో

సేవలకు సెలవు

జీడీఎస్ ఉద్యోగులు	
దేశవ్యాప్తంగా	2.67 లక్షలు
తెలంగాణలో	8,500
ఉమ్మడి వరంగల్‌లో	1,152

నిరవధిక సమ్మెలో జీడీఎస్ ఉద్యోగులు

- నిలిచిన ఉత్తరాల బట్వాడా, పార్సిళ్ల పంపిణీ
- గ్రామాల్లో వెలవెలబోతున్న పోస్టాఫీసులు
- ఉమ్మడి జిల్లాలోని 1152 మంది సమ్మెలో..

జనగామ: రోజుకు పది గంటల పని.. అరకొర వేతనం.. అమలుకు నోచుకోని సెంట్రల్ పెన్షన్ స్కీమ్‌తో ఇబ్బందులు పడుతున్న తమను గుర్తించి న్యాయం చేయాలని కోరుతూ గ్రామీణ డాక్ సేవక్ (జీడీఎస్) ఉద్యోగులు చేపట్టిన నిరవధిక సమ్మె ఉమ్మడి వరంగల్ జిల్లాలో ఐదో రోజుకు చేరింది. దేశవ్యాప్తంగా 2.67లక్షల మంది ఉద్యోగులు ఈనెల 16వ తేదీన రెడ్ టీషర్టులు, ఎర్రజెండాలతో సమ్మె బాటపట్టారు. ఇందులో ఉమ్మడి వరంగల్ జిల్లాలో 1,152 మంది విధులకు హాజరుకాకపోవడంతో ఉత్తరాల బట్వాడా, పార్సిళ్ల పంపిణీ నిలిచాయి.

అన్నీ సమస్యలే..

తపాలశాఖలో తమ పనిభారం మోయలేని విధంగా మారిందని జీడీఎస్ ఉద్యోగులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. విధుల్లో చేరే సమయంలో మూడు నుంచి నాలుగు గంటలు పని అని చెప్పిన

- మిగతా 2లో

జిల్లా వారీగా జీడీఎస్ ఉద్యోగులు	
జయశంకర్ భూపాలపల్లి	272
జనగామ	216
వరంగల్ అర్బన్	049
వరంగల్ రూరల్	189
మహబూబాబాద్	426

బంజారాలు ఆర్థికంగా ఎదగాలి




ఉత్తమ ఉద్యోగులను సన్మానిస్తున్న స్పీకర్ మధుసూదనాచారి, ఎంపీ సీతారాంనాయక్

▶మొదటిపేజీ తరువాయి

ముఖ్య అతిథిగా హాజరైన స్పీకర్ ఉత్తమ ఉద్యోగులను సన్మానించారు. అనంతరం స్పీకర్ మాట్లాడుతూ దేశానికి స్వాతంత్య్రం వచ్చి 70 ఏళ్లు అవుతున్నా గత ప్రభుత్వాల నిర్లక్ష్యం వల్ల తండాలు ఇప్పటివరకు అభివృద్ధి చెందలేదన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడిన తర్వాత సీఎం కేసీఆర్ తండాల అభివృద్ధి కోసం ప్రత్యేకంగా దృష్టిసారించారని అన్నారు. తండాలను గ్రామ పంచాయతీలుగా మార్చేందుకు ప్రణాళికలు సిద్ధమైనట్లు తెలిపారు. సబ్‌ప్లాన్ నిధుల ద్వారా మౌలిక సదుపాయాలు కల్పించనున్నట్లు పేర్కొన్నారు. బంజారల్లో అనేక మంది ఉద్యోగులు ఉన్నారని, పరస్పరం సహకరించుకుంటూ ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ ఫలితాలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. రిజర్వేషన్లను కూడా ఉపయోగించుకోవాలన్నారు.

సంస్కృతీ సంప్రదాయాలను కాపాడాలి

బంజార కులస్తులు సంస్కృతీ సంప్రదాయాలను కాపాడాలని మహబూబాబాద్ ఎంపీ సీతారాంనాయక్ అన్నారు. అన్ని కులాలు, మతాల కంటే బంజార కులస్తులు సంప్రదాయాలకు గొప్ప చరిత్ర ఉందన్నారు. ప్రపంచంలో ఎక్కడికి వెళ్లినా మన ఆచార సంప్రదాయాలు మారవని తెలిపారు. ఐక్యంగా ఉంటూ హక్కుల సాధన కోసం ఉద్యమించాలని సూచించారు. కార్యక్రమంలో కేటీపీపీ సీఈ మంగేష్‌నాయక్, గ్రంథాలయ సంస్థ జిల్లా చైర్మన్ రాజేష్, మహిళా శిశు సంక్షేమ శాఖ జిల్లా ఆర్గనైజర్ భారతిరెడ్డి, నగర పంచాయతీ చైర్మన్ సంపూర్ణ రవి, అసోసియేషన్ నాయకులు రాందాస్, శంకర్‌నాయక్, శ్రీనివాస్, సక్రునాయక్, దేవా, జ్యోతి, రాజారాం, సేవానాయక్, రతన్‌సింగ్, ప్రేమ్, రాంసింగ్ పాల్గొన్నారు.

రైతులను మభ్యపెడుతున్న ప్రభుత్వం

భూపాలపల్లి రూరల్: టీఆర్ఎస్ ప్రభుత్వం భూ సర్వే పేరుతో రైతులను మభ్యపెడుతోందని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు చందుపట్ల కీర్తిరెడ్డి ఆరోపించారు. జిల్లా కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో ఆదివారం బీజేపీ జిల్లా అధ్యక్షుడు వెన్నంపల్లి పాపయ్యతో కలిసి విలేకరుల సమావేశంలో మాట్లాడారు. టీఆర్ఎస్ ప్రభుత్వం వేల కోట్లు ఖర్చు చేసి ఎస్‌కేఎస్ సర్వే చేయించిందని, నాడే వివరాలన్నీ సేకరించినప్పటికీ మళ్లీ సాదాబైనామా పేరుతో గ్రామాల్లో భూములకు పట్టాలు ఇస్తామని చెప్పి మళ్లీ సర్వేలు చేయిస్తోందని అన్నారు. రైతులను మభ్యపెట్టడానికే భూ సర్వే చేయిస్తూ కాలయాపన చేస్తున్నారని అన్నారు. కార్యక్రమంలో నాయకులు దొంగల రాజేందర్, యుగేందర్, రవి పాల్గొన్నారు.

కాళేశ్వరాలయానికి పెరిగిన ఆదాయం

- నేటితో ముగియనున్న శ్రావణమాసం
- నెలరోజులుగా భక్తిశ్రద్ధలతో దైవదర్శనాలు



కాళేశ్వర ముక్తీశ్వరుల లింగాలు

కాళేశ్వరం(మంథని): శ్రావణమాసం నెల రోజుల పాటు తెలంగాణ, మహారాష్ట్ర నుంచి భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చి కాళేశ్వర ముక్తీశ్వర స్వామివారిని దర్శించుకున్నారు. నెల రోజులపాటు ఆధ్మాత్మిక భావనలో భక్తులు మునిగిపోయారు. శ్రావణమాసంలో కాళేశ్వరాలయంతోపాటు అనుబంధదేవాలయాన్నీ భక్తులతో కిటకిటలాడాయి. దేవతామూర్తులు ప్రత్యేక అభిషేకాలు, అర్చన పూజలను అందుకున్నారు. భక్తులు కోరిన కోర్కెలు తీర్చాలని మొక్కులు చెల్లించుకున్నారు. దీంతో ఆలయానికి ఆదాయం పెరిగింది. వరుసగా సెలవులు రావడంతో భక్తులు వివిధ సుదూర ప్రాంతాల నుంచి తరలివచ్చారు. జూలై 24 నుంచి ఆగస్టు 21వరకు శావ్రణమాసం పూజలు స్వామివారులు అందుకోనున్నారు. 21 సోమవారంతో శ్రావణమాసం ముగియనుంది. ఆగస్టు నెలలో 4న వరలక్ష్మీవ్రతం, 5 శనిత్రయోదశి, 7న రాఖీపౌర్ణమి, 13న రెండో శనివారం, 14న ఆదివారం, 15న స్వాతంత్ర్యదినోత్సవం, 16న కృష్ణాష్టమి, 19న శనిత్రయోదశి, 21న పొలాల అమావాస్య, ఇతర సెలవులతో భక్తులు భారీ సంఖ్యలో వచ్చారు. ఆలయంలో ప్రత్యేకంగా అభిషేకం, కుంకుమార్చనలు, లక్షపత్రి పూజలు, లక్షముగ్గులు, లక్ష దీపారాధనలు నిర్వహించారు. అభిషేకాలు 1,114, ప్రత్యేక అభిషేకాలు 186, మహాన్యాస పూర్వకరుద్రాభిషేకం 14, కుంకుమార్చనలు 346, నవగ్రహపూజలు 786, కాలసర్పదోష నివారణ పూజలు 592, లక్షపత్రి పూజలు 56తోపాటు వివిధ రకాల పూజల ద్వారా ఆలయానికి ఆదాయం రూ.34.73లక్షలు సమకూరినట్లు ఆలయ అధికారులు తెలిపారు. గత ఏడాది శ్రావణమాసంలో రూ.22.47లక్షల ఆదాయం సమకూరింది. ఈ ఏడాది కాళేశ్వరాలయానికి ఆదాయం పెరిగింది. 2016 డిసెంబర్ 30న తెలంగాణ, మహారాష్ట్ర గోదావరిపై కాళేశ్వరం వద్ద అంతర్రాష్ట్ర వంతెన నిర్మాణం పూర్తవడంతో భక్తుల సంఖ్య పెరుగింది. దీంతో మహారాష్ట్ర, చత్తీస్‌గఢ్ రాష్ట్రాల నుంచి భక్తులు తరలివచ్చారు.

'సేవల'కు సెలవు

▶మొదటిపేజీ తరువాయి

అధికారులు ఆ తర్వాత 10 గంటల పాటు వెట్టిచాకిరీ చేయించుకుంటున్నారని చెబుతున్నారు. నెలకు రూ.7 వేల నుంచి రూ.10 వేల వేతనం ఇస్తూ ఉద్యోగ విరమణ సమయంలో గ్రాచ్యుటీ, ఎక్స్‌గ్రేషియా కింద రూ.1.20 లక్షలు మాత్రమే అందిస్తూ పర్మనెంట్ ఉద్యోగులకు మాత్రం రిటైర్డ్ అయిన సమయంలో రూ.25 లక్షలకు పైగా అందిస్తున్నారని వాపోతున్నారు. ఎస్‌బీ, ఆర్‌డీ, రూరల్ పోస్టల్ లైఫ్ ఇన్సూరెన్స్, సుకన్య సమృద్ధి యోజన, ఉపాధి కూలీల వేతనాల చెల్లింపు, ఆసరా పింఛన్లు, ఉత్తరాల బట్వాడా, ఆన్‌లైన్ బుకింగ్, స్పీడ్‌పోస్టులు, రిజిస్టర్ లెటర్, పాన్ కార్డు, పాస్ పోర్టులు, ఏటీఎం ఇలా అనేక రకాల సేవలు అందిస్తున్న తమను ఎవరూ పట్టించుకోవడంలేదని పేర్కొంటున్నారు.

కేంద్రానికి కమలేష్‌చంద్ర కమిటీ నివేదిక

జీడీఎస్ ఉద్యోగుల జీతభత్యాలపై 2016 నవంబర్‌లో కమలేష్ చంద్ర కమిటీ కేంద్రానికి ఓ నివేదిక అందజేసింది. గ్రామీణ ప్రాంత తపాల ఉద్యోగులకు వ్యతిరేకంగా నివేదికలు ఇచ్చారని అప్పట్లో నిరవధిక సమ్మెకు పిలుపునిచ్చారు. ఈ ఏడాది ఏప్రిల్‌లో పోస్టల్‌శాఖ యూనియన్ నాయకులతో సంప్రదింపులు చేసింది. రెండు నెలల్లో యూనియన్ సూచించిన సవరణలతో పాటు అనుకూలంగా సిఫారసులను అమలు చేస్తామని అందులో పేర్కొన్నారు. పే కమిటీ అమలు, ఎనిమిది గంటల పనిగా గుర్తింపు, సివిల్ సర్వీసు హోదా, ఢిల్లీ, చెన్నై క్యాట్ కోర్టుల తీర్పునకు లోబడి ఉద్యోగ విరమణ పొందిన వారికి పెన్షన్, టార్గెట్ల పేరుతో అధికారుల వేధింపుల నుంచి విముక్తి కలిగించాలని జీడీఎస్ ఉద్యోగులు డిమాండ్ జాబితాలో సూచించారు.


అస్వస్థతకు గురైతే.. వేతనం కట్

వెట్టిచాకిరీ చేయించుకుంటున్న పోస్టల్‌శాఖ తమకు అనారోగ్య పరిస్థితుల్లో కనీసం సెలవు కూడా ఇవ్వడం లేదని జీడీఎస్ ఉద్యోగులు వాపోతున్నారు. అస్వస్థతకు గురై విధులకు హాజరుకాకుంటే సెలవుగా పరిగణిస్తూ వేతనాన్ని కోత విధిస్తున్నారని, పోస్టల్‌శాఖ అధికారులు, ఉద్యోగులకంటే ఎక్కువగా పనిచేస్తున్నా అన్నింట్లో చిన్నచూపు చూస్తున్నారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఒక్కో పోస్టాఫీసులో 500 నుంచి 30వేల వరకు రికరింగ్ డిపాజిట్లు, 50 నుంచి 400 వరకు సుకన్య సమృద్ధి యోజన, 50 నుంచి 500 వరకు రూరల్ పోస్టల్ లైఫ్ ఇన్సూరెన్స్, వెయ్యి నుంచి 4వేల వరకు ఉపాధి కూలీలకు బయోమెట్రిక్ ద్వారా వేతనాల చెల్లింపునకు కృషి చేస్తున్నా తమపై పోస్టల్‌శాఖ జాలి చూపడం లేదన్నారు.

జీడీఎస్ ఉద్యోగుల డిమాండ్లు

- ఏఐడీఎస్ సూచించిన సవరణలతో సహా జీడీఎస్ కమిటీ రిపోర్టు అమలు చేయాలి.
- జీడీఎస్ ఉద్యోగులకు 8గంటలు పనికల్పించి సివిల్ సర్వెంట్ హోదా కల్పించాలి.
- ఢిల్లీ, చెన్నై క్యాట్ బెంచ్ తీర్పు ప్రకారం జీడీఎస్‌లకు పెన్షన్ మంజూరు చేయాలి.
- టార్గెట్ల పేరుతో జీడీఎస్‌లను ఒత్తి చేయడం, వేధించడం ఆపేయాలి.
- గ్రాట్యుటీ, ఎక్స్‌గ్రేషియా పెంచాలి.

సమాన వేతనం ఇవ్వాలి



జీడీఎస్ ఉద్యోగులకు పనికి తగిన సమాన వేతనం ఇవ్వాలి. రిటైరైతే మాకు రూ.1.20 లక్షలు, పర్మనెంట్ ఉద్యోగులకు రూ.25 లక్షలకు పైగా ఇస్తున్నారు. రోజూ పది గంటలు పనిచేస్తున్నా పోస్టల్‌శాఖకు కనికరం లేదు. ఏఐజీడీఎస్ సూచించిన సవరణలతో సహా జీడీఎస్ కమిటీ రిపోర్టు అమలు చేయాలి.

– బొద్దున వెంకటేశ్వర్లు, జీడీఎస్ ఆలిండియా యూనియన్ ప్రత్యేక ఆహ్వానితుడు

'డబుల్' స్లో..

▶మొదటిపేజీ తరువాయి




సారంగపల్లిలో పిల్లర్ల స్థాయిలో ఉన్న నిర్మాణాలు, ప్లాస్టరింగ్ స్థాయిలో ఉన్న ఏకైక ఇల్లు

పూర్తి కాలేదు. ప్రస్తుతం 36 ఇళ్లు స్లాబ్ లెవల్‌లో, ఏడు ఇళ్లు సెంట్రింగ్ లెవల్‌లో ఉన్నాయి. అదే జగ్గన్నపేట పంచాయతీ పరిధిలో మంత్రి స్వగ్రామమైన సారంగపల్లికి 25 డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లు మంజూరయ్యాయి. వీటిని గత ఏప్రిల్ నెలలో ప్రారంభించగా ఇప్పటివరకు 12 ఇళ్లు పిల్లర్ల స్థాయిలోనే ఉన్నాయి. ఇంకా 12స్లాబ్ లెవల్‌లో ఉండగా, ఒకటి ఫ్లోరింగ్ స్థాయిలో ఉంది. ఎస్ఎస్.తాడ్వాయి మండలం కాటాపురంలో 30 ఇళ్లు మంజూరు కాగా, ఫిబ్రవరి 2న ప్రారంభించారు. ఇక్కడ ఒక్క ఇల్లు కూడా పూర్తి కాలేదు. 14 ఇళ్లు స్లాబ్‌లెవల్, 16 ఇళ్లు సెంట్రింగ్ స్థాయిలో ఉన్నా యి. వాజేడు మండలకేంద్రంలో 32 ఇళ్లు మంజూరయ్యాయి. భువనపల్లికి మరో 30 ఇళ్లు కేటాయించా రు. ఆయా ఇళ్లు స్లాబ్‌లెవల్‌లో ఉన్నాయి. ఫ్లోరింగ్, ప్లాస్టింగ్ పనులు చేయాల్సి ఉంది. ఉగాది పండుగ వరకు నిర్మాణాలు పూర్తి చేసి గృహప్రవేశాలు చేయాలని నిర్ణయించుకున్నా లక్ష్యం నెరవేరేలా కనిపించడంలేదు.

సెంట్రింగ్.. ట్రబుల్

ములుగు డివిజన్‌లో మంజూరైన ఇళ్ల నిర్మాణ పనులు నత్తనడకన సాగుతున్నాయి. దీనికి సెంట్రింగ్ సామగ్రి డిమాండ్ మేరకు అందుబాటులో లేకపోవడం ప్రధాన కారణంగా మారింది. ఒక్కో గ్రామంలో సగటున 5 యూనిట్ల సెంట్రింగ్ సామగ్రి మాత్రమే ఉన్నాయని తెలుస్తోంది. ఒక్కో ఇంటికి సెంట్రింగ్ పూర్తి చేయడానికి సుమారు 15రోజుల సమయం పడుతోంది. ఈ లెక్కన సగటున 30 ఇళ్లు పూర్తయ్యేందుకు 105 రోజు లు పడుతుంది. ఆలస్యమైతే నాలుగు నెలలు అవుతుంది. అందుకే నిర్ణయించిన లక్ష్యం ప్రకారం ఇళ్ల నిర్మాణాలు పూర్తి కావడంలేదని తెలుస్తోంది. సెంట్రింగ్ సమస్య పరిష్కరించకుండా ఉన్న సామగ్రితోనే ఇళ్ల నిర్మాణ పనులు కొనసాగిస్తే అదనంగా మరో రెండు నెలలు ఆలస్యమయ్యే అవకాశం ఉంది. ఇళ్లు మంజూరైన ఆరు నెలలపాటు లబ్ధిదారులు, కమిటీ సభ్యుల్లో ఉన్న ఉత్సాహం ఇప్పుడు కొంత తగ్గింది. కొంతమంది మేస్త్రీల పనితీరు కూడా ఆలస్యానికి కారణమవుతోంది. రెండు నెలల క్రితం గోవిందరావుపేట మండలం పస్రా గ్రామ పంచాయతీ పరిధి నేతాజీనగర్ కాలనీలో 37 ఇళ్లు ప్రారంభమైనా పనులు ప్రస్తుతం గుంతల దశలోనే ఉన్నాయి. ప్రభుత్వం మంజూరు చేసిన డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లలో మంగపేట మండలం మల్లూరులో మాత్రమే పూర్తయ్యాయి. లబ్ధిదారులు గృహ ప్రవేశాలు కూడా చేశారు.

దసరా నాటికి పూర్తి చేస్తాం

డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల నిర్మాణ పనులు ప్రస్తుతం వేగవంతంగా నడుస్తున్నాయి. సకాలంలో పనులు పూర్తయ్యేందుకు చర్యలు తీసుకుంటున్నాం. ఆలస్యంగా జరుగుతున్న ఆయా గ్రామాల లబ్ధిదారులు, మేస్త్రీలకు ఇప్పటికే ఆదేశాలు ఇచ్చాం. ఇప్పటికే మంజూరైన ఇళ్ల నిర్మాణాలు దసరా నాటిని పూర్తి చేస్తాం. నూతనంగా మంజూరైన ఇళ్లకు టెండర్లు పిలిచాం. త్వరలోనే పనులు ప్రారంభిస్తాం. లబ్ధిదారులు సహకరించాలి. నిధుల విషయంలో ఎలాంటి ఇబ్బందులు లేవు.

– కోటిరెడ్డి, ఈఈ, ఐటీడీఏ

30 తులాల బంగారు ఆభరణాల చోరీ

- మానుకోట శ్రీనగర్ కాలనీలో ఘటన
- మరో 8 తులాల వెండి మాయం


వివరాలు సేకరిస్తున్న డీఎస్పీ రాజమహేంద్రనాయక్


తనిఖీ చేస్తున్న డాగ్ స్క్వాడ్ బృందం

మహబూబాబాద్ రూరల్: మహబూబాబాద్ జిల్లాకేంద్రంలోని వీరబ్రహ్మేంద్రస్వామి దేవాలయం పక్కన గల శ్రీనగర్ కాలనీలో ఆదివారం చోరీ జరిగింది. 30 తులాల బంగారు ఆభరణాలు, 8 తులాల వెండి ఆభరణాలు అపహరణకు గురయ్యాయి. స్థానిక వార్డు కౌన్సిలర్ ఎడ్ల పద్మవేణు, టీఆర్ఎస్ నాయకుడు ఎడ్ల రమేష్ ఇచ్చిన సమాచారం మేరకు సంఘటనా స్థలాన్ని డీఎస్పీ బానోత్ రాజమహేంద్రనాయక్, టౌన్ సీఐ జబ్బార్, వన్ టౌన్ ఎస్సై తిరుపతి, సీసీఎస్ ఎస్సై కనకయ్య, క్లూస్ టీం, డాగ్ స్క్వాడ్ బృందాలు పరిశీలించారు. బాధితుడు రిటైర్డ్ టీచర్ అంకతి సురేందర్ కథనం ప్రకారం.. శ్రీనగర్ కాలనీలో నివాసముండే సురేందర్ ఇంట్లో ఆయన భార్య గీత, చిన్న కుమార్తె సుశ్మిత, పెద్ద కుమార్తె శ్రీరాంసుశ్మ ఉన్నారు. పెద్ద కుమార్తె శ్రీరాం సుశ్మ రాఖీ పండుగ కోసం వచ్చి ఇక్కడే ఉంటోంది. ఈ నెల 18న శుక్రవారం రోజున శ్రావణ శుక్రవారం కావడంతో ఇంట్లో దేవుడి రూంలో వీరంతా తమ వద్ద గల బంగారు, వెండి ఆభరణాలను ఏర్పాటు చేసి పూజలు నిర్వహించారు. 3 రాత్రులు నిద్ర చేయాలనే ఆలోచనతో ఆ ఆభరణాలను అదే గదిలో ఉంచారు. ఈ నెల 19న యథావిధిగా వారంతా కూడా ఇంట్లోనే నిద్రించారు. అంకతి సురేందర్ ఆదివారం తెల్లవారుజాము 3 గంటల వరకు కూడా టీవీ చూస్తూనే ఉన్నాడు.

5.45 గంటల సమయంలో ఇంటి నుంచి బయటకు వచ్చి చూసే సరికి దేవుడి గది తలుపులు తెరిచి ఉన్నాయి. వెంటనే బంధువులకు చెప్పగా వారు కూడా వచ్చి చూడగా అమ్మవారి విగ్రహానికి అలంకరించిన బంగారు, వెండి ఆభరణాలు కన్పించలేదు. 8 తులాల వెండితో తయారుచేసిన లక్ష్మీదేవి అమ్మవారి ప్రతిమ, 50 ఏళ్ల క్రితం తయారు చేసిన 13 తులాల మూడు వరుసల బొట్ల గొలుసు, ఆరు తులాల గుండ్ల హారం, రెండు తులాల గొలుసు, రెండు తులాల బుట్టాలు, రెండు తులాల చెంపసరాలు, ఐదు తులాల నల్లపూసల గొలుసు మొత్తంగా 30 తులాల బంగారు ఆభరణాలు చోరీకి గురయ్యాయని గుర్తించారు. బాధితుల ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు టౌన్ సీఐ జబ్బార్ తెలిపారు.

రోడ్డు ప్రమాదంలో వీఆర్ఏ మృతి


మృతదేహం వద్ద రోదిస్తున్న కుటుంబ సభ్యులు

నల్లబెల్లి(నర్సంపేట): తుమ్మచెట్టును జీపు ఢీకొనగా ఓ వీఆర్ఏ మృతి చెందిన సంఘటన వరంగల్ రూరల్ జిల్లా నల్లబెల్లి మం డలంలోని రుద్రగూడెం శివారు నాగరాజుపల్లిలో ఆదివారం జ రిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. నాగరాజుపల్లి గ్రామానికి చెందిన మంద రాజు(36) వీఆర్ఏగా పనిచేస్తున్నాడు. శనివారం రాత్రి నాగరాజుపల్లి నుంచి తన జీపులో నర్సంపేటకు బయల్దేరాడు. ఈ క్రమంలో నాగరాజుపల్లి మూలమలుపు వద్ద జీపు అదుపుతప్పి తుమ్మచెట్టుకు ఢీకొంది. ఈ ప్రమాదంలో రాజు అక్కడికక్కడే మృతిచెందాడు. మృతుడికి భార్య స్వరూప, ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్సై మేరుగు రాజమౌళి తెలిపారు.

ఆర్డీఓ పరామార్శ..

మృతుడి కుటుంబ సభ్యులను నర్సంపేట ఆర్డీఓ రవి, టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి రేవూరి ప్రకాశ్‌రెడ్డి ఆదివారం పరామర్శించారు. వారి వెంట తహసీల్దార్ రాజేంద్రనాథ్, టీడీపీ మండల అధ్యక్షుడు మామిండ్ల మోహన్‌రెడ్డి తదితరులు ఉన్నారు.

‘బొగత’లో నలుగురిని రక్షించిన రెస్క్యూ టీం

వాజేడు(భద్రాచలం): ప్రమాదవశాత్తు బొగత జలపాతంలో పడి కొట్టుకుపోతున్న నలుగురిని రెస్క్యూ టీం సభ్యులు కాపాడారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లా వాజేడు మండల పరిధిలోని చీకుపల్లి అటవీ ప్రాంతంలో ఉన్న బొగత జలపాతం రెండు రోజులు కురిసిన వర్షానికి ఉధృతంగా ప్రవహిస్తుంది. జలపాతాన్ని చూసేందుకు వచ్చిన పర్యాటకుల్లో నలుగురు స్నానాలు చేస్తూ ప్రమాదవశాత్తు వరదలో పడి కొట్టుకుపోతున్నారు. ఈ క్రమంలో సమీపంలో ఉన్న రెస్క్యూ టీం సభ్యులు కొప్పనాతి కృష్ణమూర్తి, కొప్పనాతి చిన్న శ్రీనులు వారిని రక్షించారు. రెస్క్యూ టీం సభ్యులను పర్యాటకులు అభినందించారు.

వితంతుపై లైంగికదాడికి యత్నం

రఘునాథపల్లి(స్టేషన్‌ఘన్‌పూర్): వితంతుపై ఓ వ్యక్తి అత్యాచారానికి పాల్పడిన సంఘటన జనగామ జిల్లా రఘునాథపల్లి మండలంలోని జాఫర్‌గూడెం శివారు చర్లతండాలో శనివారం రాత్రి జరిగింది. ఎస్సై రంజిత్‌రావు కథనం ప్రకారం... తండాకు చెందిన వితంతు రాత్రి 10 గంటల సమయంలో మూత్ర విసర్జన కోసం తన ఇంటి బయటకు వెళ్లి తిరిగి ఇంట్లోకి వెళ్తుంది. ఆ సమయంలో అక్కడే ఉన్న గుగులోత్ గోపి ఆమె చేయి పట్టుకొని బలత్కారం చేయబోయాడు. దీంతో బాధితురాలు ప్రతిఘటించి కేకలు వేయడంతో గోపి పారిపోయాడు. ఆదివారం గ్రామపెద్దలకు ఫిర్యాదు చేయగా పంచాయతీ ఏర్పాటు చేసి మాట్లాడుతుండగా గోపి కుటుంబ సభ్యులు బంగారి అనిత, సునితలు బాధిత వితంతువుపై దాడి చేయడంతో స్వల్ప గాయాలయ్యాయి. గోపి, అనిత, సునితలపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.

మానవత్వం చాటిన యువకుడు

- పోగొట్టుకున్న రూ.48 వేలు, బంగారం అప్పగింత
- పూలమాలతో సత్కరించిన డీఎస్పీ


పోలీస్‌స్టేషన్‌లో వెంకటేష్‌ను సన్మానించిన పోలీసులు

మహబూబాబాద్ రూరల్: ఓ కుటుంబం పోగొట్టుకున్న రూ.48 వేల నగదు, ముప్పావుతులం బంగారాన్ని బాధితులకు అప్పగించి మానవతాన్ని చాటాడు మానుకోట జిల్లాకేంద్రానికి చెందిన ఓ యువకుడు. వివరాల్లోకి వెళితే.. మహబూబాబాద్ రామచంద్రాపురం కాలనీకి చెందిన వేర్పుల కొమరయ్యలలిత కుమారుడు వెంకటేష్ ఆదివారం ఉదయం తన ద్విచక్రవాహనంపై పట్టణంలోని ఆర్వోబీ మీదుగా బీసీ కాలనీలో నివాసం ఉండే తన మిత్రుడైన తాళ్లూరి వెంకటేష్ ఇంటికి వెళ్తున్నాడు. ఈ క్రమంలో జ్యోతిబాపూలే విగ్రహానికి కొంతదూరంలో ఆర్వోబీపై వెంకటేష్‌కు ఒక బ్యాగ్ కన్పించింది. వెంటనే అతడు ఆ బ్యాగును తీసుకున్నాడు. అందులో కొన్ని వస్తువులతో పాటు మరో చిన్న హ్యాండ్ బ్యాగ్ ఉంది. ఆ హ్యాండ్‌బ్యాగ్‌లో రూ.48 వేల నగదు, ముప్పావుతులం బంగారం, ఫోన్ నంబర్ల పుస్తకాలు కన్పించాయి. ఆ పుస్తకంలో గల హైమావతి అనే పేరుగల మహిళ నంబర్‌కు ఫోన్ చేసి సమాచారం అందించాడు. హైమావతి తమ ఇంటి సమీపంలోని షరీఫ్‌కు సంబంధించిన వస్తువులుగా గుర్తించి వారికి ఫోన్ చేసి చెప్పింది. వెంకటేష్ టౌన్ పోలీస్‌స్టేషన్‌కు చేరుకుని పోలీసులకు సమాచారమిచ్చాడు. పట్టణంలోని హౌజింగ్ బోర్డ్ కాలనీలో నివాసముండే ఎస్‌కె షరీఫ్ తన కుటుంబంతో వారి స్వస్థలమైన కురవి మండలం సూధనపల్లికి ద్విచక్రవాహనంపై వెళ్తుండగా బ్యాగ్ కింద పడిపోయిన విషయాన్ని గమనించలేదు. వీరు కందికొండ గ్రామానికి వెళ్లగానే బ్యాగ్ పోయిందని చూసుకునే క్రమంలో హైమావతి నుంచి ఫోన్ వచ్చింది. వెంటనే వారు టౌన్ పోలీస్ స్టేషన్‌కు చేరుకున్నారు. డీఎస్పీ బానోతు రాజమహేంద్రనాయక్, టౌన్ సీఐ జబ్బార్, వన్, టూ ఎస్సైలు తిరుపతి, కమలాకర్‌లు వేర్పుల వెంకటేష్‌ను పూలమాలతో సత్కరించి అభినందించారు. షరీఫ్ దంపతులకు డబ్బులు, బంగారు ఆభరణాలను అందజే

యాసిడ్ పోసి వదిలేశారు..

- సిబ్బంది నిర్వాకంతో చిన్నారికి గాయాలు
- మరో ముగ్గురు మహిళలకు కూడా..



గాయాలపాలైన చిన్నారి సిరివల్లి, మహిళ

రామన్నపేట: బాత్‌రూమ్‌ను శుభ్రం చేసేందుకు యాసిడ్ పోసి ఓ గంట తరువాత శుభ్రం చేద్దామనున్నారు.. కానీ డోర్ లాక్ చేయడం మరిచారు.. ఇంతలోనే బాత్‌రూమ్‌కు వెళ్లిన ఓ చిన్నారి తీవ్ర గాయాలపాలైంది. ఆమె రోధనలు విని అక్కడికి వెళ్లిన తల్లితో పాటు మరో ఇద్దరు మహిళలు కూడా గాయాలపాలయ్యారు. ఈ సంఘటన సీకేఎం ఆస్పత్రిలో ఆదివారం జరిగింది. వివరాల్లోకెలితే.. ఆస్పత్రిలోని బాత్‌రూమ్‌లను శుభ్రం చేసేందుకు సిబ్బంది వాటిలో యాసిడ్ పోశారు. గంట తరువాత శుభ్రం చేసే క్రమంలో బాత్‌రూమ్‌కు తాళం వేయడం మరిచారు. అటుగా ఎవరూ వెళ్లకుండా జాగ్రత్తలు కూడా పాటించలేదు. ఆస్పత్రిలో ప్రసవించిన మహిళను చూసేందుకు వచ్చిన ఆపాత్ పార్వతి కుమార్తె మూడేళ్ల చిన్నారి సిరివల్లి బాత్‌రూమ్‌కు వెళ్లి జారిపడింది. యాసిడ్ ఆమె శరీరానికి తాకడంతో తీవ్ర గాయాలపాలైంది. తీవ్రగాయాలతో రోధిస్తున్న కుమార్తెను తీసుకరావడానికి వెళ్లిన తల్లి సైతం గాయాలపాలైంది. వీరితో పాటు మరో ఇద్దరు మహిళలు కూడా గాయపడ్డారు. ఆస్పత్రి సిబ్బంది నిర్లక్ష్యం వల్లే ఈ సంఘటన జరిగిందని గర్భిణులు, వారి బంధువులు ఆరోపించారు.

గుర్తు తెలియని వ్యక్తి మృతి

మహబూబాబాద్ రూరల్: మానుకోట ఏరియా ఆస్పత్రి సమీపంలో సుమారు 40 నుంచి 45 ఏళ్ల మధ్య వయసు గల గుర్తు తెలియని వ్యక్తి శనివారం రాత్రి మృతి చెందాడు. గుర్తించిన ఆస్పత్రి వర్గాలు అతడి వద్ద ఎలాంటి ఆధారాలు లభించకపోవడంతో ఏరియా ఆస్పత్రి మార్చురీ గదిలో మృతదేహాన్ని భద్రపరిచారు.

సంక్షిప్తం

తేలుకాటుతో మత్స్యకారుడి మృతి


నూనె రాజు(ఫైల్)

గోవిందరావుపేట(ములుగు): తేలు కాటుతో మత్స్యకారుడు నూనె రాజు(26) మృతిచెందిన సంఘటన మండలంలోని మచ్చాపురంలో శనివారం రాత్రి జరిగింది. భూపాలపల్లి జిల్లా గోవిందరావుపేట మండలంలోని మచ్చాపురం గ్రామానికి చెందిన రాజు, మరికొందరు గ్రామ సమీపంలోని అందుగుల కుంటలో ఇటీవలే ప్రభుత్వం సబ్సిడీపై అందించిన చేప పిల్లలను పోసుకున్నారు. రెండు రోజులుగా కురుస్తున్న వర్షాలతో కుంట నిండి చేపపిల్లలు బయటకు వెళ్లే ప్రమాదం ఉండడంతో రాజు వల తీసుకుని కుంట వద్ద అమర్చేందుకు వెళ్లాడు. ఈ క్రమంలో వరద నీటిలో వచ్చిన తేలు ఆయనను కాటు వేసింది. వెంటనే ములుగు ఆస్పత్రికి తరలిస్తుండగా మార్గమధ్యలో మృతిచెందాడు. మృతునికి భార్య, కుమార్తె, కుమారుడు ఉన్నారు.

చలికి తట్టుకోలేక వృద్ధురాలి మృతి


సారమ్మ(ఫైల్)

దుగ్గొండి(నర్సంపేట): గత నాలుగు రోజులుగా తుఫాను వర్షాల ప్రభావానికి చలితో వణికిపోతూ ఓ వృద్ధురాలు మృతిచెందిన సంఘట న వరంగల్ రూరల్ జిల్లా చంద్రయ్యపల్లి గ్రామంలో జరిగింది. గ్రామానికి చెందిన కొమ్మ్మక సారమ్మ(65) పూరిగుడిసెలో నివసిస్తుంది. నాలుగు రోజులుగా కురుస్తున్న వర్షాలకు పూరిగుడిసె ఉరిసింది. వానతో పాటు చలి ఎక్కువ కావడంతో ఆదివారం సారమ్మ మృతిచెందింది.

పుస్తెలతాడు అపహరణ


బాధితులతో మాట్లాడుతున్న ఎస్సై శ్రీనివాస్‌రెడ్డి

కేసముద్రం(మహబూబాబాద్): నిద్రిస్తున్న ఓ మహిళ మెడలో నుంచి నాలుగు తులాల బంగారు పుస్తెలతాడును అపహరించుకుపోయిన సంఘటన మహబూబాబాద్ జిల్లా కేసముద్రం మండలంలోని మహముద్‌పట్నం గ్రామ శివారు ముత్యాలమ్మ తండాలో ఆదివారం జరిగింది. ఎస్సై శ్రీనివాస్‌రెడ్డి తెలిపిన ప్రకారం... తండాకు చెందిన వాంకుడోతు శిరీష తన ఇంట్లో శనివారం రాత్రి ఎప్పటిలాగే నిద్రిస్తుండగా అర్ధరాత్రి దాటాక ఇంట్లోకి చొరబడిన గుర్తుతెలియని వ్యక్తి ఆమె మెడలోని బంగారు గొలుసును లాక్కుని పరారయ్యాడు. ఆమె కేకలు పెట్టడంతో చుట్టుపక్కల వారంతా లేచారు. అప్పటికే దొంగ పరారయ్యాడు. సంఘటన స్థలానికి ఎస్సై శ్రీనివాస్‌రెడ్డి చేరుకొని విచారణ చేపట్టారు. కేసు దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

మానవ హక్కుల వేదిక నిరసన

హన్మకొండ: రోహిత్ వేముల ఆత్మహత్యపై రూపన్‌వాల్ కమిషన్ నివేదికపై, ఏపీలోని జి.మాడుగుల మండలం వాకపల్లి గ్రామంలో ఆదివాసీ మహిళలపై గ్రేహౌండ్స్ పోలీసులు చేసిన అత్యాచారంపై సీబీఐచే విచారణ జరిపించాలని డిమాండ్ చేస్తూ మానవ హక్కుల వేదిక ఆధ్వర్యంలో ఆదివారం నిరసన ప్రదర్శన చేపట్టారు. హన్మకొండలోని అంబేద్కర్ విగ్రహం వద్ద మానవహక్కుల వేదిక ప్రతినిధులు, ప్రజాసంఘాల నాయకులు నిరసన తెలిపారు. మానవ హక్కుల వేదిక జిల్లా అధ్యక్షుడు టి.హరికృష్ణ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ మాడుగుల మండలంలోని వాకపల్లిలో 2007 ఆగస్టు 20న ఆదివాసీ మహిళలపై గ్రే హౌండ్స్ పోలీసులు అత్యాచారం చేసిన ఘటనపై సీబీఐ చేత విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. సెంట్రల్ యూనివర్సిటీ విద్యార్థి రోహిత్ వేముల ఆత్మహత్యపై రూపన్‌వాల్ కమీషన్ ఇచ్చిన నివేదిక వాస్తవ విరుద్ధమని ఆరోపించారు. దీనిపై స్వతంత్ర న్యాయమూర్తిచే పునర్విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. వాకపల్లి సంఘటనకు పదేళ్లు నిండినా, అత్యాచారం నిందితులను శిక్షపడలేదన్నారు. బాధితులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. మానవ హక్కుల వేదిక జిల్లా ప్రధాన కార్యదర్శి బాదవత్‌రాజు, నాయకులు రమేశ్, అద్దునూరి యాదగిరి, వి.వెంకటనారాయణ, కె.ప్రకాశ్, ఎన్.దామోదర్, బండి కోటేశ్వర్, జాలూరు కిషన్ పాల్గొన్నారు.

పరిజ్ఞానంపై పట్టుసాధించాలి

వ్యవసాయ శాఖ కమిషనర్ జగన్మోహన్

హన్మకొండ: ఎరువులు, క్రిమిసంహారక, విత్తనాల డీలర్లు వ్యవసాయ విజ్ఞానంపై పట్టుసాధించాలని రాష్ట్ర వ్యవసాయ శాఖ కమిషనర్ ఎం.జగన్మోహన్ అన్నారు. ఆదివారం వరంగల్ ములుగురోడ్డులోని వ్యవసాయ శిక్షణ కేంద్రంలో ఎరువులు, పురుగు మందులు, విత్తనాల డీలర్ల డిప్లమో కోర్సు 'డిప్లమో ఇన్ అగ్రికల్చర్ ఎక్స్‌టెన్షన్ సర్వీస్ ఫార్ ఇన్‌పుట్ డీలర్స్' శిక్షణా తరగతులను పర్యవేక్షించారు. అనంతరం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ సంపూర్ణ అవగాహన ఏర్పరచుకున్నప్పుడే రైతాంగానికి మేలు జరుగుతుందన్నారు. వ్యవసాయ శాస్త్రవేత్తలు, నిపుణులు, వ్యవసాయ అధికారులు ఇచ్చే ఈ శిక్షణ డీలర్లకు ఎంతగానో దోహదపడుతున్నారు. రైతులు ఎక్కువగా డీలర్ల సలహాలు, సూచనలపై ఆధారపడుతుంటారన్నారు. శిక్షణ అనంతరం అందించే డిప్లమో సర్టిఫికెట్ డీలర్లు లైసెన్సులు పొందడానికి ఉపయోగపడుతుందన్నారు. ఈ సందర్భంగా శిక్షణ పొందుతున్న డీలర్లకు ప్రత్యేక డ్రెస్‌లు అందించారు. కార్యక్రమంలో అడిషనల్ డైరెక్టర్ విజయ్‌కుమార్, ఆత్మ పీడీ శివప్రసాద్, జిల్లా వ్యవసాయ అధికారులు ఉషాదయాల్,అనురాధ, చత్రునాయక్, వీరూనాయక్, ఏడీఏలు కృష్ణారెడ్డి, ఆదిరెడ్డి పాల్గొన్నారు.



మాట్లాడుతున్న వ్యవసాయ శాఖ కమిషనర్ జగన్మోహన్

10 రోజుల్లో సర్వే పనులు పూర్తి చేయాలి

పది రోజుల్లో రైతు సమగ్ర సర్వే పనులు పూర్తి చేయాలని వ్యవసాయ శాఖ కమిషనర్ ఎం.జగన్మోహన్ సూచించారు. ఆదివారం వ్యవసాయ శిక్షణ కేంద్రంలో ఐదు జిల్లాల వ్యవసాయ అధికారులతో వ్యవసాయ శాఖ కార్యక్రమాలపై సమీక్షించారు. సర్వే వివరాలను కంప్యూటర్‌లో నిక్షిప్తం చేయడాన్ని త్వరగా పూర్తి చేయాలన్నారు. ఎస్సీ, ఎస్టీలకు ప్రత్యేక అభివృద్ధి ప్లాన్ అమలు చేస్తున్నట్లు చెప్పారు. యాంత్రీకరణ ఇతర రాయితీ పథకాలు వారి వాటా మేరకు వారికే చెందేలా చూడాలని సూచించారు. సమావేశంలో జిల్లా వ్యవసాయ అధికారులు ఉషాదయాల్, అనురాధ, చత్రు నాయక్, వీరు నాయక్, ఏడీఏ, ఏఓలు పాల్గొన్నారు.

సమాజ సేవలో ఆర్యవైశ్యులు ముందుండాలి

రికాన్-2017లో వాసవీ క్లబ్ ప్రతినిధులు

వరంగల్: సమాజంలో సేవలో ఆర్యవైశ్యులు ముందుండాలని వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ కేసీజీఎఫ్ విశ్వనాథం నాగేశ్ కోరారు. వరంగల్ పోచమ్మమైదాన్ కేఆర్‌గార్డెన్స్‌లో ఆదివారం రికాన్-2017 సదస్సును కేసీజీఎఫ్ వెలగందుల భాస్కరలింగం ఆధ్వర్యంలో నిర్వహించారు. వరంగల్, నర్సంపేట, హన్మకొండ, గూడూరు చెందిన వాసవిక్లబ్ సభ్యులు, వాసవియన్ లీడర్లు పాల్గొన్నారు. కార్యక్రమంలో భాగంగా విశ్వనాథం మాట్లాడుతూ సమాజంలో వైశ్యుల సేవలు చిరస్థాయిలో నిలిచిపోతాయన్నారు. గ్రామాల్లోని పేద వైశ్యులు, బీద విద్యార్థులను ఆదుకునేందుకు ప్రత్యేక కార్యాచరణ రూపొందిస్తున్నామన్నారు. రాబోయే ఎన్నికల్లో వైశ్యులు చట్టసభల్లో ప్రాతినిథ్యం వహించేందుకు ముందుకు రావాలని కోరారు. భాస్కరలింగం మాట్లాడుతూ రాబోయే రోజుల్లో సమాజ సేవ కార్యక్రమాలను మరింత విస్తృతం చేస్తామన్నారు. డిప్యూటీ గవర్నర్ గుండా ప్రకాశరావు, అంచూరి శ్రీనివాస్, జ్ఞానేశ్వర్, తెలంగాణ అవోపా రాష్ట్ర ఉపాధ్యక్షుడు మడుగూరి నాగేశ్వర్‌రావు, చకిలం రాజేశ్వర్‌రావు, రవ్వా గీత, దొడ్డ మోహన్‌రావు, భాస్కర్‌రావు, గుండా రవీందర్, గూడూరు, కొత్తగూడ, కాశిబుగ్గ, హన్మకొండ, భద్రకాళీ క్లబ్బులకు చెందిన వాసవీయన్లు పాల్గొన్నారు.



సదస్సులో ప్రమాణం చేస్తున్న వాసవీ క్లబ్ ప్రతినిధులు

ఖాతాదారులకు మెరుగైన సేవలు అందిస్తాం



జ్యోతి ప్రజ్వలన చేస్తున్న తిరుపతిరెడ్డి



బ్రిజా కారును అందజేస్తున్న తిరుపతిరెడ్డి

- కనకదుర్గ చిట్‌ఫండ్స్ చైర్మన్ రాగిడి తిరుపతిరెడ్డి
- ఘనంగా కనకదుర్గ విజయభేరి–2 బ్రోచర్ ఆవిష్కరణ

హసన్‌పర్తి: ఖాతాదారులకు నాణ్యమైన సేవలు అందిస్తామని కనకదుర్గ చిట్‌ఫండ్స్ సంస్థ చైర్మన్ రాగిడి తిరుపతిరెడ్డి అన్నారు. కనకదుర్గ విజయభేరి-2 బ్రోచర్‌ను ఆదివారం ఆవిష్కరించారు. కిట్స్ కళాశాల సమీపంలో ఈ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా తిరుపతిరెడ్డి మాట్లాడుతూ ఖాతాదారులకు త్వరలోనే ప్రైజ్ మనీనీ పంపిణీ చేస్తామన్నారు. కార్యక్రమాన్ని పురస్కరించుకుని నిరుపేదలకు కుట్టుమిషన్‌లు అందజేశారు. ఈ సందర్భంగా విజయభేరీ-1లో టార్గెట్ పూర్తి చేసుకున్న వారిని ఘనంగా సత్కరించారు. టాప్ ఏజెంట్ భాగ్యలక్ష్మికి బ్రిజా కారును బహుకరించారు. సంస్థ మూడేళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా ఖాతాదారులకు తిరుపతిరెడ్డి శుభాకాంక్షలు తెలిపారు. తొలుత జ్యోతిప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. కార్యక్రమంలో మేనేజింగ్ డైరెక్టర్ కమలాకర్ రెడ్డి, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్లు, డీజీఎం, ఏజీఎంలు, ఆర్ఎంలు, మేనేజర్లు తదితరులు పాల్గొన్నారు.



కాల్వ కాదు రోడ్డే..



భూపాలపల్లి అర్బన్: చిట్యాల మండల కేంద్రంలోని వెంకట్రామ్‌పల్లిలో 7, 8వ వార్డుల్లో రోడ్లన్నీ అధ్వానంగా మారాయి. సైడ్ కాల్వలు లేకపోవడంతో నీరు రోడ్ల మీది నుంచే పారుతోంది.

పంపినవారు: బుర్ర సతీష్, చిట్యాల మండలం

వాట్సప్ చేయండి

మీ ప్రాంతంలో ఉన్న సమస్యను, దానికి సంబంధించిన ఫొటోను మాకు వాట్సప్‌లో షేర్ చేయండి. ఆ సమస్య ఎప్పటి నుంచి ఉందో రాయండి. వాటిని ప్రచురించి, సమస్య పరిష్కారానికి 'సాక్షి' కృషి చేస్తుంది. పంపిన వారి పేరు, ఫొటో ప్రచురిస్తాం.

మా నంబర్: 9533728871

అస్తవ్యస్తంగా అంగన్‌వాడీ కేంద్రాలు

- ఇరుకు గదుల్లోనే విద్యా బోధన, వంటలు
- దొడ్డు బియ్యం తినలేక ఇబ్బందులు పడుతున్న గర్భిణులు, పిల్లలు
- కరువైన అధికారుల పర్యవేక్షణ



సీతారాంపురంలో అద్దె భవనంలో విద్యాబోధన

గణపురం:

మండలంలోని అంగన్‌వాడీ కేంద్రాల నిర్వహణ అస్తవ్యస్తంగా తయారైంది. మండలంలోని రెండు సెక్టార్ల పరిధిలో 41 అంగన్‌వాడీ కేంద్రాలు ఉన్నాయి. 10 మినీ అంగన్‌వాడీ కేంద్రాలు ఉన్నాయి. అందులో కేవలం 13 అంగన్‌వాడీ కేంద్రాలకు మాత్రమే సొంత భవనాలున్నాయి. మిగతా అంగన్‌వాడీ కేంద్రాలు, మినీ అంగన్‌వాడీ కేంద్రాలన్నీ అద్దె భవనాల్లోనే నిర్వహిస్తున్నారు.

అనుసంధానంతో..

ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం కొన్ని అంగన్‌వాడీ కేంద్రాలను ప్రభుత్వ పాఠశాలలకు అనుసంధానం చేయడంతో పాఠశాలల్లోనే నిర్వహిస్తున్నారు. ఇరుకైన అద్దె గదుల్లో అంగన్‌వాడీ కేంద్రాల నిర్వహణతో పాటు అందులోనే వంటలు కూడా చేస్తున్నారు.

ఇబ్బందులుపడుతూ..

ఇరుకైన భవనాల్లోనే పిల్లలకు చదువులు చెప్పడం, గర్భిణులు, బాలింతలకు పిల్లలకు భోజనాలు వండి పెడుతున్నారు. ప్రధానంగా గర్భిణులు, బాలింతలు, చిన్న పిల్లలు దొడ్డుబియ్యం తినలేక ఇబ్బందులుపడుతున్నారు. దీంతో చాలా మంది అంగన్‌వాడీ కేంద్రాల్లో భోజనం చేయడం మానేశారు. ప్రభుత్వ పాఠశాలల్లో మాదిరిగా అంగన్‌వాడీ కేంద్రాలకు సన్న బియ్యం సరఫరా చేయాలని వారు కోరుతున్నారు. ప్రభుత్వం స్పందించి అద్దె భవనాలలో నిర్వహిస్తున్న ప్రతి అంగన్‌వాడీ కేంద్రం, మినీ అంగన్‌వాడీ కేంద్రాలకు సొంత భవనాలు నిర్మించాలని, అంగన్‌వాడీ కేంద్రాలకు సన్న బియ్యం సరఫరా చేయాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. ఖాళీగా ఉన్న పోస్టుల భర్తీకి నోటిఫికేషన్ వేయాలని కోరుతున్నారు.

కరువైన పర్యవేక్షణ..

అంగన్‌వాడీ కేంద్రాల నిర్వాహకులు ప్రభుత్వం నుంచి వచ్చే గుడ్లు, బియ్యం తదితర వస్తువులను సరఫరా చేయకుండా ఇండ్లలోకి తీసుకెళ్తున్నట్లు ఆరోపణలున్నాయి. సంబంధిత అధికారులు కనీసం తనిఖీలు నిర్వహించకపోవడంతోనే వారు ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారని విమర్శిస్తున్నారు. ఉన్నతాధికారులు స్పందించి అంగన్‌వాడీల నిర్వహణపై ప్రత్యేక దృష్టి సారించాలని మండలవాసులు కోరుతున్నారు.

న్యూస్ బాక్స్

నాణ్యమైన చేప పిల్లలనందించాలి

టేకుమట్ల: ముదిరాజ్‌లకు రాష్ట్ర ప్రభుత్వం నాణ్యమైన చేప పిల్లలనందించాలి మండల అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు దాసరి రాజయ్య, సాధ మహేందర్ కోరారు. మండల కేంద్రంలో ఆదివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. కోశాధికారి ఈర్ల స్వామి, కంచం కుమార్, వేముల సాంబయ్య, భూస సమ్మయ్య, అంజయ్య, వేమ వీరయ్య, శంకర్, ఊటిపెల్లి స్వామి, తదితరులున్నారు.

లబ్ధిదారుల ఎంపిక పారదర్శకంగా జరగాలి

భూపాలపల్లి అర్బన్: పట్టణంలో ప్రభుత్వం నిర్మిస్తున్న డబుల్ బెడ్‌రూం ఇళ్ల కేటాయింపులు, లబ్ధిదారుల ఎంపిక పారదర్శకంగా జరగాలని ఎమ్మార్పీఎస్ పట్టణ అధ్యక్షుడు అంతడుపుల సురేష్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. పట్టణంలో 20వార్డులు ఉన్నాయని, నిరుపేదలను గుర్తించి వారికి డబుల్ బెడ్‌రూం ఇళ్ల కేటాయించాలని డిమాండ్ చేశారు.

మద్యం ధరలను నియంత్రించాలి

చిట్యాల: చిట్యాల ఉమ్మడి మండలంలో మద్యం ధరలను ఇష్టారాజ్యాంగా పెంచి విక్రయిస్తున్నారని, సంబంధిత అధికారులు ధరలను నియంత్రించాలని ఎంపీటీసీల ఫోరం ఉమ్మడి మండలాల కార్యదర్శి గుర్రపు సునీతాతిరుపతిగౌడ్, తెలుగు మహిళా మండల అధ్యక్షురాలు తౌనగరి జ్యోతి కోరారు. మండల కేంద్రంలో వారు ఆదివారం విలేకరులతో మాట్లాడారు. జడల్‌పేట ఎంపీటీసీ సభ్యురాలు ఆజ్మీరా శారద, నాయకురాల్లు ఉన్నారు.

ఈఓపీఆర్డీకి ఘన సన్మానం

టేకుమట్ల: ఈఓపీఆర్డీగా పదవీ బాధ్యతలు చేపట్టిన పల్లెర్ల దామోదర్‌ను ఆదివారం వెల్లంపల్లి గ్రామంలో గ్రామ సర్పంచ్ ఒరంగంటి సదాకర్ అధ్యక్షతన ఘనంగా సన్మానించారు. వార్డు సభ్యులు, యువకులు పాల్గొన్నారు.

ముంపు బాధితులను ఆదుకుంటాం

భూపాలపల్లి రూరల్: ముంపునకు గురైన మోరంచ కింద ఉన్న పొలాలను స్పీకర్ సిరికొండ మధుసూదనాచారి ఆదివారం పరిశీలించారు. రైతులతో మాట్లాడారు. ముంపునకు గురైన పొలాలు, పత్తి చేలకు ప్రభుత్వం నుంచి నష్టపరిహారం అందేలా చూస్తానన్నారు. కలెక్టర్‌తో మాట్లాడి సర్వే చేయించి బాధిత రైతులను ఆదుకుంటామని హామీ ఇచ్చారు.

మరిన్ని జోన్ వార్తలు 12వ పేజీలో

వృద్ధులకు దుస్తుల పంపిణీ

చిట్యాల: వరంగల్ జిల్లా కేంద్రంలోని సుశీలాదేవి–సుబ్బారావు చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో మండలంలోని చల్లగరిగె గ్రామంలో సేవా కార్యక్రమాన్ని ఆదివారం చేపట్టారు. అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షుడు నోముల శివశంకర్ నేతృత్వంలో ట్రస్ట్ ద్వారా పేద ప్రజలకు హైస్కూల్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో భాగంగా దుస్తులను పంపిణీ చేశారు. పేదలకు, వృద్ధులకు, దివ్యాంగులకు, వితంతువులకు సుశీలాదేవి, సుబ్బారావులు దుస్తులు అందజేశారు. అనంతరం 300 మందికి మహాఅన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. పేదలకు ట్రస్ట్ చేయూతనివ్వడం ఆనందంగా ఉందని నిర్వాహకులకు గ్రామ సర్పంచ్ నోముల మమతానాగరాజు కృతజ్ఞతలు తెలిపారు. ఎంపీటీసీ బాలగోని శోభ, వార్డు మెంబర్ వొడ్నాల పోశాలు, యూత్ నాయకులు సిరిపెల్లి పోచయ్య, ఒదెలు, దూడపాక సారయ్య, సిరిపెల్లి సంపత్, నోముల నాగరాజు, సునీల్ తదితరులు పాల్గొన్నారు.



దివ్యాంగులకు దుస్తులను పంపిణీ చేస్తున్న నిర్వాహకులు

లోకల్ వాయిస్

పంట రుణాలు ఇవ్వాలి



చిట్యాల: ఖరీఫ్ ప్రారంభమై మూడు నెలలు గడుస్తున్నా ప్రభుత్వం బ్యాంకుల ద్వారా రైతులకు కొత్తగా పంట రుణాలు మంజూరు చేయడం లేదు. గత పంటరుణాలను రీషెడ్యూల్ చేస్తున్నారు. కొత్త రుణాలు మాత్రం ఇవ్వడం లేదు. ప్రభుత్వం అన్ని బ్యాంకులు కొత్త రుణాలు ఇచ్చేలా ఆదేశాలు జారీ చేయాలి. పెట్టుబడుల కోసం ప్రైవేట్ వడ్డీ వ్యాపారులను ఆశ్రయించాల్సి వస్తుంది. ప్రభుత్వం రైతుల సంక్షేమాన్ని విస్మరించకూడదు.

– దొడ్డి కిష్టయ్య, రైతు, చిట్యాల

వర్షానికి ఇల్లు నేలమట్టం

రేగొండ: రెండు రోజులుగా ఎడతెరిపిని లేకుండా కురుస్తున్న వర్షాలకు రంగయ్యపల్లె గ్రామంలో ఇల్లు నేలమట్టమైన ఘటన ఆదివారం చోటు చేసుకుంది. బాధితుడు చిలువేరు రాజయ్య కథనం ప్రకారంగా మట్టి, రాళ్లతో నిర్మించిన ఇల్లు రెండు రోజులుగా కురిసిన వర్షాలకు తడిచి ఆదివారం కూలిపోయిందని ఆవేదన వ్యక్తం చేశాడు. అధికారులు తమ ఇంటి పరిస్థితిని గమనించి డబుల్ బెడ్‌రూం ఇల్లు మంజూరి చేసి ఆదుకోవాలని కోరారు.



నిరాశ్రయులైన చిలువేరు రాజయ్య దంపతులు

సోమవారం ఆగస్టు | 21 | 2017 సాక్షి

తిరుమల సమాచారం

తిరుమలలో ఆదివారం భక్తుల రద్దీ ఎక్కువగా ఉంది. దర్శనం కోసం భక్తులు వేచి ఉండే వైకుంఠం క్యూ కాంప్లెక్స్‌లో 31 కంపార్టుమెంట్లు నిండాయి.

సాయంత్రం 6 గంటలకు అందిన సమాచారం :

గదుల వివరాలు:

ఉచిత గదులు – ఖాళీ లేవు
రూ.50 గదులు – ఖాళీ లేవు
రూ.100 గదులు – ఖాళీ లేవు
రూ.500 గదులు – ఖాళీ లేవు

సేవలు

సహస్రదీపాలంకరణ సేవ – ఖాళీ లేవు
వసంతోత్సవం – ఖాళీ లేవు
ఆర్జిత బ్రహ్మోత్సవం – ఖాళీ లేవు
సోమవారం ప్రత్యేక సేవ : విశేష పూజ

పత్తిపంటలో నీటి నిల్వలపై జాగ్రత్త



పత్తిపంటలో నిలిచిన నీరు.

వరుసగా కురుస్తున్న వర్షాలతో పత్తిపంటలో భారీగా నీళ్లు చేరాయి. మొక్క ఎదిగే సమయంలో సాళ్ల మధ్య నీటి నిల్వ పేరుకుపోతే మొక్కల ఎదుగుదల నిలిచిపోయే ప్రమాదం ఉంది. రైతులు తగిన జాగ్రత్తలు తీసుకొని పంటలను రక్షించుకోవాలని వ్యవసాయ అధికారులు సూచిస్తున్నారు. పత్తి సాళ్లలో ఎక్కువ రోజులు నీటి నిల్వలు ఉంటే మొక్కలు చనిపోయే ప్రమాదం ఉందని అధికారులు హెచ్చరిస్తున్నారు.

– ములుగు

పాడి-పంట

టేకుతో లాభాలు బాగు

- ఖాళీ స్థలాలు, పొలాల్లో పెంచితే మంచి ఆదాయం
- పెంచేందుకు ఇదే తరుణం
- హరితహారంలో మొక్కల పంపిణీ



గట్లపై పెంచుతున్న టేకు మొక్కలు

చెన్నారావుపేట: టేకు సిరులు కురిపించే పంట. బంగారానికి సరి సమానమైన ఈ కలపతో తయారు చేసిన ఇంటి సామగ్రి, ఇతర వస్తువులు పదికాలల పాటు నాణ్యతతో అందంగా కనిపిస్తాయి. అలాంటి కలప ప్రస్తుతం దొరకడం కష్టమైంది. ఇలాంటి పరిస్థితిల్లో టేకు కర్రకు విపరీతమైన డిమాండ్ ఉంది. టేకు వనాలు పూర్తిగా తగ్గిపోవడం ప్రత్యామ్నాయంగా ఇతర చెట్ల కలప, ప్లెవుడ్‌ను ఉపయోగించుకునే పరిస్థితి నెలకొంది. రైతులు వ్యవసాయంతో పాటు టేకు చెట్ల పెంపకంపై ఆసక్తి చూపితే మంచి ఆదాయం పొందే అవకాశం ఉంది. పొలం గట్లు, ఖాళీ స్థలాల్లో ఈ మొక్కలు నాటి పెంచితే పర్యావరణతో పాటు మంచి ఆదాయం పొందవచ్చు. ప్రభుత్వం హరితహారంలో అందిస్తున్న మొక్కలను తీసుకొని ఉపాధిహామీ పథకం నిధులతో పెంచవచ్చు. టేకు మొక్కల పెంపకంలో తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి ఎంపీడీఓ లక్ష్మీప్రసన్న తెలిపిన వివరాలపై ప్రత్యేక కథనం

వ్యవసాయం జూదం లాంటింది. ప్రకృతి కరుణిస్తే పర్వాలేదు. పగబడితే నిండా మునిగినట్లే. కనీసం పెట్టుబడులు కూడా దక్కవు. ఇలా నష్టాల్లో కూరకుండా రైతులు ప్రత్యామ్నాయ మార్గాలను వెతుక్కోవాలి. బంజరు భూములు, పొలం గట్లు, ఖాళీ ప్రదేశాల్లో టేకు చెట్లను పెంచితే కొన్నేళ్లకు మంచి లాభాలు పొందవచ్చు. ప్రభుత్వం ఇందుకు ప్రోత్సాహం అందిస్తోంది. గతంలో ఉద్యాన వన శాఖ, ఉపాధి హామీ పథకం ద్వారా రైతులకు టేకు, మామిడి ఇతర మొక్కలను అందించారు. రెండు సంవత్సరాల నుంచి రాష్ట్ర ప్రభుత్వం హరితహారం పథకం కింద నర్సరీల్లో టేకు, ఇతర మొక్కలను పెంచి రైతులకు ఉచితంగా అందిస్తోంది. ఉపాధిహామీ పథకం కింద మొక్కల పెంపకం చేసే రైతులకు నిర్వహణకుగాను డబ్బులు చెల్లిస్తున్నారు. నర్సరీల్లోంచి టేకు మొక్కను తీసుకెళ్లడానికి ఒక మొక్కకు రూ.0.75 పైసలు, మొక్క నాటేందుకు తీసిన గుంతకు రూ.17.81, నాటేందుకు రూ.3.35, మొక్కలు నాటిన నుంచి 2 సంవత్సరాల వరకు ఎరువులు, నీటి తడులు, మొక్క చుట్ట కలుపు, ఇతర నిర్వాహణకు నెలకు ఒక్కోదానికి రూ.5 చెల్లిస్తారు.



లక్ష్మీప్రసన్న, ఎంపీడీఓ

అలా పెంచిన వాటిలో 600కు పైగా మొక్కలు బతికుంటే రైతులు నెలకు రూ.3 వేల ఆదాయం పొందవచ్చు. ఒక్క జాబు కార్డుకు వెయ్యి మొక్కలు అందిస్తాం.


ఎకరానికి 600 మొక్కలు

ఒక ఎకరానికి 600 మొక్కలు నాటవచ్చు. నాటిన తర్వాత మొక్కల చుట్టూ నీటి నిల్వ కోసం తవ్వి అందులో నీళ్లు ఇంకేలా తయారు చేసుకోవాలి. క్రమం తప్పకుండా నీళ్లు పోయాలి. 6 నెలలకు ఒకసారి రసాయన, సేంద్రియ ఎరువులను కలిపి మొక్కల అడుగు భాగంలో వేయాలి. ఇలా చేస్తే మొక్కల పెరుగుదల సక్రమంగా ఉంటుంది. 12 ఏళ్లు పెంచితే ఒక్కో చెట్టు 10 అడుగుల వరకు కలప వస్తుంది. 15 సంవత్సరాలు పెంచితే 12 అడుగుల వరకు రావొచ్చు. ప్రస్తుతం మార్కెట్‌లో ఒక ఘనపు అడుగు టేకు కర్రకు రూ.2 వేల నుంచి రూ. 2,500 వరకు ధర పలుకుతోంది. ఎకరంలో నాటిన చెట్లకు పెట్టుబడి, పర్మిట్ ఖర్చులు పోగా రూ.20 లక్షల వరకు ఆదాయం ఉంటుందని అంచనా.

సులువుగా అమ్ముకోవచ్చు..

మొక్కల ఎదుగుదల తర్వాత టేకు కర్రను అమ్మే పద్ధతి సులువుగానే ఉంటుంది. స్థానిక అటవీశాఖ అధికారులకు దరఖాస్తు చేసుకుని, చెట్లను నరికేందుకు అనుమతి తీసుకోవాలి. తర్వాత రేంజి పరిధిలోని అటవీ క్షేత్రాధికారి చెట్లు, పట్టా భూమిలోనివా.. లేదా ప్రభుత్వ భూమిలోనివా అని ధృవీకరించుకొని చెట్లను నరికివేసేందుకు, రవాణ చేసేందుకు అనుమతి జారీ చేస్తారు. ఏజెన్సీ ప్రాంతంలో అయితే జిల్లా పాలనాధికారి అనుమతి తప్పనిసరిగా తీసుకోవాలి. చెట్లను కొనుగోలు చేసేందుకు జిల్లాలో చాలా మంది గుత్తేదారులు అందుబాటులో ఉన్నారు. వారికి సమాచారం అందిస్తే చెట్లను కొనుగోలు చేసి కలపను తీసుకెళ్లుతారు.

భవిష్యం



మేషం: కార్యక్రమాలలో ఆటంకాలు. వృథా ఖర్చులు. బంధువర్గంతో తగాదాలు. అనారోగ్యం. వ్యాపారాలు, ఉద్యోగాలలో గందరగోళంగా ఉంటుంది. దేవాలయదర్శనాలు.

వృషభం: కొత్త విషయాలు తెలుసుకుంటారు. నూతన పరిచయాలు. అందరిలోనూ గుర్తింపు. యత్నకార్యసిద్ధి. పరపతి పెరుగుతుంది. వ్యాపార, ఉద్యోగాలలో చికాకులు తొలగుతాయి.

మిథునం: ఆదాయానికి మించి ఖర్చులు. కొత్త బాధ్యతలు. ఆకస్మిక ప్రయాణాలు. అనారోగ్య సూచనలు. ఆస్తి వివాదాలు నెలకొంటాయి. వ్యాపారాలు, ఉద్యోగాలలో ఒడిదుడుకులు.

కర్కాటకం: నూతన ఉద్యోగ ప్రాప్తి. చిన్ననాటి స్నేహితులతో ఆనందంగా గడుపుతారు. మీ సేవలకు గుర్తింపు లభిస్తుంది. ప్రముఖులతో పరిచయాలు. వ్యాపారాలు, ఉద్యోగాలలో ఉత్సాహవంతంగా ఉంటుంది.

సింహం: ప్రయాణాలలో ఆటంకాలు. కార్యక్రమాలు వాయిదా వేస్తారు. సోదరులతో భూవివాదాలు. వ్యాపారాలు, ఉద్యోగాలలో ఇబ్బందులు. అప్పులు చేయాల్సివస్తుంది.

కన్య: నూతన కార్యక్రమాలు ప్రారంభిస్తారు. ఆలోచనలు అమలు చేస్తారు. గత సంఘటనలు గుర్తుకొస్తాయి. వ్యాపార, ఉద్యోగాల్లో ఉత్సాహవంతంగా ఉంటుంది. దేవాలయ దర్శనాలు.

తుల: ఇంటిలో శుభకార్యాలు. ఆకస్మిక ధనలాభం. యత్నకార్యసిద్ధి. హోదాలలో ఉన్న వారితో పరిచయాలు. ఉద్యోగ ప్రయత్నాలు ఫలిస్తాయి. వ్యాపార, ఉద్యోగాలలో ముందుకు సాగుతారు.

వృశ్చికం: దూరప్రయాణాలు. కార్యక్రమాలలో అవాంతరాలు. విలువైన వస్తువులు జాగ్రత్త. కష్టానికి తగ్గ ఫలితం ఉండదు. వ్యాపారాలు, ఉద్యోగాలలో మార్పులు ఉండవచ్చు.

ధనుస్సు: కొన్ని కార్యక్రమాలు వాయిదా వేస్తారు. బంధువులతో అకారణ వైరం. ఆరోగ్య, కుటుంబసమస్యలు. భూవివాదాలు నెలకొంటాయి. వ్యాపారాలు, ఉద్యోగాలలో చికాకులు.

మకరం: కొత్త కార్యక్రమాలు చేపడతారు. ఆత్మీయుల నుంచి శుభవర్తమానాలు. అదనపు రాబడి ఉంటుంది. సన్నిహితులు, స్నేహితులతో ఉత్సాహంగా గడుపుతారు. వ్యాపారాలు, ఉద్యోగాలలో చిక్కులు తొలగుతాయి.

కుంభం: కార్యజయం. శుభకార్యాలలో పాల్గొంటారు. పాత స్నేహితులను కలుసుకుంటారు. కాంట్రాక్టులు దక్కించుకుంటారు. వ్యాపార, ఉద్యోగాలలో అనుకూల వాతావరణం.

మీనం: కార్యక్రమాలలో ఆటంకాలు. వృథా ఖర్చులు. దూరప్రయాణాలు. బంధువులు, స్నేహితులతో తగాదాలు. కాంట్రాక్టులు చేజారతాయి. వ్యాపారాలు, ఉద్యోగాలలో చిక్కులు తప్పవు.

– సింహంభట్ల సుబ్బారావు

వాతావరణం

రానున్న 24 గంటల్లో అండమాన్ నికోబార్ దీవులు, పశ్చిమ తీరం, మధ్య మహారాష్ట్ర, పశ్చిమ మధ్యప్రదేశ్, తూర్పు గుజరాత్, ఉత్తరాఖండ్, ఈశాన్య రాష్ట్రాల్లో మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉంది. వాయువ్య మైదానాలు, తూర్పు రాజస్తాన్, తూర్పు, మధ్య భారతంలోని మిగిలిన ప్రాంతాల్లో చిరుజల్లులు కురవచ్చు.

గుంటూరు
వరంగల్
వాతావరణం
గరిష్ఠం కనిష్ఠం
గరిష్ఠం కనిష్ఠం
28.2/24.0
26.3/23.5

జాతీయం

నగరం	గరిష్ట	కనిష్ట
ఢిల్లీ	29.6	26.0
కోల్‌కతా	32.7	27.2
బెంగళూరు	28.6	20.3
ముంబై	27.8	25.6
చెన్నై	34.3	24.6

పట్టణ వాతావరణం

పట్టణం/జిల్లా	గరిష్ట/ కనిష్ట	పట్టణం/జిల్లా	గరిష్ట/ కనిష్ట
నెల్లూరు	34.6/28.0	కర్నూలు	29.1/23.2
చిత్తూరు	34.4/26.2	నల్లగొండ	28.6/23.4
తిరుపతి	34.4/26.2	గుంటూరు	28.2/24.0
అనంతపురం	33.8/24.7	కాకినాడ	27.5/24.7
శ్రీకాకుళం	32.5/25.5	ఖమ్మం	27.0/19.4
విజయనగరం	32.5/25.5	కరీంనగర్	26.2/23.3
కడప	31.2/24.5	వరంగల్	26.1/24.0
ఒంగోలు	29.8/24.9	నిజామాబాద్	26.0/23.5
ఏలూరు	29.8/24.6	మహబూబ్‌నగర్	26.0/22.5
రాజమండ్రి	29.8/24.6	ఆదిలాబాద్	26.0/21.3
తాడేపల్లిగూడెం	29.8/24.6	హైదరాబాద్	25.7/21.9
విశాఖపట్నం	29.3/26.0	రంగారెడ్డి	25.7/21.1
విజయవాడ	29.1/24.1	మెదక్	25.4/21.5

బుల్లితెర

W

సాక్షి SAKSHI TV

ఉ. 07.00 గంటల నుండి ప్రతి గంటకు సాక్షి న్యూస్ బులెటిన్

ఉ.06.45 నిరీక్షణ
ఉ.07.00 న్యూస్ 360
ఉ.07.30 కేఎస్ఆర్ లైవ్ షో
ఉ.09.00 రీజనల్ న్యూస్
ఉ.09.30 బతుకు చిత్రం
ఉ.10.00 సాక్షి న్యూస్
ఉ.10.30 జనపథం
మ.12.00 ఫస్ట్ హాఫ్ ప్రైమ్
మ.02.30 డాక్టర్స్ టైమ్
సా.04.30 మార్గం
సా.05.00 స్పీడ్ న్యూస్
సా.05.30 ఉర్దూ న్యూస్
సా.06.30 క్రైమ్ స్టోరీ
రా.07.30 పొలిటికల్ కారిడార్
రా.08.00 ఫోర్త్ ఎస్టేట్
రా.09.00 న్యూస్ 360
రా.09.30 మ్యాగజైన్ స్టోరీ


టీవీలో ఈరోజు సినిమాలు




జెమిని మూవీస్
ఉ.07.00 సాగరసంగమం
ఉ.09.30 నాగ ప్రతిష్ఠ
మ.12.00 చిరునవ్వుతో
సా.06.00 వాసు
రా.09.00 మృగరాజు




మూవీస్ నౌ
ఉ.09.00 డెమాలిషన్ మ్యాన్
ఉ.11.15 సిటీ లైట్స్
మ.01.00 యాంట్-మ్యాన్
సా.06.20 మ్యాన్ ఆఫ్ స్టీల్
రా.11.50 సూపర్‌మ్యాన్ 2




హెచ్‌బీవో
ఉ.07.21 10.000 బి.సి.
ఉ.09.20 ద గాడ్‌ఫాదర్
మ.12.29 ద హ్యాంగోవర్-2
సా.04.15 ద డార్క్ నైట్ రైజెస్
రా.07.16 ఫైనల్ డెస్టినేషన్ 5



స్టార్ మూవీస్
ఉ.06.45 గాడ్జిల్లా
మ.01.17 లైఫ్ ఆఫ్ పై
సా.06.18 స్పైడర్ మ్యాన్ 2
రా.09.00 టామ్ యమ్ గూంగ్
రా.11.18 ఇండిపెండెన్స్‌డే



మా మూవీస్
ఉ.07.00 తీన్‌మార్
ఉ.09.00 మొదటి సినిమా
మ.12.00 అసాధ్యుడు
మ.03.00 కాయ్ రాజా కాయ్
సా.05.00 ఒక లైలాకోసం



జీ సినిమా
ఉ.04.45 బిన్ బులాయే బరాతి
ఉ.09.57 మైనే ప్యార్ కియా
మ.02.13 లింగా
సా.05.29 వీర్
రా.09.00 బిజినెస్‌మ్యాన్ 2

‘హరిత’ లక్ష్యానికి సమీపంలో..


ఓసీపీ-1 వద్ద హరితహారం కార్యక్రమంలో నాటిన మొక్కలు(ఫైల్)

- భూపాలపల్లి ఏరియా ముందంజ
- 10 లక్షల మొక్కలు నాటడం పూర్తి చేయనున్న ‘సింగరేణి’


హరితహారంలో పాల్గొన్న జీఎం దంపతులు(ఫైల్)

కోల్‌బెల్ట్: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన హరితహారం కార్యక్రమంలో భాగంగా సింగరేణి సంస్థ కోటి మొక్కలు నాటాలని సంకల్పించింది. దీనిలో భాగంగా భూపాలపల్లి ఏరియాలో 10 లక్షల మొక్కలు నాటాలని యాజమాన్యం లక్ష్యం నిర్దేశించింది. ఇప్పటి వరకు భూపాలపల్లి ఏరియాలోని గనులు, కార్మిక వాడలు, సింగరేణి స్వాధీనంలో ఉన్న భూముల్లో 4.15 లక్షల మొక్కలను నాటారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లాలోని పలు ప్రభుత్వశాఖలకు 5.03 లక్షల మొక్కలు పంపిణీ చేశారు. మొత్తం 9.18 లక్షల మొక్కల లక్ష్యాన్ని సంస్థ నెరవేర్చింది. సింగరేణిలోని 11 డివిజన్‌లలో భూపాలపల్లి ఏరియా అగ్రస్థానంలో ఉంది. మొదటి స్థానంలో ఉన్న భూపాలపల్లి ఏరియాను సింగరేణి సీఎండీ శ్రీధర్ అభినందించారు. ఏరియాలో 2001 నుంచి 2016 వరకు 781 హెక్టార్లలో 11, 89, 760 మొక్కలు నాటారు. ఈ ఏడాది 77 హెక్టార్లలో కేటీకే ఓసీపీ-1, కేటీకే ఓసీపీ-2, మంజూర్‌నగర్ మిలీనియం క్వార్టర్స్, సుభాష్ కాలనీ మిలీనియం క్వార్టర్స్, మిగితా కార్మిక వాడలు, రహదారుల వెంట 4.15 లక్షల మొక్కలు నాటారు. మరో రెండు రోజుల్లో వందశాతం లక్ష్యాన్ని పూర్తి చేసేందుకు ఏరియా జీఎం పి. కొండయ్య ఆధ్వర్యంలో ప్రణాళిక రూపొందించారు.

నూరు శాతాన్ని అధిగమిస్తాం



భూపాలపల్లి ఏరియాలో మరో రెండు రోజుల్లో నిర్దేశిత లక్ష్యాన్ని అధిగమిస్తాం. వందశాతం లక్ష్యాన్ని పూర్తిచేసేందుకు మొక్కలు సిద్ధంగా ఉన్నాయి. హరితహారంలో భూపాలపల్లి ఏరియాను అగ్రస్థానంలో ఉంచేందుకు సహకరించిన వారందరికీ కృతజ్ఞతలు.

– కర్ణ, సింగరేణి ఫారెస్ట్ ఆఫీసర్

టీఆర్‌ఎస్ ప్రభుత్వాన్ని గద్దె దించాలి

- మాజీ ఎమ్మెల్యే పోదెం వీరయ్య


మాట్లాడుతున్న పోదెం వీరయ్య

ములుగు రూరల్: ప్రజా వ్యతిరేక విధానాలను అవలంబిస్తున్న టీఆర్‌ఎస్ ప్రభుత్వాన్ని గద్దె దించాలని టీపీసీసీ సమన్వయ కర్త, మాజీ ఎమ్మెల్యే పోదెం వీరయ్య అన్నారు. మండలంలోని మహ్మద్‌గౌస్‌పల్లి, మల్లంపల్లిలో నిర్వహించిన మన ఊరికి -మన వీరన్న కార్యక్రమాన్ని ఆయన ఆదివారం మహ్మద్ గౌస్‌పల్లిలో ప్రారంభించారు. కార్యక్రమంలో భాగంగా మహిళలు ఆయన మంగళ హారతులతో స్వాగతం పలికారు. ఇంటింటికి తిరిగి ఆయన సమస్యలు తెలుసుకున్నారు. బంగారు తెలగాణ చేస్తామని ప్రకటించిన కేసీఆర్ తెంగాణ పల్లెలను బురదమయంగా మార్చాడని ఆరోపించారు. వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ తప్పకుండా అధికారంలోకి వస్తుందన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే రైతులకు 2 లక్షల రుణమాఫీ, రూ. 2వేల వృద్ధాప్య పింఛన్ ఇస్తామన్నారు. మల్లంపల్లి, మహ్మద్‌గౌస్‌పల్లి గ్రామాలను నియోజకవర్గంలో ఆదర్శ గ్రామాలుగా తీర్చిదిద్దుతామన్నారు. మిర్చి రైతులకు రూ.12 వేల గిట్టుబాటు ధర కల్పిస్తామన్నారు. కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ మల్లాడి రాంరెడ్డి, ఉమ్మడి జిల్లా ప్రధానకార్యదర్శి మసరగాని వినయ్‌కుమార్, మండల అధ్యక్షుడు వెములపల్లి భిక్షపతి, వెంకటాపురం, ఏటూరునాగారం మండల అధ్యక్షుడు, అధికార ప్రతినిధులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

విద్యా వ్యతిరేక విధానాలపై పోరాడాలి


సమావేశంలో మాట్లాడుతున్న తాళ్ల నాగరాజు

భూపాలపల్లి అర్బన్: విద్యా వ్యతిరేక విధానాలను అవలంభిస్తున్న రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థులు పోరాటం చేయాలని ఎస్‌ఎఫ్‌ఐ రాష్ట్ర ఉపాధ్యక్షుడు తాళ్ల నాగరాజు అన్నారు. జిల్లా కేంద్రంలో ఎస్‌ఎఫ్‌ఐ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న శిక్షణ తరగతులు ఆదివారానికి రెండో రోజుకు చేరుకున్నాయి. కార్యక్రమంలో భాగంగా నాగరాజు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం విద్యారంగాన్ని నిర్లక్ష్యం చేస్తోందని, సమస్యల పరిష్కారానికి కృషి చేయకుండా చోద్యం చూస్తోందని ఆరోపించారు. కిరణ్, విజయ్‌కుమార్, అరవింద్, సాగర్, సునీల్, శేఖర్, రవికుమార్, శ్రీను, మహాలక్ష్మి, శిరీష, రాజన్న పాల్గొన్నారు.

ఏకీకృత సర్వీస్ రూల్స్ అమలు చేయాలి

- ఏటీఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు గొప్ప వీరయ్య

ఏటూరునాగారం(ములుగు): భారత రాజ్యాంగం ఐదో షెడ్యూల్ ప్రకారం ఏజెన్సీలోని గిరిజన సంక్షేమశాఖలో పనిచేస్తున్న టీచర్లకు ప్రమోషన్లు, ఏకీకృత సర్వీస్ రూల్స్ అమలు చేయాలని ఆదివాసీ టీచర్స్ ఫెడరేషన్ (ఏటీఎఫ్) రాష్ట్ర ఉపాధ్యక్షుడు గొప్ప వీరయ్య అన్నారు. ఆదివారం మండల కేంద్రంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఐటీడీఏ ఉపాధ్యాయులకు ఏకీకృత సర్వీస్ రూల్స్ 515లో మొదటి ప్రాధాన్యం ఇవ్వాలన్నారు. జీఓ నంబర్ 3 ప్రకారం ప్రమోషన్లు, బదిలీలు, నియామకాలు చేపట్టాలని, పదో పీఆర్సీని అనుసరించి సీఆర్టీల వేతనాలు చెల్లించాలని, ఆశ్రమ, కేజీబీవీ, గురుకుల పాఠశాలల్లో పనిచేస్తున్న సీఆర్‌టీలను రెగ్యులర్ చేయాలని, సీపీఎస్ విధానం రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం కోసం ఈనెల 28న ఐటీడీఏ ఎదుట చేపట్టబోయే ధర్నాకు ఉపాధ్యాయులంతా కదలిరావాలని పిలుపునిచ్చారు. నాయకులు జయేందర్, నారాయణ, కొర్నిబెల్లి రాఘవరావు, నారాయణ, లక్ష్మినారాయణ, రవి పాల్గొన్నారు.

ఉత్సవాలు ప్రశాంతంగా నిర్వహించుకోవాలి

- ఏఎస్పీ రాహుల్‌హెగ్డే


మాట్లాడుతున్న డీఎస్పీ శ్రీనివాస్

ఏటూరునాగారం(ములుగు): గణపతి నవరాత్రి ఉత్సవాలను ప్రజలందరూ ప్రశాంతంగా నిర్వహించుకోవాలని ఏఎస్పీ రాహుల్ హెగ్డే అన్నారు. ఆదివారం మండలకేంద్రంలోని ఏఎస్పీ కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. గణపతి మండపాల నిర్వాహకులందరూ తప్పకుండా డీజే, మైక్ అనుమతి తీసుకోవాలన్నారు. ఇతరులకు ఇబ్బంది కలగకుండా చూసుకోవాలన్నారు. ఎలాంటి అల్లర్లు జరగకుండా నిర్వాహకులు బాధ్యత తీసుకోవాలన్నారు. పోలీసులకు సహకరించాలని కోరారు.

అనుమతి తప్పనిసరి : డీఎస్పీ శ్రీనివాస్

భూపాలపల్లి అర్బన్: వినాయక మండపాలకు అనుమతి తప్పనిసరి అని భూపాలపల్లి డీఎస్పీ శ్రీనివాస్ అన్నారు. ఆదివారంలో ఆయన మండపాల నిర్వాహకులు, ముస్లిం, క్రైస్తవ సంఘాల నాయకులతో మాట్లాడారు. ఈ నెల 25 నుంచి నిర్వహించనున్న నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా మండపాల నిర్వహకులు నిబంధనలు పాటించాలన్నారు. ప్రశాంత వాతావరణలో ఉత్సవాలను నిర్వహించుకోవాలన్నారు. నవరాత్రి ఉత్సవాలకు అనిమతాలవారు సహకరించాలన్నారు. నిమజ్జనం రోజు రాత్రి 10 ఊరేగింపులు పూర్తి చేయాలని, డీజేలు ఏర్పాటు చేయవద్దని, మండప నిర్వాహకులు పోలీస్, విద్యుత్‌శాఖ, నగర పంచాయతీ అనుమతితో పాటు, మైక్ సౌండ్ సిస్టం కోసం మీసేవా ద్వారా అనుమతి పొందాలన్నారు. నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్య తీసుకుంటామన్నారు. సీఐ వేణు, ఎస్సై వెంకట్రావ్, రాకేష్ పాల్గొన్నారు.

సంక్షిప్తం

వనదేవతలకు మాజీ ఎమ్మెల్యే మొక్కులు


సత్యవతిని సన్మానిస్తున్న పూజారులు

ఎస్‌ఎస్‌తాడ్వాయి(ములుగు): మేడారంలో భద్రచలం మాజీ ఎమ్మెల్యే కుంజ సత్యవతి ఆదివారం ప్రత్యేక పూజలు చేశారు. అమ్మవార్ల గద్దెల పసుపు, కుంకుమ, చీర సారే, కానుకలు సమర్పించి మొక్కులు చెల్లించారు. ఆలయ పూజారులు ఆమెకు సంప్రదాయబద్ధంగా స్వాగతం పలికారు. అమ్మవార్ల ప్రసాదం అందజేశారు. ఆమె వెంట కొత్తగూడ భద్రాద్రి జిల్లా కార్యదర్శి ధర్మ, రాష్ట్ర అధికార ప్రతినిధి దేవేందర్‌రావు, గోవిందరావుపేట జెడ్పీటీసీ సభ్యురాలు విజయలక్ష్మి మండల ప్రధాన కార్యదర్శి జంగా హన్మంతరెడ్డి ఉన్నారు.

మీసేవ కేంద్రాన్ని ప్రారంభించిన డీఆర్వో


మీ సేవ కేంద్రాన్ని ప్రారంభిస్తున్న డీఆర్వో

ములుగు రూరల్: మండలంలోని పత్తిపల్లిలో కొత్తగా ఏర్పాటు చేసిన మీ సేవా కేంద్రాన్ని డీఆర్వో మోహన్‌లాల్ ఆదివారం ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ మీసేవ కేంద్రం ఏర్పాటుతో గ్రామ రైతులు పహణీల కోసం మండలకేంద్రానికి వెళ్లే ఇబ్బంది తప్పుతుందన్నారు. ప్రజలు దీనిని సద్వినియోగం చేసుకోవాలన్నారు. అనంతరం గ్రామంలో ఎంపీపీ భూక్య మంజూల, సర్పంచ్ బుర్రి రజిత ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన పాల్గొని మొక్కలు నాటారు. గ్రామస్తురాలు ఆకు లక్ష్మీ డీఆర్వోతో మాట్లాడుతూ ప్రభుత్వం అందిస్తున్న 6 కిలోల బియ్యం సరిపోవడం లేదని తెలుపగా ఆమెకు అంత్యోదయ కార్డును అందజేశారు. కార్యక్రమంలో గ్రామస్తులు వైకుంఠం, సాంబయ్య, భూక్య మురళి, నందా నాయక్ పాల్గొన్నారు.

గట్టమ్మ వద్ద భక్తుల సందడి


మొక్కులు చెల్లిస్తున్న భక్తులు

ములుగు: మండలంలోని ప్రేమ్‌నగర్ సమీపంలో కొలువుదీరిన ఆదిదేవత గట్టమ్మ ఆలయం ఆదివారం భక్తులు సందడి నెలకొంది. సెలవు దినం కావడంతో రామప్ప, లక్నవరం, మేడారం మల్లూరు హేమాచల క్షేత్రం, వాజేడు భోగత జలపాతాలకు వెళ్లే పర్యాటకులు గట్టమ్మ తల్లి తొలి మొక్కులు సమర్పించారు.

రెండు రోజులుగా కురుస్తున్న వర్షాలతో ఉమ్మడి వరంగల్‌లోని పలు చెరువులు జలకళను సంతరించుకున్నాయి. జయశంకర్ భూపాలపల్లి జిల్లా వాజేడు మండల పరిధిలోని అటవీ ప్రాంతంలో ఉన్న బొగత జలపాతం సవ్వడి చేస్తోంది. అలాగే లక్న వరం సరస్సు నీటితో కళకళలాడుతోంది. వరంగల్ రూరల్ జిల్లాలో ఏకైక పర్యాటక ప్రాంతమైన పాకాల సరస్సులో నీటిమట్టం భారీగా పెరిగింది. దీంతో సందర్శకులు తరలివస్తున్నారు. ఆదివారం సెలవు రోజు కావడంతో ఈ సందడి మరింత ఎక్కువైంది. ఉమ్మడి జిల్లా నలుమూలల నుంచి ప్రజలు తమ బంధువులు, స్నేహితులతో ఆయా ప్రాంతాలకు వెళ్లి ఉల్లాసంగా.. ఉత్సాహంగా గడుపుతున్నారు.

- ఖానాపురం/వాజేడు/గోవిందరావుపేట

ఉల్లాసంగా.. ఉత్సాహంగా...

బొగత, పాకాల, లక్నవరంలో పర్యాటకుల సందడి




వాజేడు : బొగత జలపాతం వద్ద సెల్ఫీలు దిగుతున్న పర్యాటకులు



గోవిందరావుపేట : దయ్యాలవాగు వైపు పరుగులు తీస్తున్న వరదనీరు



గోవిందరావుపేట : ఉయ్యాల వంతెనకు దగ్గరగా లక్నవరం సరస్సు నీరు



గోవిందరావుపేట : మత్తడి పోస్తున్న లక్నవరం సరస్సు



ఖానాపురం : పాకాల సరస్సులో బోటింగ్ చేస్తున్న పర్యాటకులు



గోవిందరావుపేట : ఫాంటూన్ బోటులో షికారు చేస్తున్న పర్యాటకులు



వాజేడు : జలపాతం వద్ద పర్యాటకుల సందడి

పెంబర్తి.. పతకాల కీర్తి

హస్తకళలకు నిలయంగా విలసిల్లుతున్న గ్రామం

- ఐఏఎస్, ఐపీఎస్ పతకాల తయారీలో ప్రసిద్ధి
- రాష్ట్రస్థాయి గుర్తింపు పొందుతున్న హస్తకళాకారులు

జనగామ అర్బన్: మండలంలోని పెంబర్తి గ్రామం హస్తకళలకు నిలయంగా విలసిల్లుతోంది. నాడు ఒకరిద్దరు మాత్రమే చేసే కులవృత్తిని నేడు అందరూ సొంతం చేసుకుని ముందుకుసాగుతున్నారు. అందుబాటులో ఉన్న వనరులను సద్వినియోగం చేసుకుని వినూత్న రీతిలో కొత్త కొత్త వస్తువులను తీర్చిదిద్ది అన్ని వర్గాల ప్రజలను ఆకట్టుకుంటున్నారు. పెంబర్తి హస్తకళాకారులు గత 20 ఏళ్ల నుంచి పోలీస్ పతకాలను (మెడల్స్) తయారు చేస్తూ జాతీయ, రాష్ట్రస్థాయిలో గుర్తింపు పొందుతున్నారు. జాతీయస్థాయి ఐపీఎస్ అధికారులతో పాటు ఆయా రాష్ట్రాల ఐపీఎస్‌లు ఇచ్చిన నాలుగు సింహాల లోగోతో పాటు పోలీసులకు ఏటా అందించే సేవా పతకాలను తయారు చేస్తున్నారు. గత వారంలో మంచిర్యాల జిల్లా రామగుండం కమిషనర్ విక్రమ్‌సింగ్ దుగ్గల్‌కు ఐపీఎస్ లోగోను అందించడంతో పాటు సదరు అధికారి ద్వారా ఢిల్లీ కమిషనర్, మహారాష్ట్ర పోలీస్ ఉన్నతాధికారులకు సుమారు రూ.25 వేలు విలువ చేసే ఐపీఎస్ లోగోలను అందజేశారు. దీంతో పాటు జనగామ, నాగర్‌కర్నూల్, వరంగల్ రూరల్, అర్బన్, నిర్మల్ జిల్లాల కలెక్టర్లకు కూడా ఐఏఎస్ లోగోలను తయారు చేసి ఇచ్చినట్లు హస్తకళాకారులు తెలిపారు.

ఆర్డర్ మేరకు తయారీ..

ఐపీఎస్, ఐఏఎస్ అధికారులకు లోగోల తయారీతో పాటు విధి నిర్వహణలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన పోలీసులకు రాష్ట్ర ప్రభుత్వం అందజేసే బంగారు, వెండి, రాగితో ఉత్తమ సేవా పతకాలను తయారు చేసి అందజేస్తున్నారు. ఇందులో ప్రధానంగా ముఖ్యమంత్రి సర్వోన్నత (గోల్డ్), శౌర్య (గోల్డ్), మహోన్నత సేవా (గోల్డ్), ఉత్తమ సేవా (వెండి), కఠిన సేవా (రాగి), సేవా పతకాలను (రాగి) తయారు చేస్తున్నారు. ఇటీవల సుమారు రూ.70 వేల విలువచేసే 270 పతకాలను తయారు చేసి పోలీసు ఉన్నతాధికారులకు అందజేశారు.

పతకాల తయారీకి సంబంధించి డీజీ కార్యాలయం అధికారులు సమాచారం అందజేస్తారని, వారి సూచనల మేరకు తయారు చేసి అందజేస్తామని హస్తకళాకారులు వేదాంతచారి, నాగభూషణం, నర్సింహాచారి, వీరబ్రహ్మం, కాళీదాస్, సదానందచారి, శ్రీనివాస్, ఆంజనేయులు తెలిపారు.



కళాకారుల చేతిలో రూపుదిద్దుకున్న ఐపీఎస్ పతకం






పోలీస్ పతకాలను తయారుచేస్తున్న హస్తకళాక్షేత్రం సభ్యులు, కళాకారులు తయారు చేసిన పోలీసుల సేవా పతకాలు

గుర్తింపు వస్తుంది..



ఐఏఎస్ పతకాలతో పాటు సేవా పతకాల తయారీలో సూక్ష్మమైన పనిఎక్కువగా ఉంటుంది. దీంతో కొన్నిసార్లు ఇబ్బందులు ఎదురవుతాయి. అయినప్పటికీ తమ గ్రామానికి చెందిన కళాకారులకు జాతీయ, రాష్ట్రస్థాయి గుర్తింపు లభిస్తుండడం మరింత ఉత్సాహాన్ని ఇస్తుంది. అధికారుల మన్ననలు మరుమలేం. గతంలో కంటే ప్రస్తుతం ఆర్థిక పరిపుష్టి కలుగుతోంది.

–మల్యాల వేదాంతాచారి, విశ్వకర్మ బ్రాస్ సొసైటీ అధ్యక్షుడు, పెంబర్తి



సికింద్రాబాద్ 'గాంధీ'లో 17 పోస్టులకు 17 నింపారు.

ఆదిలాబాద్ నుంచి రొడ్డ దేవిదాస్:

తెలంగాణలోని నాలుగు ప్రభుత్వ బీఎస్సీ నర్సింగ్ కళాశాలలు నైరాశ్యంలో ఉన్నాయి. 2013లో ఆదిలాబాద్, జగిత్యాల, సికింద్రాబాద్, 2012లో వరంగల్ నర్సింగ్ కళాశాలలు ప్రారంభమయ్యాయి. కానీ ఇప్పటివరకు ఈ కళాశాలల్లో రెగ్యులర్ సిబ్బందిని నియమించలేదు. దీంతో సిబ్బంది కొరత వేధిస్తోంది. వరంగల్ కళాశాల ప్రిన్సిపల్ మినహా అన్ని కళాశాలల్లో ఇన్‌చార్జీలు, డిప్యుటేషన్‌లపైనే ఉన్నారు. దీంతో విద్యార్థులకు నాణ్యమైన విద్య అందడంలేదు. ఉన్న బోధన సిబ్బందిపైనే పనిభారం పెరిగిపోతోంది.

> తెలంగాణలోని అన్ని కళాశాలల్లో కలిపి 248 టీచింగ్, నాన్‌టీచింగ్ పోస్టులకు గాను179 పోస్టులు ఖాళీగానే ఉన్నాయి.



నర్సింగ్‌పై నజరేదీ?

> ఆయా ఆస్పత్రుల్లో పనిచేస్తున్న సీనియర్ స్టాఫ్ నర్సులను డిప్యుటేషన్‌పై నర్సింగ్ కళాశాలలకు పంపించి బోధన చేయిస్తున్నారు.

నైరాశ్యంలో నర్సింగ్ కళాశాలలు

- నాలుగు జిల్లాల్లో భర్తీకాని పోస్టులు
- 248 పోస్టుల్లో 179 ఖాళీ.. 69 భర్తీ
- రెగ్యులర్ పోస్టుల్లేవు.. నిధులూ లేవు..
- విద్యార్థులకు అందని బోధన
- భవనాలులేక ఆస్పత్రి గదుల్లో వసతి

ఒక్క రూపాయీ రాలె..

నాలుగు జిల్లాల్లోని నర్సింగ్ కళాశాలలకు ఇప్పటివరకు ప్రభుత్వం ఒక్క రూపాయి కూడా విడుదల చేయలేదు. దీంతో విద్యార్థులకు కావాల్సిన పరికరాలు, ఇతర సౌకర్యాలు కల్పించలేకపోతున్నారు. తెలంగాణ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత అయినా పరిస్థితి మారుతుందనుకుంటే అదేతీరు కొనసాగుతోంది. గత, ప్రస్తుత ప్రభుత్వాల నిర్లక్ష్యంతో నర్సింగ్ కళాశాల విద్యార్థినులకు నాణ్యమైన విద్యాబోధన అందడం లేదు. కళాశాల నిర్వహణకు నిధులు విడుదల చేయాలని ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపినా ఇంతవరకు విడుదల చేయలేదు. ప్రతి కళాశాలకు సుమారు రూ.10 కోట్లు అవసరం ఉంటాయని అధికారులు పేర్కొంటున్నారు. ఎన్నిసార్లు ప్రతిపాదనలు పంపినా ప్రభుత్వం నుంచి ఎలాంటి స్పందన రావడం లేదు. కళాశాల మంజూరుతోనే నిధులు విడుదల చేయాల్సి ఉన్నా.. కేవలం నర్సింగ్ సీట్లు కేటాయించి విద్యార్థినులకు ప్రవేశాలు కల్పించారు.


ఒక్కపోస్టూ రెగ్యులర్ కాదు

నాలుగు జిల్లాలో వరంగల్ నర్సింగ్ కళాశాల ప్రిన్సిపల్ మినహా మిగతా జిల్లాల్లో ఇప్పటి వరకు ఒక్క రెగ్యులర్ పోస్టు కూడా భర్తీ చేయలేదు. రెగ్యులర్ ప్రిన్సిపల్ ఉంటేనే ప్రభుత్వం నుంచి నిధులు విడుదలవుతాయి. కానీ.. ప్రభుత్వ నిర్లక్ష్యం వల్ల విద్యార్థినులకు బోధన కష్టాలు తప్పడం లేదు. ప్రస్తుతం ఆయా ఆస్పత్రుల్లో పనిచేస్తున్న సీనియర్ స్టాఫ్ నర్సులను డిప్యుటేషన్‌పై నర్సింగ్ కళాశాలలకు పంపించి బోధన చేయిస్తున్నారు. బోధన సమయంలో విద్యార్థినులకు అవసరమైన పరికరాలు, న్యూట్రిషన్, ప్రాక్టికల్ మెటీరియల్, లైబ్రరీ, ల్యాబ్‌లు, ఎంసీహెచ్ వంటి సౌకర్యాలు కల్పించాల్సి ఉన్నా.. ఆ దిశగా ఆలోచన చేయడం లేదు.

రోగుల వార్డుల్లో వసతి



నాలుగు జిల్లాల్లో 850 మంది విద్యార్థినులు చదువుతున్నారు. ఆదిలాబాద్ నర్సింగ్ కళాశాల విద్యార్థినుల పరిస్థితి దారుణంగా ఉంది. కళాశాలలో ప్రస్తుతం నాలుగు బ్యాచ్‌లలో 160 మంది విద్యార్థినులు చదువుతున్నారు. ఏపీలోని శ్రీకాకుళం, కాకినాడ, కర్నూల్, విజయవాడ, తెలంగాణలోని వరంగల్, కరీంనగర్, ఖమ్మం, జిల్లాలకు చెందిన విద్యార్థులు ఇక్కడ ఉన్నారు. దూర ప్రాంతాల నుంచి వచ్చిన వీరికి కనీస సౌకర్యాలు కరువయ్యాయి. నర్సింగ్ కళాశాలకు ఇప్పటివరకు సొంత భవనం, వసతి గృహం లేవు. దీంతో రిమ్స్ ఆస్పత్రిలోని మూడో అంతస్తులో కళాశాల, రోగుల వార్డులను వసతికి ఉపయోగిస్తున్నారు. భోజనం సైతం మెడికల్ కళాశాల మెనూ నుంచే ఇస్తున్నారు. దీని కోసం రూ. రెండు వేలు తీసుకుంటున్నారు. జగిత్యాలలో కళాశాల భవన నిర్మాణం ఇంకా కొనసాగుతోంది. ప్రస్తుతం ఇక్కడ ఏరియా ఆస్పత్రిలో కళాశాల నడుస్తోంది.



ఈ పీడీఎస్‌లో వెనకంజలో ఉన్న జిల్లాలు..

ముందంజలో ఉన్నవి

రాష్ట్రంలో తొలిసారిగా ఆహార భద్రత కార్డుల్లో మతాల వారీగా గణన చేశారు. ఈ పాస్ విధానానికి మతాలతో సంబంధం లేకున్నా ప్రభుత్వం ఈ వివరాలు సేకరించింది.

31 జిల్లాల్లో ఆహార భద్రత కార్డులు **85,42,213**

నల్లగొండ నుంచి బొల్లం శ్రీనివాస్:

ప్రజాపంపిణీ వ్యవస్థను గాడిలో పెట్టేందుకు ప్రభుత్వం ఈ పాస్ విధానం అమల్లోకి తెస్తోంది. ఇప్పటికే రాష్ట్రంలో హైదరాబాద్, రంగారెడ్డి జిల్లాల్లో అమలు చేస్తున్న ఈ-పాస్ (ఎలక్ట్రానిక్ పోర్టల్ అస్సెస్ సర్వీసెస్) విధానం ఫలితాలను ఇస్తుండడంతో దీన్ని దశలవారీగా రాష్ట్ర వ్యాప్తంగా అమలు చేసే చర్యలకు పూనుకుంది. ఇందులో భాగంగా రాష్ట్రంలో ఆహారభద్రత పథకం కింద లబ్ధిపొందుతున్న కార్డుదారుల వివరాలు, ఫోన్ నంబర్లను రెవెన్యూ యంత్రాంగం సేకరిస్తోంది. వీటినన్నింటినీ ఈ పీడీఎస్ పోర్టల్‌లో నమోదు చేస్తున్నారు. జూలై 1 నుంచి రెవెన్యూ యంత్రాంగం ఈ కసరత్తు చేపట్టింది.

మతాలవారీగా కార్డుదారులు

తొలిసారిగా మతాలవారీగా ఆహార భద్రత కింద లబ్ధి పొందుతున్న కార్డుదారులను గణన చేశారు. మొత్తం 85.42 లక్షల కార్డుల్లో హిందువులవి 37,75,808, ముస్లింలు 5,21,933, క్రిస్టియన్లు 1,39,533, సిక్కులు 1,398, బుద్ధిస్టులు 514, జైనులు 572, ఇతర మైనార్టీలు 2,331, ఇతరులవి 3,248 కార్డులు ఉన్నాయి. ప్రభుత్వం ప్రచార కార్యక్రమానికి ఉపయోగించుకునేందుకు ప్రజాపంపిణీ కింద వీరి లెక్కలు తీసి పెట్టింది. అన్ని మతాలకు ఆహార భద్రత కల్పిస్తున్నామని చెప్పుకోవడానికి మతాలవారీగా కార్డులదారుల సంఖ్య వివరాలు తీసుకుంది.



ఇక పక్కా లెక్క!

రేషన్ సరుకులు పక్కదారి పట్టకుండా ఇలా కట్టడి చేస్తారు..

- నిరుపేదలకు దక్కాల్సిన రేషన్ బియ్యం జిల్లాలు, రాష్ట్రాల సరిహద్దులు దాటి పక్కదారి పడుతోంది.
- దీనికి చెక్ పెట్టేందుకే ప్రభుత్వం ఈ – పాస్ విధానాన్ని పక్కాగా అమలు చేస్తోంది.
- ముందుగా ఈ పాస్ విధానంపై డీలర్లు, తహసీల్దార్లు, సివిల్ సప్లయీస్, టాస్క్‌ఫోర్స్, ఎన్‌ఫోర్స్‌మెంట్ బృందాలకు ప్రత్యేక శిక్షణ ఇవ్వనున్నారు.
- ఈ పాస్ మిషన్లు దశలవారీగా రాష్ట్రంలోని అన్ని జిల్లాల రేషన్ దుకాణాలకు రానున్నాయి.
- ఈ విధానంతో ప్రజాపంపిణీ వ్యవస్థలో చోటుచేసుకుంటున్న అక్రమాలకు అడ్డుకట్ట వేసినట్లువుతుంది.
- లబ్ధిదారులు దుకాణాలకు వచ్చినప్పుడు వేలిముద్రలు తీసుకుని సరుకులు పంపిణీ చేస్తారు.
- కార్డుపైన ఉన్న కుటుంబ సభ్యుల్లో ఎవరైనా వేలిముద్ర వేసి సరుకులు పొందవచ్చు.
- రేషన్ దుకాణానికి సరుకులు వచ్చిన సమాచారం, కార్డుదారులు డీలర్ నుంచి సరుకులు తీసుకున్న సమాచారం వెంటనే కార్డుదారుల ఫోన్ నెంబర్‌కు వెళ్తుంది.
- డీలర్ వద్ద ఎం–రిజిష్టర్ అనేది ఇక ఉండదు. ఈ పాస్‌లోనే అన్ని వివరాలు నిక్షిప్తమై ఉంటాయి.
- దీంతో పాటే పోర్టబులిటీ విధానాన్ని కూడా ప్రవేశపెట్టనున్నారు.
- కార్డుదారులు రేషన్ సరుకులు తమకు కేటాయించిన దుకాణాల్లోనే కాకుండా అందుబాటులో ఉన్న ఏ దుకాణం నుంచి అయినా పొందవచ్చు.

31 జిల్లాల్లో 85,42,213 ఆహార భద్రత కార్డులున్నాయి.. 3,12,14,828 మంది లబ్ధిపొందుతున్నారు. మొత్తం కార్డుల్లో ఇప్పటివరకు 44,45,337 కార్డులు ఈ పీడీఎస్ పోర్టర్‌లో నమోదయ్యాయి. మిగతా 40,96,876 కార్డుదారుల వివరాల అప్‌డేట్ చేయలేదు.

సంక్షిప్తం

పెరిగిన మల్లూరు ప్రాజెక్టు నీటిమట్టం



15.2 అడుగులకు చేరిన నీటిమట్టం

మంగపేట(ములుగు): మంగపేట మండలంలోని మల్లూరు వాగు మధ్య తరహా ప్రాజెక్టు నీటిమట్టం 15.2 అడుగులకు చేరింది. రెండు రోజులుగా కురుస్తున్న వర్షాలతో పాటు భద్రాద్రి జిల్లా కర్కగూడెం, తాడ్వాయి మండల అటవీప్రాంతాల నుంచి భారీగా వరదనీరు ప్రాజెక్టులో చేరింది. మరో 6 అడుగులు చేరినట్లయితే ప్రాజెక్టు పూర్తి స్థాయిలో నిండుతుంది. ప్రస్తుతం ప్రాజెక్టు నీటితో ఆయకట్టు 7500ల ఎకరాలకు పంటనీరు సరిపోతుందని, దీంతో రైతులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

సూర్యగ్రహణ ప్రభావం మనకు లేదు

కాజీపేట: సోమవారం సంభవించనున్న సంపూర్ణ సూర్యగ్రహణ ప్రభావం మనకు వర్తించదని భద్రకాళి దేవస్థానం ఆస్థాన పండితులు ఐనవోలు అనంతమల్లయ్య శర్మ సిద్ధాంతి తెలిపారు. కాజీపేట శ్వేతార్క మూలగణపతి దేవాలయం ఆవరణలో ఆదివారం రాత్రి ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. సూర్యగ్రహణం మన దేశంలో ఎక్కడా కనిపించదన్నారు. దీంతో గ్రహణ నియమాలను ఎవరూ పాటించాల్సిన అవసరం లేదన్నారు. ఈ గ్రహణం అమెరికా, ఫసిఫిక్, అట్లాంటలో కనిపిస్తుందన్నారు.

ప్రణాళికతోనే లక్ష్యసాధన

- ప్రొఫెసర్ ఇర్ఫాన్ బేగం

కాజీపేట అర్బన్: విద్యార్థులు లక్ష్యాన్ని సాధించాలంటే దానికి తగినట్టుగా ప్రణాళికలు నిర్దేశించుకోవాలని ప్రసార్‌సాగర్ ఆర్గనైజర్ ప్రొఫెసర్ ఇర్ఫాన్ బేగం అన్నారు. హన్మకొండ హంటర్‌రోడ్డులోని రీజినల్ సైన్స్ సెంటర్ ఆవరణలో ప్రసార్ సాగర్ ఆధ్వర్యంలో గిరిజన సంక్షేమ వసతి గృహాల విద్యార్థులకు ఏర్పాటు చేసిన ఆరురోజుల సైన్స్ అండ్ టెక్నాలజీ అవగాహన సదస్సుకు ఆమె హాజరై మాట్లాడారు. కార్యక్రమంలో భాగంగా విద్యార్థులకు పలు అంశాలపై ఆమె అవగాహన కల్పించారు. రీజినల్ సైన్స్ సెంటర్ ప్రాజెక్ట్ అధికారి డాక్టర్ శ్రీనివాస్ మాట్లాడుతూ విద్యార్థులు ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగేందుకు ఈ సదస్సు ఉపయోగపడుతుందన్నారు. మోటివేటర్ మురళిధర్, జయముఖి ఇంజనీరింగ్ కళాశాల అసిస్టెట్ ప్రొఫెసర్ బి.నరేష్, ఎస్సార్ఆర్ డిగ్రీ కళాశాల భౌతిక శాస్త్ర అధ్యాపకులు మధుసుదన్‌రావు ఎలక్ట్రోమ్యాగ్నెటిజం, వ్యక్తిత్వ వికాసంపై అవగాహన కల్పించారు. రిసోర్స్ పర్సన్స్ సుందర్‌రెడ్డి, గోపాల్‌రెడ్డి సురేష్‌బాబు, మాధవి, వెంకటేశ్వర్లు, అశోక్, రాజయ్య, కరుణాకర్, కిషన్, పది జిల్లాల గిరిజన విద్యార్థులు పాల్గొన్నారు.

వేగవంతంగా 'కాళేశ్వరం' పనులు

- భూనిర్వాసితుల సమస్యలను మంత్రుల దృష్టికి తీసుకెళ్తా
- మేడిగడ్డ ప్రాజెక్టును ఆకస్మికంగా సందర్శించిన టీడబ్ల్యూఆర్‌డీసీ వి.ప్రకాష్

కాళేశ్వరం(మంథని):

రాష్ట్ర ప్రభుత్వం నిర్మిస్తున్న కాళేశ్వరం మేడిగడ్డ బ్యారేజీల్లో భాగంగా చేపట్టిన మేడిగడ్డ ప్రధాన పంప్‌హౌస్, అన్నారం బ్యారేజీ పనులు వేగంగా జరుగుతున్నాయని తెలంగాణ రాష్ట్ర జలవనరుల అభివృద్ధి సంస్థ చైర్మన్ వి.ప్రకాష్ అన్నారు. ఆదివారం జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహదేవపూర్ మండలం కాళేశ్వరంలోని శ్రీకాళేశ్వర ముక్తీశ్వరున్ని దర్శించుకొని అనంతరం ప్రాజెక్టులను అకస్మికంగా సందర్శించారు. ముందుగా మేడిగడ్డ పంప్‌హౌస్ క్యాంపు కార్యాలయంలో పీఓ వినోద్‌తో పంప్ హౌస్‌కు సంబంధించిన విషయాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం అక్కడి నుంచి అన్నారంలో నిర్మిస్తున్న బ్యారేజీని సందర్శించారు. అక్కడ పనులు వర్షంలో సైతం చకచకా నడుస్తుండడంతో ఇంజనీరింగ్ అధికారులను, అఫ్కాన్ కంపెనీ వారిని అభినందించారు. స్థానిక సర్పంచ్ పానెం రాజబాబు భూసేకరణలో సమస్యలున్నట్లు ఆయన దృష్టికి తీసుకెళ్లారు. 30 ఏళ్లుగా సుమారు 55 మంది రైతులు 60 ఎకరాల్లో పంటలు సాగు చేస్తున్నారు. బ్యారేజీ నిర్మాణంలో ఆ భూములు పోతుండగా ఫారెస్టు అధికారులు ఆ రైతులకు నష్టపరిహారం రాకుండా తమ రిజర్వ్ ఫారెస్టు భూములని అడ్డుకున్నారని ఆయన దృష్టికి తీసుకెళ్లారు. ఈ విషయంలో ఆయన స్పందించి ఇరిగేషన్ మంత్రి హరీష్‌రావుతో అక్కడి నుంచి ఫోన్‌లో మాట్లాడగా ఆయన త్వరలో ఈ సమస్యను పరిష్కారం చేస్తామని మంత్రి తెలిపినట్లు చెప్పారు. అనంతరం ప్రకాశ్‌రావు మాట్లాడుతూ ఈ విషయంలో అటవీశాఖ మంత్రి, ఎమ్మెల్యే పుట్ట మధు, ఈఎన్‌సీ మురళీధర్‌రావులతో చర్చించి రైతులకు న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు. అకస్మికంగా వచ్చినా పూర్తి స్థాయిలో పనులు జరుగుతుండడంతో చాలా సంతోషంగా ఉందన్నారు. కాళేశ్వరం దేవస్థానం మాజీ ధర్మకర్త అడుప సమ్మయ్య, ఈఈ మల్లికార్జున్ ప్రసాద్, డీఈఈలు యాదగిరి, సతీష్, హెచ్‌ఆర్ మేనేజర్ భార్గవ్ ఉన్నారు.



అన్నారం బ్యారేజీ పనులను పరిశీస్తున్న వి.ప్రకాష్

కాళేశ్వరాన్ని దర్శించుకున్న ప్రకాష్

మహదేవపూర్ మండలం కాళేశ్వరంలోని పవిత్ర పుణ్యక్షేత్రమైన కాళేశ్వర ముక్తీశ్వరుడిని రాష్ట్ర జలవనరుల అభివృద్ధి సంస్థ చైర్మన్ వి.ప్రకాష్ కుటుంబ సమేతంగా దర్శించుకున్నారు. శ్రావణమాసం సందర్భంగా ఆదివారం ఉదయం ఆయన ఆలయ రాజగోపురం వద్దకు రాగా ఆలయ మర్యాదలతో వేదపండితులు స్వాగతం పలికారు. గర్భగుడిలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. శుభానందదేవి ఆలయంలో ఈఓ బుర్రి శ్రీనివాస్‌గౌడ్ చైర్మన్‌ను స్వామి వారి శేషవస్త్రాలతో సన్మానించారు. అనంతరం స్థానికులతో కాళేశ్వరం(మేడిగడ్డ) మాజీ ధర్మకర్త అడుప సమ్మయ్య ఉన్నారు.

చిన్నతరహా పరిశ్రమను కాపాడుకుందాం



సమావేశంలో అభివాదం చేస్తున్న గ్రానైట్ యజమానులు

- రాష్ట్ర క్వారీస్ అసోసియేషన్ అధ్యక్షుడు వద్దిరాజు రవిచంద్ర
- సెప్టెంబర్ 1 నుంచి సామూహిక బంద్
- జీఎస్‌టీ కౌన్సిల్ ఎదుట ధర్నాకు సిద్ధం

కాజీపేట అర్బన్: జీఎస్టీ బారి నుంచి చిన్నతరహా గ్రానైట్ పరిశ్రమను కాపాడుకుందామని రాష్ట్ర క్వారీస్ అసోసియేషన్ అధ్యక్షుడు వద్దిరాజు రవిచంద్ర తెలిపారు. హన్మకొండ హంటర్‌రోడ్డులోని అభిరాం గార్డెన్స్‌లో ఆదివారం తెలంగాణ రాష్ట్ర చిన్నతరహా గ్రానైట్ ఆసోసియేషన్ ఆధ్వర్యంలో జిల్లా అధ్యక్షుడు చక్రధర్‌రెడ్డి అధ్యక్షతన రాష్ట్రస్థాయి సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం గ్రానైట్ పరిశ్రమను విలాసవంతమైన పరిశ్రమగా పరిగణించి ఇతర రాష్ట్రాలకు సరఫరా చేసే 2 శాతం సీఎస్టీని ఏకంగా జీఎస్టీలో 28 శాతానికి చేర్చడం దారుణమన్నారు. సింగరేణి అనంతరం అత్యధికంగా ఉపాధిన అందిస్తున్న గ్రానైట్ పరిశ్రమ అని తెలిపారు. 28 శాతం జీఎస్టీని 5 శాతానికి నిర్ణయించాలని సీఎం కేసీఆర్, కేంద్ర ఆర్థికశాఖ మంత్రి అరుణ్‌జైట్లీకి అనేకమార్లు విన్నవించినా ప్రభుత్వ వైఖరిలో మార్పు రాకపోవడం బాధాకరమన్నారు. కేంద్రప్రభుత్వం మొండి వైఖరికి నిరసనగా సెప్టెంబర్ 1 నుంచి గ్రానైట్ పరిశ్రమలను సామూహికంగా బంద్ పాటించి, పాదయాత్రలకు శ్రీకారం చుట్టాలని పిలుపునిచ్చారు. 9న హైదరాబాద్‌లో నిర్వహించే జీఎస్టీ కౌన్సిల్ ఎదుట 5వేల మందితో ధర్నాకు సిద్ధం కావాలని సూచించారు. ప్రాంతాల వారీగా కేంద్రం దిగివచ్చే వరకు ఆమరణ దీక్షలు చేపట్టాలని ఆదివారం నిర్వహించిన సమావేశంలో నిర్ణయం తీసుకున్నారు. కార్యక్రమంలో అసోసియేషన్ గౌరవ అధ్యక్షుడు వై.శ్రీనివాస్, జనరల్ సెక్రటరీ పి.శంకర్, అజయ్‌కుమార్, కోశాధికారి యుగేందర్, వేముల రవికుమార్, చక్రధర్‌రెడ్డి, ప్రదీప్, ప్రభాకర్, వెంకటరమణ, రాష్ట్రవ్యాప్త గ్రానైట్ పరిశ్రమల యాజమానులు పాల్గొన్నారు.

శ్రీలంక టీ-20కి రాకేష్ ఎంపిక

కురవి(డోర్నకల్):

శ్రీలంకలోని కొలంబోలో ఈనెల 23 నుంచి సెప్టెంబర్ 5 వరకు జరగబోయే వెల్లస్సా చాంపియన్ లీగ్ టీ20 క్రికెట్ టోర్నమెంట్‌లో కురవి మండలంలోని చింతపల్లికి చెందిన జెర్రిపోతుల రాకేష్ ఎంపికైనట్లు అతని తండ్రి అంతర్జాతీయ కబడ్డీ క్రీడాకారుడు జెర్రిపోతుల రంగన్నగౌడ్ ఆదివారం తెలిపాడు. ఈ మేరకు సోమవారం ఉదయం 8.30 గంటలకు రాజీవ్ గాంధీ అంతర్జాతీ యవిమానాశ్రయం శంషాబాద్ నుంచి కొలంబోకు వెళ్లడం జరుగుతుం దని పేర్కొన్నారు. హైదరాబాద్‌లో రాకేష్ శిక్షణ పొందినట్లు వివరించాడు. రాకేష్‌ను గ్రామస్తులు అభినందించారు.



రాకేష్

కేసీఆర్ సేవలకు గుర్తింపుగా అవార్డు

టీఆర్‌ఎస్ ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు రవీందర్‌రావు



మాట్లాడుతున్న తక్కళ్లపల్లి రవీందర్‌రావు

హన్మకొండ: వ్యవసాయ రంగానికి సీఎం కేసీఆర్ చేసిన సేవలకు గుర్తింపుగా అగ్రికల్చర్ లీడర్‌షిప్ అవార్డు వచ్చిందని టీఆర్‌ఎస్ ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు తక్కళ్లపల్లి రవీందర్‌రావు అన్నారు. ఆదివారం హన్మకొండ రాంనగర్‌లోని టీఆర్‌ఎస్ జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కేసీఆర్ సీఎంగా బాధ్యతలు చేపట్టిన ఆరు నెలల్లోనే విద్యుత్ సమస్యకు పరిష్కారం చూపారన్నారు. రాష్ట్రంలోని ప్రతి ఎకరాకు సాగునీటిని అందించేందుకు ప్రాజెక్టుల నిర్మాణం చేపట్టారన్నారు. సహకార సంఘాల ఎరువులు సరఫరా చేస్తూ రైతులకు ఎరువుల సమస్యలు లేకుండా చేశారన్నారు. స్వామినాథన్ కమిటీ అన్ని విధాలుగా, అన్ని కోణాల్లో అలోచించి నిర్ణయం తీసుకుందన్నారు. అగ్రికల్చర్ లీడర్‌షిప్ అవార్డుకు ఎంపికైన సీఎం కేసీఆర్‌కు వరంగల్ మార్కెట్ కమిటీ చైర్మన్ ధర్మరాజు, జనగామ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ ఎడవెల్లి కృష్ణారెడ్డి అభినందనలు తెలిపారు. టీఆర్‌ఎస్ నాయకులు కమరున్నీసాబేగం, ఎల్లావుల లలితాయాదవ్, చేవెల్లి సంపత్, చిర్ర రాజు, దాడి మల్లయ్య, వీ.ఎస్.యాకూబ్‌రెడ్డి, సదానందం, శ్రీజానాయక్, పద్మ తదితరులు పాల్గొన్నారు.

చేనేత కార్మిక కుటుంబాలను ఆదుకోవాలి

- టెక్స్‌టైల్స్ పార్కులో పెట్టుపెడులు పెట్టాలి
- 'నాపా' వార్షికోత్సవంలో వన్నాల శ్రీరాములు



నాపా వార్షికోత్సవంలో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే వన్నాల శ్రీరాములు

హన్మకొండ/వరంగల్: ఆకలి చావులకు గురైన చేనేత కార్మి కుల కుటుంబాలను ఆర్థి కంగా ఆదుకోవడానికి ప్రత్యేకంగా సంక్షేమ నిధిని ఏర్పాటు చేయాలని మాజీ ఎమ్మెల్యే వన్నాల శ్రీరాములు కోరారు. నార్త్ అమెరికన్ పద్మశాలి అసోసియేషన్ (నాపా) నాలుగో వార్షికోత్సవం శని వారం రాత్రి అమెరికా న్యూజెర్సీలోని రాయల్ ఆల్‌బెర్ట్ ప్యాలెస్‌లో జరిగింది. నాపా అధ్యక్షుడు సామల బాబూరావు అధ్యక్షతన జరిగిన ఈ వార్షికోత్సవంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న వన్నాల శ్రీరాములు మా ట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం రూ.మూడు వేల కోట్ల వ్యయంతో వరంగల్‌లో నిర్మించతలపెట్టిన టెక్స్‌టైల్స్ పార్కులో పద్మశాలి ఎన్నారైలు పెట్టుబడులు పెట్టాలని కోరారు. పోటీ ప్రపంచంలో పద్మశాలి విద్యార్థులు రాణించడానికి నాపా సభ్యులు సహకరించాలని సూచించారు. అనంతరం జరిగిన సాంస్కృతిక కా ర్యక్రమాలు అందరిని అలరించాయి. గ్రంథాలయ పరిషత్ మాజీ అధ్యక్షుడు జెల్ల మార్కండేయ, జిల్లా బాలాజీ, బుదాటి అజయ్, కర్నాటి అంజన్, మెతుకు అజయ్, జెంట్యాల రమేష్, శరత్, హరికిషన్, ప్రదీప్, హనుమంతరావు, డల్లాస్, న్యూయార్క్, న్యూ జెర్సీ, బోస్టన్ ప్రాంతాల పద్మశాలీలు పాల్గొన్నారు.

మెస్ బకాయిలు రూ.5.30 కోట్లు

- కేయూలో పెద్ద మొత్తంలో పేరుకుపోతున్న బిల్లులు
- 60 శాతం బకాయిలు చెల్లిస్తేనే మెస్‌కార్డుల రెన్యూవల్
- ఈ ఏడాది నుంచి సెల్ఫ్‌ఫైనాన్స్ కోర్సుల విద్యార్థులకు హాస్టల్ వసతి

కేయూ క్యాంపస్:

కాకతీయ యూనివర్సిటీలో ఏటా మెస్ బకాయిలు పెద్ద మొత్తంలో పేరుకుపోతున్నాయి. క్యాంపస్‌లోని హాస్టళ్లలో ఇప్పటివరకు రూ.5కోట్ల 30లక్షల వరకు విద్యార్థుల మెస్ బకాయిలు ఉన్నాయి. విద్యార్థులు కోర్సు పూర్తయ్యాక వారికి వచ్చే స్కాలర్‌షిప్‌లు పోను మిగితా మెస్‌బకాయిలు చెల్లించాలి.. కానీ చాలా మంది విద్యార్థులు సక్రమంగా చెల్లించడం లేదు. వివిధ సర్టిఫికెట్లు అవసరమైనపుడు యూనివర్సిటీలో మెస్ బకాయిలు చెల్లించి నోడ్యూస్ సర్టిఫికెట్ సమర్పిస్తేనే మిగతా ధ్రువీకరణ పత్రాలు ఇస్తారు. ఈ విధంగా సర్టిఫికెట్లు అవసరమైనవారు మాత్రమే మెస్ బకాయిలు చెల్లిస్తున్నారు. మరికొందరు బకాయిలు చెల్లించకుండానే అక్రమ మార్గంలో సర్టిఫికెట్లు తీసుకెళ్తున్న సందర్భాలూ ఉన్నాయి. ఈ నేపథ్యంలో కొన్నేళ్లుగా మెస్‌బకాయిలు భారీగా పేరుకుపోవడంతో మెస్‌ల నిర్వహణ కష్టతరమవుతోంది. గత విద్యాసంవత్సరంలో హాస్టళ్లలో ఉన్న విద్యార్థులు..వారికి వచ్చే స్కాలర్‌షిప్‌లు పోను మిగతా బకాయిల్లో 60 శాతం చెల్లిస్తేనే ప్రస్తుత విద్యాసంవత్సరంలో మెస్‌కార్డులు రెన్యూవల్ చేస్తున్నారు. పీజీ కోర్సుల ఫైనల్ ఇయర్ విద్యార్థులకు గత కొద్దిరోజులుగా మెస్‌కార్డులు రెన్యూవల్ చేస్తున్నారు. కేయూలో అన్ని హాస్టళ్లు కలిపి సుమారు 1,100 మంది విద్యార్థులు మెస్‌కార్డులు రెన్యూవల్ తీసుకున్నారు. కేయూలో జూన్ 26 నుంచే హాస్టళ్ల ప్రారంభమైనప్పటికీ మెస్‌లను ఆలస్యంగా ఆగస్టు 1 నుంచి ప్రారంభించారు. గతేడాది మెస్ బకాయిల్లో 60శాతం చెల్లిస్తున్న విద్యార్థులకు హాస్టల్ వసతి పాటు మెస్ కార్డులను అందజేస్తున్నారు. ఈనెల 8 వరకు ఉమెన్స్ హాస్టల్, పోతన, ఇంజనీరింగ్, జగ్జీవన్‌రాం, అంబేద్కర్, విద్యారణ్య, ఫార్మసీ, జీడీ–1, జీడీ– 2, జీడీ–3, కలిపి మొత్తం హాస్టళ్లలో 1,100 మంది మెస్‌కార్డులను రెన్యూవల్ చేసుకున్నారు. ఈ సంఖ్య ఇంకా పెరిగే అవకాశాలు ఉన్నాయి. మరోవైపు పీజీ ఫస్టియర్ అడ్మిషన్ల ప్రక్రియలో భాగంగా మొదటి జాబితాను వెలడించారు. ఈనెల 22 వరకు ప్రవేశాలకు అవకాశం ఉంది. ఫస్టియర్‌లో చేరిన విద్యార్థులకు కూడా త్వరలోనే హాస్టల్, మెస్ సౌకర్యం కల్పిస్తారు.



కేయూలో అందుబాటులోకి వచ్చిన ఉమెన్స్ హాస్టల్ భవనం

సమస్యల వలయంలో వసతి గృహాలు..

కాగా హాస్టళ్లలోనూ అనేక సమస్యలున్నాయి. ఒక్కో గదిలో పరిమితికి మించి విద్యార్థులు ఉంటున్నారు. ఈ విద్యాసంవత్సరంలో ఇక స్కాలర్‌షిప్‌లు ఒక్కో విద్యార్థికి నెలకు రూ.1,500 చొప్పున రానున్నాయి. తెలంగాణ ప్రభుత్వం ఓయూ విద్యార్థులకు గతంలో రూ.7కోట్ల వరకు మెస్‌బకాయిలు రద్దు చేసింది. ఇదే మాదిరిగా కేయూలోనూ రద్దు విద్యార్థులు డిమాండ్ చేస్తున్నారు. కేయూలో కొన్నాళ్ల క్రితం సాంఘిక సంక్షేమ శాఖ అధికారులు ఓ హాస్టల్ భవనాన్ని నిర్మించారు. కాగా పలు కారణాలతో దానిని ఉపయోగించలేదు. బయటి విద్యార్థులకు కేటాయించేందుకు యూనివర్సిటీ అధికారులు ఒప్పుకోలేదు. ఈవిషయాన్ని జిల్లా ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లారు. ఈ క్రమంలో కేయూ అధికారుల విజ్ఞప్తి మేరకు ఇటీవల ఆ భవనాన్ని యూనివర్సిటీకి అప్పగించారు. దీంతో ఈ హాస్టల్‌లో ఫైనల్‌ఇయర్ విద్యార్థినులకు వసతి కల్పిస్తున్నారు.

సెల్ఫ్‌ఫైనాన్స్ కోర్సుల విద్యార్థులకు హాస్టల్ వసతి

కేయూలో పీజీ రెగ్యులర్ కోర్సుల విద్యార్థులతో పాటు సెల్ఫ్‌ఫైనాన్స్ కోర్సుల విద్యార్థులకు కూడా హాస్టల్ వసతి కల్పించారు. కొన్నేళ్లుగా సెల్ఫ్ ఫైనాన్స్ కోర్సుల విద్యార్థులు చేస్తున్న ఆందోళనలతో అధికారులు దిగివచ్చారు. ఈనెల 8, 9, 10 తేదీల్లో పీజీ ఫైనల్ ఇయర్ విద్యార్థులకు హాస్టల్ వసతి, మెస్‌కార్డులు ఇచ్చారు. ఎస్‌డీఎల్‌సీఈలోని సెల్ఫ్‌ఫైనాన్స్ కోర్సులైన ఎంబీఏ, ఎంసీఏ, ఇంజనీరింగ్ కళాశాలలోని ఎంబీఏ, కాంపస్‌లోని జెండర్ స్టడీస్, ఎమ్మెస్సీ సైకాలజీ కోర్సుల విద్యార్థులకు గణపతిదేవ –1, విద్యార్థునులకు ఉమెన్స్ హాస్టల్‌లో కేటాయించారు. మిగతా సెల్ఫ్‌ఫైనాన్స్ కోర్సుల విద్యార్థులకూ వసతి కల్పించాల్సి ఉంది.

కాజీపేట ఇంటిగ్రేటెడ్ హాస్టల్ తనిఖీ

కాజీపేట: కాజీపేట ఇంటిగ్రేటెడ్ హాస్టల్‌ను ఆదివారం బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు ఎమ్మెల్యే ఆర్.కృష్ణయ్య ఆకస్మికంగా తనిఖీ చేశారు. సంఘం గ్రేటర్ అధ్యక్షుడు మేకల కేదారియాదవ్‌తో కలిసి హాస్టల్‌ను సందర్శించి విద్యార్థులు, వార్డెన్‌తో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా కృష్ణయ్య మాట్లాడుతూ విశాలమైన స్థలంలో 280మందితో ఉన్న హాస్టల్‌లో విద్యార్థులకు మంచాలు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో కోలా జనార్దన్, బోనగాని యాదగిరి, బండారి రవీందర్, మోడెం సురేందర్, శ్యాం, రాపర్తి సురేష్, బక్క యాదగిరి, శ్యాం, సాయికృష్ణ, కర్ణాకర్, ధనుంజయ్ తదితరులు పాల్గొన్నారు.

ముగిసిన జూనియర్ సివిల్ జడ్జి పోస్టుల రాత పరీక్ష

- 461 మంది అభ్యర్థుల హాజరు

కేయూ క్యాంపస్: జూనియర్ సివిల్‌జడ్జి పోస్టుల నియామకాల కోసం ఆదివారం హన్మకొండలోని ఆర్ట్స్ కళాశాలలో నిర్వహించిన రాతపరీక్ష ప్రశాంతంగా ముగిసింది. ఉదయం 10గంటల నుంచి మధ్యాహ్నం12 గంట వరకు పరీక్ష జరగగా, అభ్యర్థులు ముందుగానే పరీక్ష కేంద్రానికి చేరుకున్నారు. వరంగల్, ఖమ్మం, కరీంనగర్, నిజామాబాద్, ఆదిలాబాద్ జిల్లాల నుంచి సుమారు 567మంది అభ్యర్థులు పరీక్ష రాయాల్సి ఉండగా, 461 మంది హాజరయ్యారు. హైకోర్టు జడ్జి రామచందర్‌రావు, హైకోర్టు రిజిస్ట్రార్ (విజిలెన్స్) దుర్గాప్రసాద్, వరంగల్ జిల్లా జడ్జి తిరుమలాదేవి పర్యవేక్షణలో రాతపరీక్ష జరిగింది.



పరీక్ష రాసేందుకు వచ్చిన అభ్యర్థులు

రిజర్వేషన్లు అమలైతేనే నిజమైన స్వాతంత్ర్యం



అంబేద్కర్ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న ఆర్.కృష్ణయ్య తదితరులు

- వెనుకబడిన వర్గాల సమస్యలపై 45 ఏళ్లుగా పోరాటం
- బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు ఆర్. కృష్ణయ్య

హన్మకొండ: చట్ట సభల్లో బీసీ రిజర్వేషన్లు అమలయితేనే వెనుకబడిన తరగతుల ప్రజలకు నిజమైన స్వాతంత్ర్యం వచ్చినట్లని బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు ఆర్.కృష్ణయ్య అన్నారు. ఆదివారం హన్మకొండలోని ఎల్‌ఐసీ వరంగల్ డివిజన్ కార్యాలయంలో ఎల్‌ఐసీ ఓబీసీ ఉద్యోగుల సంక్షేమ సంఘం ఉమ్మడి వరంగల్, ఖమ్మం జిల్లాల సర్వసభ్య సమావేశం జరిగింది. అంతకుముందు ఎల్‌ఐసీ కార్యాలయం ఆవరణలోని అంబేద్కర్ విగ్రహానికి కృష్ణయ్య పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం ఎల్‌ఐసీ డివిజన్ కార్యాలయంలోని సమావేశం మందిరంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. పోరాటాల ఫలితంగానే హక్కులు సాధించుకోగలుగుతున్నామని అన్నారు. ఈ క్రమంలోనే స్థానిక సంస్థల్లో బీసీలకు రిజర్వేషన్లు, హాస్టళ్లు, గురుకుల పాఠశాలలు, స్కాలర్‌షిప్‌లు, ఫీజు రీయింబర్స్‌మెంట్, ఫీజుల రద్దు వంటి వాటిని సాధించుకున్నామని వివరించారు. బీసీల సమస్యల పరి ష్కారానికి 45 ఏళ్లుగా పోరాటం చేస్తున్నానని వివరించారు. బీసీలకు చట్టసభల్లో రిజర్వేషన్ల కోసం తెలంగాణ ఉద్యమ స్ఫూర్తితో పోరాడాలని పిలుపునిచ్చారు. బీసీలకు పదోన్నతుల్లో రిజర్వేషన్ల అమలు కోసం రాజ్యాంగ సవరణ చేయాలని ప్రధాని మంత్రి నరేంద్ర మోదీని కలిసి కోరానని తెలిపారు. క్రీమిలేయర్ అంశాన్ని ప్రధాని దృష్టికి తీసుకెళ్లగా ఈ అంశంపై నిపుణుల కమిటీ వేసి అభిప్రాయాలు తీసుకుంటా నని హామీ ఇచ్చినట్లు పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు కాగానే సీఎం కేసీఆర్ క్రిమిలేయర్‌ను అమలు చేస్తున్నారన్నారు. ఎల్‌ఐసీ ఉద్యోగులకు అండగా ఉంటానన్నారు. ఎల్‌ఐసీ ఓబీసీ ఉద్యోగుల సంక్షే మ సంఘం జాతీయ అధ్యక్షుడు కమలాకర్ మాట్లాడుతూ ఎల్‌ఐసీ ఉద్యోగుల పట్ల ప్రభుత్వం, యాజమాన్యం చిన్నచూపు చూస్తోందన్నారు. ఓబీసీ ఉద్యోగుల సమస్యలను పట్టించుకోవడం లేదన్నారు. ఎల్‌ఐసీ వరంగల్ డివిజన్ మార్కెటింగ్ మేనేజర్ రవికుమార్ మాట్లాడుతూ ఎల్‌ఐసీ ఉద్యోగులు టార్గెట్ మించి వ్యా పారం చేస్తున్నారని అభినందించారు. సమావేశంలో ఎల్‌ఐసీ ఓబీసీ సంక్షేమ సంఘం వరంగల్ డివిజన్ ప్రధాన కార్యదర్శి సోమేశ్వరయ్య, నాయకులు అజయ్‌కుమార్, స్వామినాథన్, అశోక్,కిషన్, విశ్వనాథం, బీసీ సంక్షేమ సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి కోల జనార్దన్ పాల్గొన్నారు.

సామాజిక సేవలో భాగస్వాములు కావాలి



మాట్లాడుతున్న సత్యనారాయణరెడ్డి

కేయూ క్యాంపస్: సామాజిక సేవలో ఎన్‌ఎస్‌ఎస్ వలంటీర్లు భాగస్వాములు కావాలని జాతీయ సేవాపథకం తెలంగాణ రాష్ట్ర లైజన్ ఆఫీసర్ ఎం.సత్యనారాయణరెడ్డి పిలుపునిచ్చారు. కేయూలో కొనసాగుతున్న ఎన్‌ఎస్‌ఎస్ మోగా క్యాంపులో వలంటీర్లనుద్దేశించి ఆయన మాట్లాడారు. ఎన్‌ఎస్‌ఎస్ రీజినల్ డైరెక్టర్ గోకుల్‌కృష్ణన్, కేయూ ఎన్‌ఎస్‌ఎస్ కోఆర్డినేటర్ జ్యోతి, ప్రోగ్రాం ఆఫీ సర్లు శంకరయ్య, ఆర్.ప్రవీణ్‌కుమార్, కొడిమ్యాల శ్రీనివాస్, రజన్‌కుమార్, సత్యనారాయణ, మంజుల, అరుణ, సరస్వతి, యోగా గురువు లక్ష్మీనారాయణ, సీనియర్ వలంటీర్లు రాజ్‌కుమార్, రాజు, చింటూ, దిలీప్ వివిధ జిల్లాల నుంచి విద్యార్థులు పాల్గొన్నారు. కేయూలోని వివిధ విభాగా ల్లో ఆదివారం ఎన్‌ఎస్‌ఎస్ వలంటీర్లు స్వచ్ఛభారత్ కార్యక్రమాన్ని నిర్వహించా రు.

కేయూ అభివృద్ధికి సహకరిస్తాం

- ఉప్పల్ మునిసిపాల్టీ డిప్యూటీ కమిషనర్ యాదగిరిరావు

కేయూ క్యాంపస్: కాకతీయ యూనివర్సిటీ అభివృద్ధికి సహకారం అందిస్తామని కేయూ గణిత విభాగం పూర్వవిద్యార్థి హైదరాబాద్ ఉప్పల్ మునిసిపాలిటీ డిప్యూటీ కమిషనర్ డాక్టర్ ఎన్.యాదగిరిరావు అన్నారు. ఆదివారం కేయూలో ఆదివారం జరిగిన గణిత విభాగం పూర్వ విద్యార్థుల సమావేశంలో యాదగిరిరావు మాట్లాడారు. అనంతరం కేయూ గణిత విభాగం పూర్వవిద్యార్థుల సంఘాన్ని ఏర్పాటు చేశారు. అధ్యక్షుడిగా గణిత విభాగం అధిపతి ప్రొఫెసర్ శ్రీనివాస్, సహ అధ్యక్షుడిగా డాక్టర్ యాదగిరిరావు, ప్రధాన కార్యదర్శిగా తిరుమలాదేవి, జాయింట్ సెక్రటరీగా స్వప్న, కోశాధికారిగా ఉమామహేశ్వరి ఎన్నికయ్యారు. ప్రొఫెసర్ మల్లారెడ్డి, రాజ్‌కుమార్, సోమయ్య, విజయకుమార్, భాస్కర్, అశోక్, స్రవంతి, శ్రుతి, రజిత పాల్గొన్నారు.

విద్య, వైద్యంతోనే సమ సమాజ స్థాపన

కాజీపేట అర్బన్: దేశంలోని ప్రతిఒక్కరూ విద్య, వైద్యం పొందినప్పుడే సమ సమాజ నిర్మాణం సాధ్యమవుతుందని కేయూ రిటైర్డ్ ప్రొఫెసర్ రామానుజరావు అన్నారు. హన్మకొండ హంటర్‌రోడ్డులోని మాజీ మంత్రి టి.పురుషోత్తమరావు నివాసంలో తెలంగాణ జనవేదిక కన్వీనర్ తక్కెళ్లపల్లి రాము అధ్యక్షతన 'సమకాలీన సమాజం–పౌర ఆకాంక్షలు వాస్తవికత' అనే అంశంపై సదస్సు జరిగింది. ముఖ్య అతిథిగా రామానుజరావు హాజరై మాట్లాడారు. మారుతున్న కాలానికి అనుగుణంగా రాజకీయాలు మారాలన్నారు. డాక్టర్ లక్ష్మీప్రసాద్, ఆకుతోట శ్రీనివాస్, డాక్టర్ కొట్టె భాస్కర్, అశోక్‌బాబు, సాంబయ్య, నాగభూషణం, సురేష్ పాల్గొన్నారు.

వెండి తెర



భూపాలపల్లి:
ఊర్వశి థియేటర్ – జయ జనకీ నాయక
ఆనంద్ థియేటర్ – నేనే రాజు నేనే మంత్రి

గణపురం:
శ్రీనివాస – జయ జానకీ నాయక

చెల్పూరు:
అన్నపూర్ణ – జయ జానకీ నాయక

దేవాలయాల ఆవరణల్లో మొక్కలు నాటాలి

చిట్యాల: గ్రామాల్లోని దేవాలయాల ఆవరణల్లో భక్తులకు నీడ నిచ్చేందుకు మొక్కలు నాటాలని సీఐ గంద్రతి మోహన్ అన్నారు. మండలంలోని ఒడితల గ్రామంలోని శివాలయం, శ్రీవేణుగోపాలస్వామి ఆలయంలో ఆదివారం పోలీసుల ఆధ్వర్యంలో 100 మొక్కలు నాటారు. కార్యక్రమంలో సెకండ్ ఎస్సై స్వామి, గ్రామ సర్పంచ్ పట్టెం సరోజన, ఎంపీటీసీ సభ్యురాలు రాసూరి ప్రమీల, నాయకులు మొగిలి, శంకరయ్య, శ్రీనివాస్, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

'శంఖారావానికి' తరలిన ఉద్యోగులు

రేగొండ: సీపీఎస్‌ను రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ హైదరాబాద్‌లో ఆదివారం జరిగిన శంఖారావానికి మండలం నుంచి ఉపాధ్యాయులు, ఇతర ఉద్యోగులు తరలివెళ్లారు. ఈ సందర్భంగా సీపీఎస్ జిల్లా ఉపాధ్యక్షుడు సుదల సాంబమూర్తి మాట్లాడారు. సీపీఎస్‌తో రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగుల జీవితాలను దుర్భరం చేయాలని యోచిస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. పాత పింఛన్ విధానంతోనే రాష్ట్ర ఉద్యోగులకు న్యాయం జరుగుతుందని తెలిపారు. కార్యక్రమంలో సీపీఎస్ మండల అధ్యక్షుడు కిరణ్‌కుమార్, అనిల్‌కుమార్, నాగరాజు, భద్రయ్య పాల్గొన్నారు.

ప్రభుత్వం రైతుల ఆగ్రహానికి గురికాక తప్పదు

రేగొండ: ఎన్నికల సమయంలో టీఆర్ఎస్ ప్రభుత్వం రైతుల రుణాలను మాఫీ చేస్తామని చెప్పి మరింత అప్పుల ఊబిలోకి రైతులను నెట్టిందని, ప్రభుత్వం రైతుల ఆగ్రహానికి గురికాక తప్పదని టీడీపీ మండల అధ్యక్షుడు గుటోజు కిష్టయ్య అన్నారు. మండల కేంద్రంలో ఆయన ఆదివారం విలేకరులతో మాట్లాడారు. టీడీపీ జిల్లా అధ్యక్షుడు గండ్ర సత్యనారాయణరావు రైతులు, ప్రజా సమస్యలపై చేస్తున్న పాదయాత్రలో ప్రజల ఆదరణ చూసి ఓర్వలేక విమర్శలు చేయడం సరికాదు అన్నారు. నడిపెల్లి రామారావు, తెలుగు యువత రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అల్లం శ్రీనివాస్, మండల ప్రధాన కార్యదర్శి ఎడ్ల మల్లారెడ్డి, గైకోటి రవి, ముడుతనపెల్లి శంకరయ్య, శ్రీను, మాజీ సర్పంచ్ రాంబాబు, మండల కేంద్ర గ్రామ కమిటీ అధ్యక్షుడు రోంటాల సదానందం, మేకల భిక్షపతి తదితరులు పాల్గొన్నారు.

శిథిలావస్థలో బస్టాండ్..



గణపురం: బస్వరాజుపల్లి గ్రామంలో సింగరేణి ఆధ్వర్యంలో నిర్మించిన బస్‌షెల్టర్ నిర్మించి సంవత్సరం గడవక ముందే శిథిలావస్థకు చేరుకుంది. బస్టాండ్ గోడలు పగుళ్లు తేలాయి. ప్రయాణికులు కూర్చోవడానికి కూడా వీలు లేకుండా గుంతలు పడి, అధ్వానంగా మారింది.

ఘనంగా రాజీవ్‌గాంధీ జయంతి

భూపాలపల్లి అర్బన్: భారత మాజీ ప్రధాని, స్వర్గీయ రాజీవ్‌గాంధీ 73వ జయంతిని కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించారు. పట్టణంలోని రాజీవ్‌గాంధీ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. బ్లాక్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గడ్డం కుమార్‌రెడ్డి, ఉమ్మడి వరంగల్ జిల్లా ప్రధానకార్యదర్శి కటకం జనార్దన్ నాయకులు చల్లూరి సమ్మయ్య, గండ్ర హరీష్‌రెడ్డి, పూలమ్మ, దేవన్, జమ్ములాల్, మల్లేష్‌గౌడ్, తిరుపతమ్మ, పాల్గొన్నారు.

చిట్యాల: కాంగ్రెస్ మండల అధ్యక్షుడు గొర్రె సాగర్ కేక్‌కట్ చేశారు. స్వీట్లు, పండ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో జిల్లా, మండల నాయకులు రవీందర్‌గౌడ్, స్వామి, సదానందం, అప్పారావు, దామెర రాజు, కోటగిరి సతీష్, రాజు, నాగరాజు, తదితరులున్నారు.

టేకుమట్ల: రెడ్డి మల్లారెడ్డి ఆధ్వర్యంలో జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథిగా మండల వైస్ ఎంపీపీ సట్ల కొంరయ్య హాజరయ్యారు. కార్యక్రమంలో కుందనపెల్లి సర్పంచ్ సుంకరి ప్రసన్నరాణి శ్రీనివాసరావు, ఎంపీటీసీ భీంపెల్లి సంధ్యారామస్వామి, మండల ఉపాధ్యక్షుడు బాపురావు, మండల నాయకులు లక్ష్మణ్, మ్యాకల తిరుపతి, అన్వర్, నర్సయ్యా, మానుపాటి సదయ్యా, యూత్‌టౌన్ అధ్యక్షుడు వెంకటేష్ ఉన్నారు.

మొగుళ్లపల్లి: మండల కేంద్రంలోని బస్టాండ్ ఆవరణలో ఆదివారం రాజీవ్‌గాంధీ జయంతిని కాంగ్రెస్ పార్టీ మండల శాఖ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. పీఏసీఎస్ చైర్మన్ నరహరి బక్కిరెడ్డి మాట్లాడారు. కార్యక్రమంలో జోరుక సదయ్య, గోపాల్‌రావు, సమ్మిరెడ్డి, తిరుపతి, రవి, విప్లవరెడ్డి, నర్సింహారెడ్డి, రమేష్, సాగర్, శ్రీధర్, తిరుపతి, పాల్గొన్నారు.

రేగొండ: కాంగ్రెస్ మండల అధ్యక్షుడు హింగె మహేందర్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపీటీసీ పట్టెం శంకర్, మండల ఉపాధ్యక్షుడు కొలెపాక భిక్షపతి, మదాటి కరుణాకర్‌రెడ్డి, ఎండీ అజ్మీర్ పాషా, సామల పాపిరెడ్డి, ప్రసంగి, వెంకట్రాజం తదితరులు పాల్గొన్నారు.



చిట్యాల: కేక్ కట్ చేస్తున్న కాంగ్రెస్ నాయకులు

'శిలాఫలకాలే అభివృద్ధికి సూచికలా?'

భూపాలపల్లి రూరల్: శిలాఫలకాలే అభివృద్ధికి సూచికలా అని 19 వార్డు యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు చిత్తారి రాకేష్ అన్నారు. నగర పంచాయతీ పరిధిలోని కాసీంపల్లిలో ఆదివారం సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. టీఆర్ఎస్ ప్రజాప్రతినిధులు, అధికారులు గ్రామాల్లో పర్యటించి సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలోయూత్ నాయకులు హరీష్, మహేశ్, రాజు, యాకుబ్ పాల్గొన్నారు.

సమత సైనిక్ దళ్ వార్డు కమిటీలు

భూపాలపల్లి రూరల్: భూపాలపల్లి సమత సైనిక్ దళ్ వార్డు కమిటీ ఎన్నికను ఆ సంఘం టౌన్ అధ్యక్షుడు దుర్గం భిక్షపతి ఆధ్వర్యంలో పట్టణంలోని 15, 17, 18వ వార్డు కమిటీలను ఎన్నుకున్నట్లు ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. 15వార్డు అధ్యక్షుడిగా బొడ్డు కృష్ణమూర్తి, ఉపాధ్యక్షుడిగా సతీష్, కార్యదర్శిగా లక్ష్మిస్వామి, కోశాధికారిగా కృష్ణస్వామి, 17వార్డు అధ్యక్షుడిగా కోడి సతీష్‌కుమార్, ఉపాధ్యక్షుడిగా రాజు, ప్రధాన కార్యదర్శిగా ప్రవీణ్, కార్యదర్శిగా వరుణ్, కోశాధికారిగా చందర్, 18వార్డు అధ్యక్షుడిగా సారన్న, ఉపాధ్యక్షుడిగా శివశంకర్, ప్రధానకార్యదర్శిగా శంకర్, కార్యదర్శిగా గోపీ, రాకేష్ ఎన్నికైనట్లు వివరించారు.

వ్యక్తిపై కేసు నమోదు

రేగొండ: మండల కేంద్రం శివారు గ్రామమైన పెద్దంపల్లి గ్రామంలో గుట్కాలు అమ్మిన ఎండీ.రాజ్‌మహ్మద్‌పై కేసు నమోదు చేసినట్లు ఎస్సై సదాకర్ ఆదివారం తెలిపారు. ఆయన తెలిపిన వివరాలు ప్రకారం ఎండీ.రాజ్‌మహ్మద్ అంబార్, గుట్కాలను అమ్ముతున్నాడని పేర్కొన్నారు. కార్యక్రమంలో సిబ్బంది రమేష్, శశికుమార్ తదితరులు ఉన్నారు.

ఎన్నికలు చట్టబద్ధంగా నిర్వహించుకోవాలి

గణపురం: గణపురం మత్స్య పారిశ్రామిక సహకార సంఘం ఎన్నికల్లో చట్ట వ్యతిరేక చర్యలు చేపట్టితే కఠిన చర్యలు తీసుకుంటామని ములుగు డీఎస్పీ దక్షిణమూర్తి హెచ్చరించారు. స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఆదివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. కట్టుదిట్టమైన భద్రత చర్యలు చేపట్టినట్లు పేర్కొన్నారు. ములుగు సీఐ సాయిరమణ ఉన్నారు.

కోల్‌బెల్ట్

బీఎంఎస్ బ్రాంచి కమిటీ

కోల్‌బెల్ట్: బీజేపీ అనుబంధ కార్మిక సంఘం బీఎంఎస్ భూపాలపల్లి బ్రాంచి కమిటీ ఎన్నిక ఆదివారం పట్టణంలో జరిగింది. బ్రాంచి ఉపాధ్యక్షులుగా బుర్ర సారయ్య, ఆర్గనైజింగ్ సెక్రటరీగా నల్లపు రాజశేఖర్‌రెడ్డి ఎన్నికైనట్లు బీఎంఎస్ జిల్లా అధ్యక్షుడు కొండపాక సాంబయ్యగౌడ్ ప్రకటించారు. కార్యక్రమంలో నాయకులు దొంగల రాజేందర్, బట్టు రవి, భగవాన్‌దాస్, పులి సంపత్, ఇందుపల్లి అరుణ్‌కుమార్, లింగాల రవికుమార్, బండి శ్రీనివాస్, భగత్ విద్యాసాగర్, మాచనవేని రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

ప్లేడేలను అమలు చేయాలి

కోల్‌బెల్ట్: నూరుశాతం ఉత్పత్తి నమోదు చేస్తున్న కేటీకే ఓసీపీ కార్మికులకు ప్లేడేలను అమలు చేయాలని సింగరేణి కాలరీస్ స్టాఫ్ అండ్ వర్కర్స్ యూనియన్ (ఐఎన్‌టీయూసీ)భూపాలపల్లి బ్రాంచి ఉపాధ్యక్షుడు రత్నం సమ్మిరెడ్డి డిమాండ్ చేశారు. పట్టణంలోని బ్రాంచి కార్యాలయంలో ఆదివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఏరియాలోని ఇతర గనుల కన్నా ఓసీపీ కార్మికులు అధికంగా బొగ్గును ఉత్పత్తి చేస్తూ సంస్థకు లాభాలను తీసుకరావటం జరుగుతోందన్నారు. అదే విధంగా ఓసీపీలోని అన్ని కేటగిరీలకు చెందిన కార్మికులకు రెయిన్ కోటులను అందజేయాలని, కేటీకే ఓసీపీ–1లో పని చేస్తున్న వారందరినీ ఓసీపీ–2కు బదిలీ చేయాలని సమ్మిరెడ్డి కోరారు. సమావేశంలో నాయకులు జోగ బుచ్చయ్య, షేక్ హుస్సేన్, ధరియా సింగ్, మధుకర్‌రెడ్డి, కానుగుల బుచ్చయ్య, దాసరి శ్రీనివాస్, సమ్మయ్య, క్రిష్ణమూర్తి, రాజేశ్వర్‌రావు, బండి శ్రీనివాస్, రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

'పోరాటాలను తాకట్టుపెట్టిన జాతీయ సంఘాలు'

కోల్‌బెల్ట్: కార్మిక వర్గ పోరాటాలను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు జాతీయ సంఘాలు తాకట్టుపెట్టాయని తెలంగాణ సింగరేణి ఉద్యోగుల సంఘం కేంద్ర కమిటీ ఉపాధ్యక్షుడు కామెర గట్టయ్య ఆరోపించారు. పట్టణంలోని బ్రాంచి కార్యాలయంలో ఆదివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. దేశంలోని బొగ్గురంగ పరిశ్రమలో పని చేస్తున్న కార్మికుల వేతనాలను పెంచడంలో జాతీయ సంఘాలు విఫలమవుతున్నాయన్నారు. 10వ వేతన ఒప్పందంలో కార్మికులకు మెరుగైన వేతనాలను సాధిస్తామని ప్రకటించిన జాతీయ సంఘాలు కేవలం 21 శాతం పెంచుటానికి కోలిండియా యాజమాన్యం ప్రతిపాదించగా ఆమోదించడం సరికాదన్నారు. ఈనెల 24న జరిగే సమావేశంలో జాతీయ సంఘాలు 30 శాతంకు తగ్గకుండా వేతనాల పెంపునకు కృషి చేయాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో గనుల వద్దకు వచ్చే జాతీయ సంఘాల నాయకులను నిలదీయాలని గట్టయ్య కార్మికలను కోరారు. సమావేశంలో నాయకులు బాతాల రాజు, నామాల శ్రీనివాస్, దాసరి జనార్దన్, రాళ్లబండి బాపు, కలకోటి లింగయ్య, జయశంకర్, ఠాగూర్, సురేష్, వైకుంఠం తదితరులు పాల్గొన్నారు.

ఇంటర్వ్యూ

అంశం: రుణాల మంజూరు
భాస్కర్‌రావు, పీఏసీఎస్ చైర్మన్, గణపురం



గణపురం:

ప్రశ్న: గణపురం సహకార సంఘం ఎలా నడుస్తోంది?

జవాబు: జిల్లాలోనే రెండో పెద్ద సంఘంగా కొనసాగుతున్న గణపురం ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం 2016 ఆడిట్ నివేదిక ప్రకారం 78.49 లక్షల రుపాయల లాభాలతో నడుస్తోంది.

ప్రశ్న: సంఘం పరిధిలో ఎంత మంది సభ్యులు ఉన్నారు?

జవాబు: 1967వ సంవత్సరంలో ప్రారంభమైన ఈ సంఘం పరిధిలో 25 గ్రామాలకు చెందిన 4119 మంది సభ్యులున్నారు.

ప్రశ్న: సంఘానికి లాభాలు తెచ్చే వనరులు ఏమిటీ?

జవాబు: ప్రధానంగా సహకార సంఘం ఆధ్వర్యంలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను నిర్వహిస్తున్నాం, ఎరువులు, విత్తనాల విక్రయ దుకాణం నిర్వహించడం జరుగుతుంది. అలాగే సంఘం ఆధ్వర్యంలో ఒక చౌకధరల దుకాణాన్ని కూడా నిర్వహిస్తున్నాం. సభ్యుల లావాదేవీలతో సంఘానికి ఆదాయం సమకూరుతోంది.

గంగానదిలో నీటిని శుభ్రపరుస్తున్న బ్యాక్టీరియా ఏది?



డాక్టర్ డి. సమ్మయ్య
అసిస్టెంట్ ప్రొఫెసర్,
ప్రభుత్వ డిగ్రీ కళాశాల.

జనరల్ స్టడీస్
బయాలజీ
ప్రత్యేకం

మాదిరి ప్రశ్నలు

1. అధిక సంఖ్యలో ఉన్న సకశేరుకాలు ఏవి?
1) చేపలు 2) ఉభయచరాలు
3) సరీసృపాలు 4) క్షీరదాలు

2. కింది వాటిలో ఉష్ణరక్త జీవులు ఏవి?
1) ఎగిరే బల్లి, పక్షి 2) పక్షి, గోదురుకప్ప
3) గోదురుకప్ప, కుందేలు
4) కుందేలు, పావురం

3. భూమిపై నివసించిన తొలి జీవులుగా వేటిని పరిగణిస్తారు?
1) తొండలు 2) సర్పాలు
3) కప్పలు 4) డిప్నాయ్

4. కాలేయం.. ఆహారాన్ని ఏ రూపంలో నిల్వ చేస్తుంది?
1) గ్లూకోజ్ 2) గ్లైకోజన్
3) ఆల్బుమిన్ 4) ఎ.టి.పి.

5. మానవుడిలో ఆహారం శ్వాసనాళంలోకి ప్రవేశించకుండా నిరోధించేది ఏది?
1) స్వరపేటిక 2) గ్రసని
3) కంఠబిలం 4) ఉపజిహ్వ

6. జీర్ణక్రియ, శోషణం జరిపే ఆహారనాళ భాగం ఏది?
1) జీర్ణాశయం 2) పేగు
3) పురీషనాళం 4) ఆస్య కుహరం

7. చిన్న పిల్లల్లో జీరాప్తాల్మియా, పెద్దవారిలో నిక్టోలోపియా(రేచీకటి) ఏ విటమిన్ లోపం వల్ల కలుగుతాయి?
1) డి 2) ఎ 3) ఇ 4) కె

8. వివిధ కర్బన పదార్థాల్లో అత్యంత ఎక్కువ శక్తినిచ్చేవి ఏవి?
1) ప్రొటీన్లు 2) పిండి పదార్థాలు
3) విటమిన్లు 4) లిపిడ్లు

9. కింది వాటిలో సరైంది ఏది?
ఎ) ప్లీహంను రక్తం నిల్వ చేసే రిజర్వాయర్‌గా పేర్కొంటారు
బి) ఇది ఆర్.బి.సి., డబ్ల్యు.బి.సి.లను ఉత్పత్తి చేస్తుంది
సి) వృద్ధ, మృత ఆర్.బి.సి.లను నాశనం చేయడం వల్ల ప్లీహంను 'ఎర్రరక్త కణాల గ్రేవ్‌యార్డ్' అని పిలుస్తారు
1) ఎ, బి సరైనవి 2) ఎ, సి సరైనవి
3) సి మాత్రమే సరైంది
4) ఎ, బి, సిలు సరైనవే

10. గుండె పోషణకు, గుండెకు రక్తాన్ని సరఫరా చేసే ధమని ఏది?
1) పుపుస ధమని 2) కరోనరీ ధమని
3) వృక్క ధమని 4) మహా ధమని

11. కంట్లోకి కాంతి ప్రవేశించకుండా నియంత్రించేది?
1) ప్యూపిల్ 2) బ్లైండ్‌స్పాట్
3) ఐరిస్ 4) దృఢస్తరం

12. అడ్రినలిన్ హార్మోన్ దేన్ని పెంచుతుంది?
1) హృదయ స్పందన 2) రక్తపీడనం
3) 1, 2 4) ఏదీ కాదు

13. స్త్రీ బీజ కోశ హార్మోన్లు ఏ రకానికి చెందినవి?
1) ప్రొటీన్లు 2) స్టిరాయిడ్లు
3) పాలీశాఖరైడ్లు 4) లిపిడ్లు

14. కింది వాటిలో పరస్పర వ్యతిరేక ధర్మాన్ని కలిగి ఉన్న హార్మోన్లు ఏవి?
1) ఇంటర్ మిడిన్, ఇన్సులిన్
2) ఇన్సులిన్, గ్లూకగాన్
3) గ్లూకగాన్, ఎడ్రినలిన్
4) ఎడ్రినలిన్, ఇంటర్‌మిడిన్

15. మూత్రంలో యూరియాను విసర్జించే జంతువు ఏది?
1) స్విర్నా 2) అంబ్లిస్టోమా
3) కంగారు 4) డ్రాకో

16. నాగుపామును దేని ఆధారంగా గుర్తిస్తారు?
1) నలుపు రంగు 2) పడగ
3) రాళ్లల్లో నివసించడం వల్ల
4) పడగ, మూడో అదిఓష్ఠ పొలుసు

17. బాతు ముక్కు(డక్ బిల్డ్) ప్లాటిపస్ అనేది..?
1) విలుప్త సరీసృపం 2) పక్షి
3) మంచినీటి చేప 4) క్షీరదం

18. స్వేద గ్రంథులు లేని క్షీరదం ఏది?
1) కోతి 2) ఆవు
3) తిమింగలం 4) పంది

19. ముంజేతిని కదిపే కండరాలు ఏవి?
1) నునుపు కండరాలు
2) రేఖిత కండరాలు
3) హృదయ కండరాలు 4) ఏదీకాదు

20. జతపరచండి.
a) కుంతకాలు i) 4
b) రదనికలు ii) 8
c) అగ్ర చర్వణకాలు iii) 8
d) చర్వణకాలు iv) 10
v) 12

	a	b	c	d
1)	ii	i	iii	v
2)	i	ii	iii	iv
3)	i	iii	v	iv
4)	iv	v	iii	ii

21. జతపరచండి.
a) పుర్రె ఎముకలు i) 18
b) కపాల ఎముకలు ii) 22
c) పక్కటెముకలు iii) 24
d) రెండు కాళ్ల ఎముకలు iv) 30
v) 60

	a	b	c	d
1)	ii	i	iii	v
2)	ii	i	v	i
3)	i	ii	iii	iv
4)	iii	ii	iv	v

22. రెండు ఎముకలను, ఎముకను కండరాలతో కలిపి ఉంచే నిర్మాణాలు వరుసగా..?
1) లిగమెంట్, టెండాన్స్
2) టెండాన్స్, లిగమెంట్
3) కీలు, సహనోవియల్ ద్రవం
4) శోషరసం, నరాలు

23. కింది వాటిలో సరికాని జత ఏది?
ఎ) కార్నివోర్స్ – మాంసాహారులు
బి) శాంగ్వివోర్స్ – రక్తాన్ని పీల్చేవి
సి) సూడో రూమినేట్ – కల్లుతున్న సేంద్రియ పదార్థాలను గ్రహించేది
1) ఎ, బి
2) ఎ, సి 3) సి మాత్రమే
4) ఎ, బి, సి

24. డెంగీ వ్యాధికి గురైన వారి రక్తంలో ఏ రక్తకణాల సంఖ్య తగ్గుతుంది?
1) ఆర్.బి.సి. 2) డబ్ల్యు.బి.సి
3) ప్లేట్‌లెట్స్ 4) పైవన్నీ

25. జతపరచండి.

తెల్ల రక్తకణాలు	ఇతర పేర్లు
a) ఇసినోఫిల్స్	i) వ్యాధినిరోధక శక్తి
b) బేసోఫిల్స్	ii) యాంటీ అలర్జీ సెల్స్
c) న్యూట్రోఫిల్స్	iii) మైక్రో పోలీస్‌మెన్
d) లింపోసైట్స్	iv) గాయాలను మాన్పడం
	v) బ్లడ్ కేన్సర్‌కు కారణం

1) a-ii, b-iv, c-iii, d-i
2) a-i, b-ii, c-iii, d-v
3) a-iii, b-ii, c-i, d-iv
4) a-v, b-iv, c-iii, d-ii

26. విసర్జించిన మూత్రం వెంటనే ఎలాంటి వాసన రాదు. కానీ కొంత సమయం తర్వాత వాసన రావడానికి కారణం?
1) మూత్రంలోని యూరియా.. యూరికామ్లంగా మారడం
2) మూత్రంలోని యూరియా.. బాక్టీరియా వల్ల అమ్మోనియా మారడం
3) బాక్టీరియా వల్ల యూరియా.. యూరికామ్లంగా మారడం
4) యూరికామ్లం.. యూరియాగా మారడం

27. జతపరచండి.

శరీర భాగాలు	అధ్యయనం
A) హృదయం	i) ప్రినాలజీ
B) మెదడు	ii) నెఫ్రాలజీ
C) కాలేయం	iii) హెపటాలజీ
D) ఊపిరితిత్తులు	iv) పల్మనాలజీ
	v) కార్డియాలజీ

	a	b	c	d
1)	i	ii	iii	iv
2)	v	i	iii	iv
3)	ii	iii	iv	v
4)	iii	iv	v	ii

28. బొద్దింక ఆర్థోపోడా వర్గానికి చెందుతుందని తెలియజేసేవి?
1) స్పర్శశృంగాలు 2) రెక్కలు
3) వివృత రక్తప్రసరణ వ్యవస్థ
4) అతుకుల కాళ్లు

29. కింది వాటిలో రక్తాన్ని పీల్చే రెక్కలు లేని బాహ్య పరాన్న జీవి అయిన కీటకం ఏది?
1) పెడిక్యులస్ 2) దోమ
3) టిక్ 4) మైట్స్

30. కింది వాటిలో మానవుడికి మేలు చేసే కీటకాలు ఏవి?
1) తేనెటీగ, మిడత, లక్క కీటకం
2) పట్టు పురుగు, తేనెటీగ, తూనీగ, మిడత
3) లక్క కీటకం, పట్టుమాత్, తేనెటీగ
4) రైస్ వీవిల్, పట్టుమాత్, తేనెటీగ

31. ముత్యపు చిప్ప శాస్త్రీయ నామం ఏది?
1) సింక్టాడ 2) నియోపిలైన
3) నాటిలస్ 4) జాంకస్

32. కింది వాటిలో పరాన్న జీవులు లేని వర్గం?
1) పొరిఫెరా 2) మలస్కా
3) అనిలెడా 4) ఇకైనోడర్మెటా

33. ముఖబాహ్య జీర్ణక్రియ కలిగిన జీవి ఏది?
1) సముద్ర నక్షత్రం 2) బొద్దింక
3) జలగ 4) పైలా

34. కింది వాటిలో సరికాని జత ఏది?
ఎ) ఏనుగు గర్భావధి కాలం – 600 రోజులు
బి) మానవుడి గర్భావధి కాలం – 280 రోజులు
సి) అపోజం గర్భావధి కాలం – 21 రోజులు
1) ఎ, బి 2) ఎ, సి
3) సి మాత్రమే 4) ఎ, బి, సి

35. ఆహార గొలుసులోని వివిధ పోషక స్థాయిలకు సంబంధించి కింది వాటిలో సరైన వరసక్రమం ఏది?
1) ఉత్పత్తి దారులు– ద్వితీయ వినియోగదారులు – విచ్ఛిన్నకారులు – ప్రాథమిక వినియోగదారులు
2) ఉత్పత్తి దారులు–ప్రాథమిక వినియోగదారులు – ద్వితీయ వినియోగదారులు – తృతీయ వినియోగదారులు
3) ప్రాథమిక వినియోగదారులు – ఉత్పత్తి దారులు – విచ్ఛిన్నకారులు
4) విచ్ఛిన్నకారులు – ద్వితీయ వినియోగదారులు – ప్రాథమిక వినియోగదారులు

36. కింది వాటిలో సరైంది ఏది?
ఎ) ఆల్బుమిన్, గ్లోబ్యులిన్లు ప్లాస్మాలో ఉండే ప్రొటీన్లు
బి) ఆప్సిన్యూరిన్ కంటిలో ఉండే ప్రొటీన్
సి) కెసిన్ పాలలో ఉండే ప్రొటీన్
1) ఎ, బి 2) ఎ, సి
3) ఎ, బి, సి 4) బి మాత్రమే

37. క్షీర గ్రంథులు ఏ గ్రంథులకు రూపాంతరాలు?
1) స్వేద గ్రంథులు
2) సెబేషియస్ గ్రంథులు
3) వాసన గ్రంథులు 4) ఏదీకాదు

38. మైటాసిస్ దేనిలో జరుగుతుంది?
1) పరాగ రేణువులు 2) శాఖీయ కణాలు
3) పిండం 4) అండం

39. కణజాల వర్ధనంలో అర్ధఘన యానకాన్ని తయారు చేయడానికి కావలసిన పదార్థం?
1) అగార్ – అగార్ 2) జిగురు
3) రెసిన్ 4) పిండి పదార్థం

40. మొక్కల్లో కేంద్రక రహిత సజీవ కణం ఏది?
1) దారునాళం
2) చాలనీ నాళ మూలకాలు
3) దృఢ కణాలు 4) దవ్వరేఖ

41. వర్గీకరణకు మూల ప్రమాణం ఏది?
1) ప్రజాతి 2) జాతి
3) కుటుంబం 4) రాజ్యం

42. ఆహారంగా తీసుకునే 'క్యాబేజీ' ఒక:
1) ఫలం 2) పుష్ప విన్యాసం
3) మొగ్గ 4) పుష్పం

43. కింది వాటిలో సరికానిది?
1) జనుము, కంది, వేరుశెనగ, చిక్కుడు.. ఫాబేసి కుటుంబానికి చెందినవి
2) క్యాబేజీ, కాలీఫ్లవర్, ముల్లంగి, ఆవాలు.. బ్రాసికేసి కుటుంబానికి చెందినవి
3) వంగ, టమాట, బంగాళదుంప, మిరప.. కుకుర్బిటేసి కుటుంబానికి చెందినవి
4) ఉల్లి, వెల్లుల్లి, కలబంద.. లిల్లియేసి కుటుంబానికి చెందినవి

44. మామిడి పండులో తినగలిగే భాగం ఏది?
1) మధ్య ఫలకవచం
2) అంతర ఫలకవచం
3) బాహ్య ఫలకవచం 4) విత్తనం

45. జీవానికి భౌతిక ఆధారం ఏది?
1) సైటోప్లాజమ్ 2) జీవ పదార్థం
3) కేంద్రక రసం 4) కణరసం

46. పక్వ స్థితిలో ఉన్న టమాట ఫలాన్ని సూదితో గుచ్చితే నీరు లాంటి ద్రవం వస్తుంది. ఈ ద్రవం నిల్వ ఉండే భాగాన్ని ఏమంటారు?
1) కణ ద్రవ్యం 2) ప్లాస్టిడ్
3) రిక్తిక 4) కేంద్రకం

47. క్షయకరణ విభజనలోని ఏ దశ కొత్త జాతుల ఆవిర్భావానికి, పరిణామ మార్పులకు తోడ్పడుతుంది?
1) డిప్లోటీన్ 2) డయాకైనెసిస్
3) జైగోటీన్ 4) పాకిటీన్

48. జతపరచండి.
జాబితా – I.
i) వృక్ష రాజ్య ఉభయచరాలు
ii) బొటానికల్ స్నేక్స్
iii) ఫానిరోగామ్స్
iv) కవచ రహిత విత్తనాలు (నగ్న విత్తనాలు) ఉండే మొక్కలు
జాబితా – II
a) వివృత బీజాలు
b) బ్రయోఫైటా మొక్కలు
c) టెరిడోఫైటా మొక్కలు
d) పుష్పించని మొక్కలు
e) పుష్పించే మొక్కలు

	a	b	c	d
1)	i	ii	iii	iv
2)	ii	iii	v	i
3)	ii	iii	iv	v
4)	iii	iv	v	ii

49. గంగానదిలో నీటిని శుభ్రపరుస్తున్న బ్యాక్టీరియా ఏది?
1) డెలోవిబ్రియో బ్యాక్టీరియోవోరస్
2) బాసిల్లస్ డీనైట్రోఫికేన్స్
3) సూడోమోనాస్ పుటిడా
4) క్లాస్ట్రీడియం బోట్యులినమ్

50. కింది వాటిలో ఏక కణ ప్రొటీన్‌గా ఉపయోగపడని జీవి ఏది?
1) ఈస్ట్ 2) బ్యాక్టీరియా
3) వైరస్ 4) శైవలం

సమాధానాలు

1) 1	2) 4	3) 3	4) 2	5) 4
6) 2	7) 2	8) 4	9) 4	10) 2
11) 1	12) 3	13) 2	14) 2	15) 3
16) 4	17) 4	18) 3	19) 2	20) 1
21) 1	22) 1	23) 3	24) 3	25) 1
26) 2	27) 2	28) 4	29) 1	30) 3
31) 1	32) 4	33) 1	34) 3	35) 2
36) 3	37) 2	38) 2	39) 1	40) 2
41) 2	42) 3	43) 3	44) 1	45) 2
46) 3	47) 4	48) 2	49) 1	50) 3

How many persons are there..



K.M. Jaya Rao

Subject Expert, Hyderabad.

IBPS RRB Special Reasoning

Model Questions

Directions (Q.No. 1 - 5): Read the information carefully and answer the following questions:

Seven friends A, B, C, D, E, F and G play different games - Cricket, Volleyball, Football, Basketball, Badminton, Snooker and Tennis not necessarily in the same order. Each one of them has a liking for a different character- Thor, Ironman, Hulk, Spiderman, Captain America, Deadpool and Hawk Eye not necessarily in the same order. Three of them are boys. A likes Spiderman but does not play Cricket. The one who plays Volleyball likes Hawk Eye and is a boy. C plays Tennis and does not like Hulk. D plays Football and he does not like Thor. F likes Hawk Eye and E likes Deadpool. The one who likes Ironman plays Badminton. B does not like Badminton.The boy who plays Basketball likes Captain America.

1. Who plays Volleyball?
1) A 2) G 3) F
4) Cannot be determined
5) None of these

2. Which of the following is the group of boys?
1) F, C, D 2) F, B, D
3) B, D, A
4) Cannot be determined
5) None of these

3. Which game is played by E?
1) Volleyball 2) Badminton
3) Snooker 4) Cricket
5) None of these

4. Who plays Snooker?
1) A 2) B 3) E
4) Cannot be determined
5) None of these

5. Which of the following combinations of Character - Person - Game is correct?
1) Ironman - G - Basketball
2) Captain America - D - Football
3) Dead pool - E - Volleyball
4) Ironman - G - Badminton
5) None of these

6. Which character is liked by 'B'?
1) Captain America
2) Thor 3) Hulk
4) Ironman 5) None of these

Directions (Q.No. 7 - 12): Study the following information carefully and answer the given questions.

A word and number arrangement machine when given an input line of words and numbers rearranges them following a particular rule in each step. The following is an illustration of input and rearrangement. (All the numbers are two-digit numbers.)

Input: 35 24 maintain 87 safe distance 60 12 other cats
Step-1: cats 35 24 maintain 87 safe distance 60 other 12
Step-2: 24 cats 35 maintain 87 safe 60 other 12 distance
Step-3: maintain 24 cats 87 safe 60 other 12 distance 35
Step-4: 60 maintain 24 cats 87 safe 12 distance 35 other
Step-5: safe 60 maintain 24 cats 12 distance 35 other 87

And Step 5 is the last step of the above arrangement, as the desired arrangement is obtained.

As per the rule followed in the above steps, find out in each of the following questions the appropriate steps for the given input.

Input: 35 and 15 days concept time 50 75 be 60

7. Which element is third the right of the element which is seventh element from the right end in the last step of the given arrangement?
1) 75 2) time 3) be
4) 60 5) days

8. What is the position of 'concept' from the right end in the second - last step of the given arrangement?
1) Eighth 2) Sixth 3) Ninth
4) Seventh 5) Tenth

9. Which element/s is/ are exactly between 'concept' and 'time' in the fourth step of the given arrangement?
1) Both 'and' and '35'
2) days
3) There is no element
4) Both 'days' and 'concept'
5) 35

10. What is the position of 'concept' from the left of '60' in the third step of the given arrangement?
1) Fourth 2) Sixth
3) Ninth 4) Seventh
5) Fifth

11. In which step of the given arrangement are the elements 'time 50 75 60' found in the same order?
1) Fourth 2) Second
3) Third 4) Fifth
5) The given order of elements is not found in any step

12. Which of the following is the last step of the given arrangement?
1) time 60 concept 35 and 15 be 50 days 75
2) time days concept be and 15 35 50 60 75
3) 15 35 50 60 75 time days concept be and
4) time days concept be and 15 35 50 60 75
5) time 75 concept 50 15 and be 35 days 60

Directions (Q. No. 13 - 18): Study the following information carefully and answer the given questions.

There are six sports persons A, D, O, P, Q and R whose earnings are different based on their performance. Each one has a different pet name - Viru, Tillu, Bannu, Fani, Chinna and Pari but not necessarily in the same order. Each one has a car of different colour- blue, white, green, violet, yellow and black, again not necessarily in the same order. Bannu earns less than Chinna. Tillu owns black car. There is only one in between the person who has green colour car and Tillu in the order of earnings. Chinna has blue colour car. The person who has white colour car is the highest earner. There are two persons between D and P in the order of earnings. Neither D nor P owns white car. Q, who is Bannu, earns more than Viru and the one who owns black car. There are two persons between Bannu and A in the order of earnings. A is not the least earner. O earns less than only P and Pari. The person who owns violet car is earning least.

13. How many persons are there between A and R in the order of earning?
1) One 2) Two 3) Three
4) Four 5) None

14. Who earns more than only the least earner?
1) A 2) O 3) Q
4) Tillu 5) None of these

15. Who among the following earns maximum?
1) A 2) O 3) Q
4) The person whose pet name is Chinna
5) None of these

16. Which of the following is not correct?

1) A	Pari	White
2) P	Chinna	Blue
3) R	Viru	Violet
4) O	Fani	Yellow
5) D	Tillu	Black

17. Who is Fani?
1) A 2) O 3) R
4) D 5) None of these

18. Who is ranking third in the descending order of earning?
1) A 2) O 3) Q
4) P 5) None of these

Directions (Q.No. 19 - 22): Study the following arrangement of letters, digits and symbols carefully to answer the questions given below.

A $ 1 9 © G H 5 6 N β T Y 3 7 = Z 2 £ 8 L P @ ?

19. If all the numbers are deleted from the above arrangement, and the remaining set of elements is reversed, then which of the following will be fourth to the left of the 10^{th} element from the left end?
1) £ 2) E 3) Z
4) = 5) None of these

20. If every third element is dropped from the first in the above series till the end, then how many symbols, letters and numbers respectively which remain in the series?
1) 6,6,4 2) 5,5,6
3) 6,4,6 4) 4,6,6
5) None of these

21. How many such symbols are there in the arrangement each of which is not immediately followed by a number?
1) Five 2) Four 3) One
4) Two 5) None of these

22. If 1©5 is related to P8Z in a certain way, then in the same way G9A is related to:
1) 8=P 2) £L?
3) 87L 4) 8=@
5) None of these

Key with Explanations

(1-6):

Person	Gender	Character	Game
A	–	Spiderman	Snooker
B	+	Captain America	Basketball
C	–	Thor	Tennis
D	+	Hulk	Football
E	–	Deadpool	Cricket
F	+	Hawk Eye	Volleyball
G	–	Ironman	Badminton

1) 3 **2) 2** **3) 4** **4) 1**
5) 4 **6) 1**

(7-12):

Words have been picked up alphabetically and numbers have been picked up in ascending order.

In the first step, Word and number have been arranged in the first position and last position respectively.

In the second step word and number have been arranged in the last and the first position respectively, and the process is repeated.

Input: 35 and 15 days concept time 50 75 be 60
Step-1: and 35 days concept time 50 75 be 60 15
Step-2: 35 and days concept time 50 75 60 15 be
Step-3: concept 35 and days time 75 60 15 be 50
Step-4: 60 concept 35 and time 75 15 be 50 days
Step-5: time 60 concept 35 and 15 be 50 days 75

and Step 5 is the last step.

7) 3; be **8) 3;** ninth
9) 1; both 'and' and '35'
10) 2; sixth
11) 2; second
12) 1; time 60 concept 35 and 15 be 50 days 75

(13 -18):

Order of Earnings	Persons	Pet name	Colour of car
Highest earner	A	Pari	White
	P	Chinna	Blue
	O	Fani	Green
	Q	Bannu	Yellow
	D	Tillu	Black
Least earner	R	Viru	Violet

13) 4; Four
14) 4; Tillu **15) 1;** A
16) 4; O Fani Yellow
17) 2; O **18) 2;** O

(19 - 22):

19) 3; Z (? @ P L £ Z)
20) 1; 6,6,4
Symbols: $, ©, β, =, £, @
Letters: A, H, N, Y, Z, P
Numbers: 9,5,3, 8,


21) 2; Four
Symbol immediately followed by letter: © G, β, T, =, Z
Symbol immediately followed by Symbol: @ ?

22) 2; £L?
A $ 1 9 © G H 5 6 N β T Y 3 7 = Z 2 £ 8 L P @ ?

The relation between 1©5 and P8Z is as follows:
(3^{rd} from left) 1 © 5 :
+2 +3
(3^{rd} from right) P 8 Z
–2 –3
'+' indicates counting in the forward direction
'–' indicates counting in the backward direction
(6^{th} from left) G 9 A :
–2 –3
(6^{th} from right) £ L ?
+2 +3


లెక్కించండి.. రంగులు వేయండి

ఇక్కడ ఉన్న బొమ్మలో ఏఏ పండ్లు ఎన్ని ఉన్నాయో లెక్కించి, కింద రంగులలో ఇచ్చిన బొమ్మల దగ్గర రాయండి. అన్నిటికీ కింద ఇచ్చిన మాదిరిగా రంగులు వేయండి.




పూరించండి

పిల్లలూ... కింద గుమ్మడికాయలకు వరుసలో అంకెలు వేసి ఉన్నాయి. ఖాళీ గుమ్మడి కాయలకు ఏ అంకె ఉండాలో గుర్తించి పూరించండి.



దారి కనుక్కోండి




నాన్నా చెప్పవా?

ఒక గుంపులోని జంతువులు ఎప్పటికీ ఆ గుంపులో ఉండవా?

భూమి మీద అనేక జంతువులు, పక్షులు ఎక్కడికక్కడ సమూహాలుగా జీవిస్తూ ఉండటం సర్వ సాధారణమైన విషయం. ఇలా గుంపులో ఒక భాగంగా జీవించడం వల్ల ఆయా జంతువులకు కొన్ని లాభాలతో పాటు నష్టాలూ ఉంటాయి. ముఖ్యంగా కరువు కాటకాలు, ఆహారం తగినంతగా దొరకకపోవడం వంటి ప్రతికూల పరిస్థితుల్లో గుంపులోని కొన్ని జంతువులు బాగా నష్టపోతాయి. ముఖ్యంగా మిగతా వాటి కన్నా బలహీనంగా ఉండే జంతువులు ఎక్కువ నష్టపోతాయి. ఏదేమైనా ఒక సమూహంలో పుట్టిన జంతువులు ఎప్పటికీ ఆ సమూహంలోనే ఉండటం అనేది జరగదు. కొన్ని జంతువులు తమకు తాముగా ఆ సముహం నుంచి విడిపోయి వేరుగా జీవించడమో, లేదా మిగతా జంతువులువాటిని వెళ్లగొట్టడమో జరుగుతుంది. ఉదాహరణకు ఒక సింహం గుంపులో పుట్టిన పిల్లలు పెరిగి పెద్దయ్యాక వాటిని మిగతా సింహాలు ఆ గుంపు నుంచి తరిమేస్తాయి. అలా తరిమేయబడ్డ సింహాలు కొంత కాలంపాటు ఒంటరిగానే జీవిస్తాయి. ఆ తరువాత ఏదైనా ఒక సింహాల గుంపులో భాగంగా మారేందుకు ప్రయత్నిస్తాయి. అయితే అదేమంత సులభమైన పని కాదు సుమా. అందుకై ఆ గుంపులోని మిక్కిలి బలమైన సింహంతో (సాధారణంగా నాయకుడితో)అవి పోట్లాడవలసి ఉంటుంది. అలా పోట్లాడిన ఆ సింహాన్ని ఓడించడం గాని, చంపడంగాని జరిగితే అప్పుడు దానికి ఆ గుంపులో స్థానం దక్కుతుంది. ఒకసారి స్థానమంటూ దక్కాక ఇక అది ఆ గుంపులో ఒక భాగమైపోతుంది.



కింది రెండు బొమ్మల మధ్య ఉన్న 5 తేడాలను గుర్తించండి



మీకు తెలుసా?

ఒక్కో మేఘం బరువు దాదాపు వంద ఏనుగుల బరువుకు సమానం



అమెరికాలో మనుషులకన్నా తుపాకులే ఎక్కువగా ఉన్నాయి



సముద్రతీరాల్లో ఏటా కాలుష్యం కారణంగా పదిలక్షల పక్షులు, పదికోట్ల క్షీరదాలు మరణిస్తున్నాయి



చనిపోయాక నరకలోకం ఉంటుందని ప్రపంచంలో దాదాపు 71 శాతం నమ్ముతున్నారు



రోజూ రెండు నుంచి మూడు కప్పుల కాఫీ తాగేవారికి ఆత్మహత్య చేసుకోవాలనే ఆలోచనలు తక్కువగా వస్తాయట!




హనోకో చేప దాదాపు 250 సంవత్సరాలు బతుకుతుంది




చదవడం రాయడం రానివారు ప్రపంచంలో దాదాపు 78 కోట్ల మంది ఉన్నారు



మోనాలిసాకు కను బొమ్మలు ఉండవు



కింద ఇచ్చిన కోతి బొమ్మను పక్కన ఉన్న ఖాళీ గళ్లలో గీసి రంగులు వేయండి.



పరకాలకు అన్యాయం చేసిన సీఎం కేసీఆర్

- జయశంకర్ జిల్లాలో కలపాలి
- లేకుంటే ఎమ్మెల్యే, స్పీకర్‌ను తిరగనీయం
- అఖిలపక్షం ఆధ్వర్యంలో చిట్యాలలో ఆందోళన


చిట్యాలలో నినాదాలు చేస్తున్న అఖిలపక్ష కమిటీ నాయకులు

చిట్యాల(భూపాలపల్లి): నిజాం నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా ఉద్యమించి 25 మంది అసువులు బాసిన పోరాటాల గడ్డ పరకాలకు జిల్లాలు, మండలాల విభజనలో సీఎం కేసీఆర్ అన్యాయం చేశారని పరకాల రెవెన్యూ డివిజన్ సాధన కమిటీ కన్వీనర్ పిట్ట వీరస్వామి, కోకన్వీనర్ కొల్గూరి రాజేశ్వర్‌రావు అన్నారు. ఆదివారం మండలకేంద్రంలో వివిధ రాజకీయ పార్టీల నాయకులతో అఖిలపక్ష కమిటీని ఏర్పాటు చేశారు. అనంతరం మండలకేంద్రంలో ధర్నా, రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఒకప్పుడు పరకాల ఆరు మండలాలకు సమితిగా, తాలూకాగా, డివిజన్‌గా ఉండేదని అన్నారు. విభజన వల్ల కొన్ని గ్రామాలతో మండలంగా మార్చేశారని ఆరోపించారు. పరకాలను ప్రభుత్వం రెవెన్యూ డివిజన్‌గా ప్రకటించి జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో కలపాలని డిమాండ్ చేశారు. లేకుంటే రకాల ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి, స్పీకర్ సిరికొండ మధుసూదనాచారిని గ్రామాల్లో తిరగనీయబోమని అన్నారు. ఆరు మండలాలకు చెందిన అన్ని రాజకీయ పార్టీల నాయకులు తమకు మద్దతు ఇస్తున్నారని తెలిపారు. వివిధ మండలాల నాయకులు బొచ్చు కృష్ణారావు, ఇనుగాల రమేష్, కాన్గుల గోపీనాథ్, దుప్పటి సాంబయ్య, నలుబాల కిష్టయ్య, జయంత్‌లాల్, కామిడి రత్నాకర్‌రెడ్డి, గౌరె సాగర్, వేమునూరి సదానందం, దొడ్డి కిష్టయ్య, బుర్ర వెంకటేష్‌గౌడ్, బిల్ల సత్యనారాయణరెడ్డి, చిలుకల రాయకొమురు, పెరుమాండ్ల రవీందర్, మాచర్ల రఘు, రావుల శ్రీనివాస్, నాగరాజు, దాసారపు నరేష్, సతీష్, కొక్కుల రాజు, గజనాల రవీందర్ పాల్గొన్నారు.

మన దేశంలో సూర్య గ్రహణం లేదు

- 'కాళేశ్వరం' ఈఓ శ్రీనివాస్‌గౌడ్

కాళేశ్వరం(మంథని): భారతదేశంలో సూర్య గ్రహణ ప్రభావం ఉండదని, కాళేశ్వరాలయం తెరిచి ఉంటుందని ఈఓ బుర్రి శ్రీనివాస్‌గౌడ్ తెలిపారు. సోమవారం అమెరికాలో సంభవించే సూర్యగ్రహణం నియమావళిని పాటించాల్సిన అవసరం లేదని తెలిపారు. అమెరికాలో ఆశ్లేషా నక్షత్రం కర్కాటక రాశిలో గ్రహణం సంభవిస్తుందని పండితులు పేర్కొన్నట్లు వివరించారు. భారతదేశంలో ఈ గ్రహణ ప్రభావం లేదని తెలిపారు. కాళేశ్వరాలయం పూజా కార్యక్రమాలు జరుగుతాయని తెలిపారు.

కవితా సమ్మేళనం పోస్టర్ ఆవిష్కరణ


పోస్టర్ ఆవిష్కరిస్తున్న స్పీకర్ మధుసూదనాచారి, జాగృతి నాయకులు

భూపాలపల్లి అర్బన్: తెలంగాణ జాగృతి సంస్థ ఆధ్వర్యంలో సెప్టెంబర్ 3న జిల్లా కేంద్రంలో నిర్వహించే కవితా సమ్మేళనం పోస్టర్‌ను స్పీకర్ సిరికొండ మధుసూదనాచారి ఆదివారం స్థానిక క్యాంపు కార్యాలయంలో ఆవిష్కరించారు. జాగృతి జిల్లా అధ్యక్షురాలు వాంకుడోతు జ్యోతి, టీజేఎస్‌ఎఫ్ జిల్లా అధ్యక్షుడు హరీష్‌రెడ్డి, నాయకులు కార్తీక్, సారక్క, మహేష్, రాజు, గణేష్, అరుణ్ పాల్గొన్నారు.

కాంట్రాక్ట్ కార్మికుల సమస్యలపై వినతి

కోల్‌బెల్ట్(భూపాలపల్లి): సింగరేణి కాంట్రాక్ట్ కార్మికుల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ కేంద్ర కార్మిక శాఖ మంత్రి బండారు దత్తాత్రేయను హైదరాబాద్‌లో ఆదివారం బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు చందుపట్ల కీర్తిరెడ్డి ఆధ్వర్యంలో జేఏసీ నాయకులు కలిసి వినతిపత్రం అందజేశారు. సింగరేణి వ్యాప్తంగా కొన్నేళ్లుగా పనిచేస్తున్న 15వేల మంది కాంట్రాక్ట్ కార్మికులకు కనీస వేతనం అమలు చేయాలని, బొగ్గు కాంటాల వద్ద పనిచేస్తున్న వారందరినీ కాంట్రాక్ట్ కార్మికులుగా పరిగణించాలని కోరారు. కాంట్రాక్ట్ కార్మికులకు ఈఎస్ఐ, మహిళా కార్మికులకు ప్రసూతి సెలవులు, బోనస్, ఏరియర్స్ తక్షణమే అందేలా చర్యలు తీసుకోవాలని కోరారు. కేంద్ర మంత్రిని కలిసిన వారిలో బీఎంఎస్ నాయకులు పులి రాజిరెడ్డి, జేఏసీ నాయకులు పెద్దపల్లి గట్టయ్య, వెంకటశంకర్, యాకూబ్, సత్యనారాయణ పాల్గొన్నారు.

స్పీకర్ కాన్వాయిని అడ్డుకున్న గ్రామస్తులు


స్పీకర్‌తో మాట్లాడుతున్న గ్రామస్తులు

గణపురం(భూపాలపల్లి): గణపురం మండలంలోని లక్ష్మారెడ్డిపల్లి గ్రామస్తులు ఆదివారం స్పీకర్ సిరికొండ మధుసూదనాచారి కాన్వాయిని అడ్డుకున్నారు. ఉదయం భూపాలపల్లి నుంచి పరకాల వైపునకు వెళ్తున్న స్పీకర్ కాన్వాయిని గమనించిన ప్రజలు ఒక్కసారిగా అడ్డుకున్నారు. తమ గ్రామంలోని ప్రధాన రహదారి బురదమయంగా మారిందని, వర్షాలతో ఇబ్బందులు పడుతున్నామని వారు ఆందోళన వ్యక్తం చేశారు. స్పందించిన స్పీకర్ రోడ్డు నిర్మాణానికి నిధులు మంజూరు చేయిస్తానని హామీ ఇచ్చారు. అలాగే తాత్కాలికంగా బురద రోడ్డు పై డస్ట్ పోయించాలని అధికారులను ఆదేశించారు. స్పీకర్ ఆదేశాలతో సాయంత్రం వరకు అధికారులు తాత్కాలికంగా రోడ్డు పనులు చేపట్టగా గ్రామస్తులు ఆనందం వ్యక్తం చేశారు.

వరద నీటిలో వాహన కష్టాలు



ఎస్ఎస్‌తాడ్వాయి(ములుగు): మండలంలో రెండు రోజులపాటు ఎడతెరిపి లేకుండా వర్షం కురవగా వాగులు, వంకలు ఉప్పొంగి రాకపోకలకు అంతరాయం ఏర్పడుతోంది. వెంగ్లాపూర్ సమీపంలోని యాసంగి తోగు వరద రోడ్డు పైనుంచి భారీగా ప్రవహించగా ఆదివారం పస్రా నుంచి నార్లాపూర్ గ్రామాలకు రాకపోకలు నిలిచాయి. దీంతో నడుము లోతున వరద ప్రవహించగా ద్విచక్రవాహనాలు కూడా వెళ్లలేని పరిస్థితి నెలకొంది. తప్పని పరిస్థితుల్లో నలుగురైదుగురు కలిసి ద్విచక్రవాహనాలను కర్రలతో మోసుకొని తోగు దాటారు. వరద తగ్గుముఖం పట్టిన తర్వాత యథావిధిగా వాహనాల రాకపోకలు కొనసాగాయి.

పాలెం ప్రాజెక్టుకు జలకళ




పాలెం ప్రాజెక్టులో పైనుంచి చేరిన వరదనీరు, (ఇన్‌సెట్‌లో) గేట్ల పైనుంచి పడుతున్న నీరు

వెంకటాపురం(కె): మండలంలోని మల్లాపురం సమీపంలో నిర్మిస్తున్న పాలెం వాగు ప్రాజెక్టు ఆదివారం జలకళ సంతరించుకుంది. మూడు రోజులుగా కురుస్తున్న వర్షాలకు తోడు చత్తీస్‌గఢ్ రాష్ట్రంలో భారీ వర్షాలకు కురిసి వరదనీరు చేరుకోగా పూర్తిస్థాయిలో నిండింది. దీంతో ప్రాజెక్టుకు ఉన్న నాలుగు గేట్ల పైనుంచి నీరు ఉప్పొంగి ప్రవహిస్తోంది. ప్రాజెక్టు నీటి సామర్థ్యం 0.712 టీఎంసీలు కాగా, ఇన్ ఫ్లో 3169 క్యూసెక్కులు కాగా, ఔట్ ఫ్లో 40 క్యూసెక్కులు ఉంది

కాకతీయుల శిల్పకళా సంపద అద్భుతం

- జయశంకర్ భూపాలపల్లి జిల్లా జేసీ అమయ్‌కుమార్

ఖిలా వరంగల్: కాకతీయుల శిల్పకళా సంపద అద్భుతంగా ఉందని జయశంకర్ భూపాలపల్లి జిల్లా జాయింట్ కలెక్టర్ అమయ్‌కుమార్ అన్నారు. చారిత్రక ప్రసిద్ధి చెందిన ఖిలా వరంగల్ మధ్యకోటను జేసీ ఆదివారం సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మధ్య కోటలోని శిల్పకళా సంపదతోపాటు ఖుష్‌మహల్, రాతి, మట్టికోట అందాలు, ఏకశిల గుట్ట, శృంగారపు బావిని తిలకించారు. కాకతీయుల చరిత్ర, విశిష్టత గురించి కేంద్ర పురావస్తుశాఖ సిబ్బంది ఎండీ.పాషాను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జేసీ అమయ్‌కుమార్ మాట్లాడుతూ కాకతీయుల కళా సంపదను కాపాడుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందని సూచించారు. ఆయన వెంట రెవెన్యూ అధికారులతోపాటు కేంద్ర పురావస్తుశాఖ కోఆర్డినేటర్ శ్రీకాంత్, సిబ్బంది పాల్గొన్నారు.


కాకతీయుల చరిత్ర గురించి తెలుసుకుంటున్న జేసీ అమయ్‌కుమార్

‘ఎస్సార్పీ–3’లో కార్మికుడి దుర్మరణం

గనిలో టబ్బులు మీదపడి రాజయ్య మృతి ● అధికారుల నిర్లక్ష్యంతోనే ప్రమాదం : కార్మిక సంఘాలు

శ్రీరాంపూర్(మంచిర్యాల జిల్లా): శ్రీరాంపూర్ ఏరియాలోని ఎస్సార్పీ(శ్రీరాంపూర్)–3 భూగర్భ గనిలో టబ్బులు మీదపడి ఓ కార్మికుడు దుర్మరణం చెందాడు. తోటి కార్మికుల కథనం ప్రకారం.. చెన్నూరు సమీపంలోని ఎల్లక్కపేటకు చెందిన రత్న రాజయ్య(57)కోల్‌ఫిల్లర్‌గా పనిచేస్తున్నాడు. శనివారం రాత్రి షిఫ్ట్ డ్యూటీకి వచ్చాడు. అతన్ని అధికారులు యాక్టింగ్ ట్రామర్‌గా పనులకు పురమాయించారు. దీంతో అండర్‌గ్రౌండ్‌లోని 6సీమ్ 17 లెవల్ 20 డిప్ 16 క్రాస్ కట్ వద్ద గల జంక్షన్‌లో ట్రామర్‌గా విధులకు వెళ్లాడు. ఆదివారం ఉదయం కొంతసేపు ఐతే పనులు పూర్తవుతాయన్న సమయంలో ప్రమాదానికి గురయ్యాడు. పై నుంచి వచ్చిన టబ్బులను కింద ఉన్న ఖాళీ టబ్బులకు జతచేసి లైన్ మార్చే పనిలో నిమగ్నమై ఉండగా, ఒక్క సారిగా టబ్బులు జారీ అతనిపై పడ్డాయి. ఆ సమయంలో అక్కడ ఇతర కార్మికులెవరూ లేరు. కొద్ది సేపటికి సమీప లెవల్‌లో పని చేస్తున్న కార్మికులు అటు వెళ్తుండగా గమనించి అధికారులకు సమాచారం ఇచ్చారు. వెంటనే రాజయ్యను టబ్బుల కింద నుంచి బయటికి తీసి. రామకృష్ణపూర్ ఏరియా ఆస్పత్రికి తరలిస్తుండగా మార్గమధ్యంలో మృతి చెందాడు. రాజయ్య తలకు, ఛాతీ భాగంలో తీవ్ర గాయాలయ్యాయి. మృతునికి భార్య రాజేశ్వరి, కుమారులు సత్యనారాయణ, సంతోష్, కూతురు సౌందర్య ఉన్నారు. కుటుంబ సభ్యులు, బంధువుల రోదనలు పలువురిని కలచివేశాయి.





రోదిస్తున్న కుటుంబ సభ్యులు (ఇన్‌సెట్) రాజయ్య మృతదేహం

డిపెండెంట్ ఉద్యోగం ఇప్పిస్తాం

విషయం తెలుసుకున్న వెంటనే శ్రీరాంపూర్ జీఎం ఎస్‌డీఎం సుభాని, ఎస్‌ఓటుజీఎం వీపీ సత్యనారాయణ, డీజీఎం(పర్సనల్) చిత్తరంజన్‌కుమార్, ఏజెంట్ విజయ భాస్కర్‌రెడ్డి, మేనేజర్ రమేష్, గని సంక్షేమ అధికారి రాజు ఆస్పత్రికి చేరుకున్నారు. ప్రమాద వివరాలను తోటి కార్మికుల నుంచి అడిగి తెలుసుకున్నారు. వారితో పాటు గుర్తింపు సంఘం టీబీజీకేఎస్ బ్రాంచి ఉపాధ్యక్షుడు కేతిరెడ్డి సురేందర్‌రెడ్డి, నాయకులు బంటు సారయ్య, బండి రమేశ్, మహిపాల్‌రెడ్డి, పానుగంటి సత్తయ్య, నీలం సదయ్య, గోపాల్ ఆస్పత్రి వద్ద మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించి వారి కుటుంబాన్ని అన్ని విధాలా ఆదుకుంటామని హామీ ఇచ్చారు. కంపెనీ నుంచి వచ్చే నష్టపరిహారాలు, డిపెండెంట్ ఉద్యోగం త్వరగా ఇప్పిస్తామన్నారు.

అధికారులపై కేసులు పెట్టాలి: ఏఐటీయూసీ

వీటీసీలో శిక్షణ ఇవ్వకుండా రాజయ్యను యాక్టింగ్ ట్రామర్‌గా విధులకు పంపి అతని మరణానికి అధికారులు కారణమయ్యారని, వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని కార్మిక సంఘాల నేతలు డిమాండ్ చేశారు. ఏఐటీయూసీ కేంద్ర కార్యదర్శులు ముస్కె సమ్మయ్య, పీ భానుదాస్, బ్రాంచి సెక్రెటరీలు ల్యాగల శ్రీనివాస్, కొట్టె కిషన్‌రావు, నాయకులు హన్మంతు, హెచ్ఎమ్మెస్ బ్రాంచి ఉపాధ్యక్షుడు పేరం రమేశ్, కరీముల్లా, గోల్ల సత్యనారాయణ తదితరులు ఏరియా ఆస్పత్రి వద్దకు వచ్చి అధికారులపై మండిపడ్డారు. పని స్థలం వద్ద హ్యాండ్ లివర్లు, ఇతర రక్షణ పని ముట్లు లేవన్నారు. పోస్టుమార్టం కోసం మంచిర్యాల ప్రభుత్వాసుపత్రి వద్దకు తీసుకువచ్చిన రాజయ్య మృతదేహాన్ని ఏఐటీయూసీ ప్రధాన కార్యదర్శి వి సీతారామయ్య సందర్శించారు. రక్షణ చర్యల్లో నిర్లక్ష్యంగా వ్యవహరించి ప్రమాద కారకులైన అధికారులపై డీజీఎంఎస్ విచారణ చేసి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

ఆర్కే–5బీలో కార్మికుడికి తీవ్ర గాయాలు

పరిస్థితి విషమం.. హైదరాబాద్‌కు తరలింపు

శ్రీరాంపూర్(మంచిర్యాల జిల్లా): శ్రీరాంపూర్ డివిజన్‌లోని ఆర్కే–5బీ గనిలో ప్రమాదవశాత్తు యాక్టింగ్ ట్రామర్ దాసరి లచ్చయ్యకు తీవ్ర గాయాలయ్యాయి. కోల్‌ఫిల్లర్‌గా పని చేస్తున్న లచ్చయ్య శనివారం రాత్రి షిఫ్ట్ విధులకు హాజరయ్యాడు. ఆయన్ను అధికారులు యాక్టింగ్ ట్రామర్‌గా విధులకు పంపారు. భూగర్భ గనిలో 4సీమ్ నుంచి 3 సీమ్‌కు వెళ్లేందుకు 10 లెవల్ వద్ద టన్నెల్ కదుతున్నారు. బొగ్గు రవాణ కోసం ట్రాక్‌లైన్ వద్ద విధుల్లో ఉన్న లచ్చయ్యను తాడుతో కాకుండా జామ్‌లతో టబ్బులను పోనివ్వాలని అండర్ మేనేజర్ ఎల్లయ్య ఆదేశాలు ఇచ్చారు. అదే పనిలో ఉండగా ఒక్క సారిగా టబ్బులు జారడంతో వాటిని జామ్‌లతో ఆపబోతూ రోలర్‌పై పడ్డాడు. దీంతో అతని తలకు గాయమైంది. దవడ విరిగింది. వెంటనే ఆయన్ను తోటి కార్మికులు ఉపరితలానికి తీసుకువచ్చి అక్కడి నుంచి రామకృష్ణపూర్ ఏరియా ఆస్పత్రికి తరలించారు. గని మేనేజర్ రాజేందర్, గుర్తింపు సంఘం టీబీజీకేఎస్ బ్రాంచి ఉపాధ్యక్షుడు కేతిరెడ్డి సురేందర్‌రెడ్డి, ఫిట్‌సెక్రెటరీలు నీలం సదయ్య, మహేందర్‌రెడ్డి తదితరులు వైద్యులను ఆయన ఆరోగ్య పరిస్థితిని తెలుసుకున్నారు. పరిస్థితి విషమంగా ఉండటంతో వైద్యులు వెంటనే హైదరాబాద్‌కు రిఫర్ చేశారు.

ఓసీపీ–3లో కాపర్ కేబుల్ చోరీ

ఇటీవల కాలంలో ఐదో ఘటన

యైటింక్లయిన్‌కాలనీ(పెద్దపల్లి జిల్లా): రామగుండం ఏరియా–2 పరిధిలోని ఓసీపీ–3 ప్రాజెక్టులో శనివారం రాత్రి కాపర్ కేబుల్ చోరీకి గురైంది. ప్రాజెక్టులోని డ్రిల్ యంత్రాలకు విద్యుత్ సరఫరా చేసే త్రీకోర్ ఆర్మ్‌డ్ కాపర్‌కేబుల్‌ను గుర్తుతెలియని వ్యక్తులు కత్తిరించుకుని ఎత్తుకెళ్లారు. దీంతో ప్రాజెక్టు క్వారీలోని మూడు డ్రిల్‌యంత్రాలు నిలిచిపోయాయి. గమనించిన అధికారులు ఆదివారం దొంగలించిన కాపర్ కేబుల్ స్థానంలో కొత్తదాన్ని అమర్చి విద్యుత్ సరఫరా పునరుద్ధరించారు. చోరీకి గురైన కేబుల్ విలువ సుమారు రూ. 50వేల వరకు ఉంటుందని భావిస్తున్నారు. కాగా ఇటీవల కాలంలో జరుగుతున్న కాపర్ కేబుల్ చోరీ ఘటనల్లో ఇది ఐదోది.

స్పెషల్ అలవెన్స్‌కు ఒప్పుకోకుంటే సమ్మె

ఏఐటీయూసీ ప్రధాన కార్యదర్శి సీతారామయ్య



మాట్లాడుతున్న వాసిరెడ్డి సీతారామయ్య

శ్రీరాంపూర్, గోదావరిఖని: ఈ నెల 17,18,19వ తేదీల్లో రాంచీలో జరిగిన జేబీసీసీఐ చర్చల్లో పూర్తి స్థాయిలో వేతన ఒప్పందం జరగలేదని, కేవలం మూల వేతనం పెంపుపై మాత్రమే అంగీకారం కుదిరిందని ఏఐటీయూసీ ప్రధాన కార్యదర్శి వి సీతారామయ్య తెలిపారు. ఆదివారం ఆయన మంచిర్యాల జిల్లా శ్రీరాంపూర్ ప్రెస్‌క్లబ్‌లో, పెద్దపల్లి జిల్లా గోదావరిఖనిలో నిర్వహించిన విలేకరుల సమావేశాల్లో మాట్లాడారు. బేసిక్, వీడీఏ, ఎస్‌డీఏ, క్వార్టర్లీ బోనస్‌ను కలుపుకుని 21 శాతం వేతనాల పెంపునకు అంగీకరించినట్లు తెలిపారు. డీపీఈ గైడ్‌లైన్స్ ప్రకారం ఏ ప్రభుత్వ రంగ సంస్థ ఉద్యోగులకైనా 15 శాతం మించి వేతనాలు పెంచరాదని కేంద్ర నిర్ణయం తీసుకుందని తొలుత యాజమాన్యం పేర్కొందని, అయితే తాము ఒప్పుకోలేదన్నారు. దీంతో యాజమాన్యం దిగి వచ్చి 21 శాతం పెంచేందుకు ఒప్పుకుందన్నారు. 9వ వేజ్‌బోర్డులో ఇచ్చిన 4 శాతం స్పెషల్ అలవెన్సును కూడా ఇందులో కలుపుకోవాలని ప్రతిపాదన చేయగా, తాము వ్యతిరేకించామని తెలిపారు. ఈ 4 శాతం అలవెన్సుపై ఈ నెల 24న ఢిల్లీలో సమావేశం జరగనుందన్నారు. ఇందులో 21 శాతంతో సంబంధం లేకుండా 4 శాతం స్పెషల్ అలవెన్సు ఇస్తేనే ఒప్పందంపై సంతకం చేస్తామని లేనియెడల సమ్మె నోటీసు ఇవ్వాలని జాతీయ సంఘాలన్నీ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. 21 శాతం వేతన పెంపు వల్ల మినిమం గ్యారెంటీ బెనిఫిట్ 1వ కేటగిరీ కార్మికునికి రూ. 5140 వస్తుందన్నారు. వేజ్ బోర్డు ఒప్పందాల గురించి తెలియని గుర్తింపు సంఘం టీబీజీకేఎస్ నాయకులకు తమను విమర్శించే అర్హత లేదన్నారు.

లాభాలు తక్కువ చేసి..

సింగరేణి యాజమాన్యం ఆర్థిక సంవత్సరం రూ.395.38 కోట్లు లాభాలు వచ్చాయని తక్కువ చేసి ప్రకటించిందని సీతారామయ్య ఆరోపించారు. 2015–16 ఆర్థిక సంవత్సరంలో 60.3 మిలియన్ టన్నులు బొగ్గు ఉత్పత్తి చేస్తే రూ.1,066.13 కోట్ల లాభం వచ్చిందని, కానీ ఈసారి 61.34 మిలియన్ టన్నులు ఉత్పత్తి జరిగిందని, సింగరేణి పవర్‌హౌస్‌లో వచ్చిన రూ.235 కోట్లు కూడా కలిపారని, అలాంటి సమయంలో ఇంత తక్కువగా లాభం ఎలా వస్తుందని ఆయన ప్రశ్నించారు. కార్మికులకు లాభాల్లో వాటా చెల్లించాల్సి వస్తుందనే కారణంతో లాభాలు తక్కువగా ప్రకటించిందని ఆరోపించారు. నాయకులు ముస్కె సమ్మయ్య, ల్యాగల శ్రీనివాస్, కొట్టె కిషన్‌రావు, వేణుమాధవ్, భీంరాజు, మిర్యాల రంగయ్య, డి.శేషయ్య, వేల్పుల నారాయణ, మద్ది ఎల్లయ్య పాల్గొన్నారు.

‘1997’ డిపెండెంట్లకు న్యాయం చేయాలి

రుద్రంపూర్(భద్రాద్రి కొత్తగూడెం): 1997 డిపెండెంట్లకు న్యాయం చేయాలని డిపెండెంట్ ఫోరం నాయకులు విజ్ఞప్తి చేశారు. సింగరేణి ప్రధాన కార్యాలయం ఎదుట ఉన్న తెలంగాణ తల్లి చమన్‌లో ఆదివారం వీఆర్ఎస్ ఫోరం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ సింగరేణి యాజమాన్యం తమను ఉద్యోగాలకు ఎంపికచేసి మెడికల్ టెస్ట్‌కు పంపించి, ఫిట్ ఆర్డర్ కూడా అందజేసి, ఉద్యోగాలు ఇచ్చినట్లే ఇచ్చి మరలా ఉద్యోగాలు జీవో మారిందని ఉద్యోగాలు లేవని చెప్పి తమకు తీవ్రంగా అన్యాయం చేసిందని ఆవేదన వ్యక్తం చేశారు. డిపెండెంట్ ఫోరం నాయకులు వల్లాల వెంకటేశ్వర్లు, ఆవుల అంజయ్య, కూరపాటి భాస్కర్, సారయ్య, అనుమాల రవికుమార్, జి మదన మోహన్, వెంకటరాజం, బన్నీ తదితరులు పాల్గొన్నారు.

28 ఏళ్లుగా ఒకే డిజిగ్నేషన్

ప్రమోషన్ కల్పించాలని కార్మికుడి వేడుకోలు



చాల్లేటి దేవేందర్

రుద్రంపూర్(భద్రాద్రి కొత్తగూడెం): సింగరేణిలో ఓ కార్మికుడు 28 సంవత్సరాలుగా ఒకే డిజిగ్నేషన్‌లో కొనసాగుతున్నాడు. కనీసం సర్వీస్ లింక్‌డ్ ప్రమోషన్, అలవెన్స్‌లు కూడా రావడంలేదు. ఏరియాలోని కొందరు అధికారులు పదోన్నతిని అడ్డుకుంటున్నారని ఆరోపిస్తున్నాడు. బాధితుడు చాల్లేటి దేవేందర్ (ఈసీ నంబర్ 4030073) తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. 1989 సంవత్సరంలో కేటగిరీ–1 (ఎలక్ట్రీషియన్ ట్రైనీగా) మణుగూరు ఏరియాలోని ప్రకాశంఖని–2 ఇంక్లైన్‌లో ఉద్యోగంలో చేరాడు. 1991లో గోదావరిఖనికి, అక్కడి నుంచి 1995లో కొత్తగూడెం ఏరియాకు బదిలీపై వచ్చాడు. ఈ క్రమంలో 2013 సంవత్సరంలో రోడ్డు ప్రమాదానికి గురై కుడికాలు రెండు వేళ్ల విరిగిపోయాయి. దీంతో 9 నెలలు సిక్‌లోనే ఉన్నాడు. అండర్‌గ్రౌండ్ నుంచి సర్ఫేస్‌కు దరఖాస్తు పెట్టుకోగా డిప్యూటేషన్‌పై ఏరియా వర్క్‌షాప్‌నకు పంపించారు. ఈ క్రమంలో ప్రతిమూడు నెలలకు ఒక పర్యాయం ఎక్స్‌టెన్షన్ (పొడిగింపు) ఇస్తున్నారు. కాలుకు దెబ్బతగిలి ఉండటంతో భూగర్భ గనిలో పనిచేయలేనని, తనను సర్ఫేస్‌కు బదిలీ చేయాలని ఎన్నోమార్లు వేడుకున్నా అధికారులు కనికరం చూపడం లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నాడు. 2000 సంవత్సరం నుంచి వరుసగా తనకంటే జూనియర్స్‌కు, సబ్‌జూనియర్స్‌కు ప్రమోషన్‌లో అవకాశం కల్పించారు కానీ, తనకు మాత్రం అవకాశం కల్పించలేదని వాపోతున్నాడు.

గ్రేడ్స్‌కూడా రాకుండా నిలుపుదల చేశారు

2000 సంవత్సరం నుంచి వరుసగా నాలుగుసార్లు ఈపీ ఎలక్ట్రీషియన్ పరీక్ష రాశాను. ప్రాక్టికల్ పరీక్షలో సైతంనైపుణ్యాన్ని కనబరిచాను. నాకు సర్వీస్ లింక్‌డ్ ప్రమోషన్ పాలసీ ప్రకారం ప్రతి ఏడు సంవత్సరాలకు గ్రేడ్ మారుస్తూ, ప్రమోషన్ కల్పించి వేతనంలో కూడా కొంత మార్పు చేయాలి. 2000 సంవత్సరంలో డీ గ్రేడ్, 2007లో సీ గ్రేడ్, 2014లో బీ గ్రేడ్ రావాల్సిఉంది. నా కంటే జూనియర్స్‌కు, సీనియర్స్‌కు అండర్‌గ్రౌండ్‌లో పనిచేసేవారికి విధిగా ప్రమోషన్‌లు వస్తున్నాయి. నున్న మాత్రం ఉద్యోగంలో చేరిన నాటి నుంచి ఒకే గ్రేడ్‌లో పనిచేయిస్తున్నారు. సింగరేణి డైరెక్టర్లకు ఎన్నోమార్లు విన్నవించా. – దేవేందర్

బురదమయం..



కాటారం: మండల కేంద్రంలోని రెండో వార్డు రోడ్డు పరిస్థితి అధ్వానంగా తయారైంది. చిన్నపాటి వర్షానికే రోడ్డు బురదమయంగా మారిపోతుంది. అంతేకాకుండా వర్షపు నీరు నిలిచి కుంటను తలపిస్తోంది. అధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించి రహదారి నిర్మించాలి.
పంపినవారు: రెండో వార్డు కాలనీవాసులు, కాటారం

వాట్సప్ చేయండి.. మీ ప్రాంతంలో ఉన్న సమస్యను, దానికి సంబంధించిన ఫొటోను మాకు వాట్సప్‌లో షేర్ చేయండి. ఆ సమస్య ఎప్పటి నుంచి ఉందో రాయండి. వాటిని ప్రచురించి సమస్య పరిష్కారానికి 'సాక్షి' కృషి చేస్తుంది. పంపిన వారి పేరు, ఫొటో ప్రచురిస్తాం.
మా నంబర్ : 9963302807

'జలమణి' జాడేదీ..?

- విద్యార్థులకు అందని మంచినీరు
- మరమ్మతులకు నోచుకోని వాటర్ ప్లాంట్ యంత్రాలు
- నీరుగారుతున్న ప్రభుత్వ లక్ష్యం



నిరుపయోగంగా వాటర్ ప్లాంట్



బోరింగ్ వద్ద ప్లేట్లు కడుక్కుంటున్న విద్యార్థులు

మల్హర్: ప్రభుత్వ పాఠశాలల్లో చదివే ప్రతి విద్యార్థికి సురక్షితమైన మంచి నీటిని అందించాలనే ఉద్దేశంతో ప్రభుత్వం 2004లో జలమణి పథకాన్ని ప్రారంభించింది. ప్రతి పాఠశాలకు ఒక హెచ్‌పీ మోటారు, సింథటిక్ ట్యాంకు కొనుగోలుకు రూ 40వేల నిధులను విడుదల చేసింది. కాంట్రాక్టు పనులను ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులు పర్యవేక్షించేలా ప్రభుత్వం చర్యలు చేపట్టింది. కానీ ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులు మాత్రం ఎలాంటి చర్యలు తీసుకోకుండా కాంట్రాక్టర్లకు బిల్లు అందజేశారని ఆరోపణలు వినిపిస్తున్నాయి. దీంతో జలమణి పథకం మున్నాళ్ల ముచ్చటగా మారింది. పాఠశాల విద్యార్థులు, ఉపాధ్యాయులకు తాగునీటి సమస్య నేటికీ తీరడం లేదు.

ఇబ్బందులుపడుతున్న విద్యార్థులు..
మధ్యాహ్న భోజనం కోసం విద్యార్థులు ఇంటి నుంచి బాటిళ్లలో తెచ్చుకున్న నీటిని తాగుతున్నారు. మరికొందరు పాఠశాల సమీపంలో ఉన్న చేతిపంపులను ఆశ్రయిస్తున్నారు. కనీసం పేట్లు కడగటానికి కూడా పాఠశాలల్లో నీళ్ల లేని పరిస్థితి నెలకొంది. కొన్ని పాఠశాలల్లో మాత్రం బోర్లు ఉన్నప్పటికీ మరమ్మతులకు నోచుకోకపోవడంతో అవి నిరుపయోగంగా మారాయి. దీంతో పాఠశాల విద్యార్థులకు రక్షిత మంచినీరు అందక రోగాల బారిన పడుతున్నారు. మండల పరిధిలో 37 పాఠశాలలు ఉన్నాయి. అందులో 10 పాఠశాలలకు జలమణి పథకం కింద నిధులు మంజూరయ్యాయి. కానీ తాడిచర్ల జిల్లా పరిషత్ పాఠశాలలో మినహా ఏఒక్క పాఠశాలలో కూడా పథకం అమలుకు నోచుకోవడం లేదు. పథకం ప్రారంభించి 12 సంవత్సరాలు గడుస్తున్నా ఇప్పటి వరకు అధికారులు ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదు. దీంతో విద్యార్థులకు తాగునీటి అవస్థలు తప్పడం లేదు. ఇప్పటికైనా అధికారులు స్పందించి తాగునీటి సౌకర్యాన్ని కల్పించాల్సిన అవసరం ఉంది.

వేడుకలను ప్రశాంతంగా నిర్వహించుకోవాలి

డీఎస్పీ కేఆర్‌కే ప్రసాద్‌రావు



సమావేశంలో మాట్లాడుతున్న డీఎస్పీ ప్రసాద్‌రావు

కాటారం: గణపతి నవరాత్రి ఉత్సవాల్లో ఎలాంటి అవాంఛనీయ ఘటనలకు చోటివ్వకుండా ప్రశాంతంగా నిర్వహించుకోవాలని కాటారం డీఎస్పీ కేఆర్‌కే ప్రసాద్‌రావు అన్నారు. వినాయక నవరాత్రి ఉత్సవాలు, బక్రీద్ పండుగ వేడుకలపై ఆదివారం మండల కేంద్రంలోని పోలీస్‌స్టేషన్‌లో ప్రజాప్రతినిధులు, ఉత్సవ కమిటీలు, మత పెద్దలతో శాంతి సమావేశాన్ని నిర్వహించారు. వేడుకల నిర్వహణపై పలు సూచనలు, సలహాలు అందజేశారు. ఈ సందర్భంగా డీఎస్పీ మాట్లాడారు. వినాయక చవితి, బక్రీద్ పండుగలను ప్రతి ఒక్కరూ సోదరభావంతో నిర్వహించుకోవాలని సూచించారు. ఎలాంటి విద్వేషాలకు చోటివ్వద్దని సూచించారు. వినాయక ఉత్సవాల పేరిట అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడాలని చూస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. గ్రామాల్లో అపరిచిత వ్యక్తులు సంచరిస్తే తమకు సమాచారం అందించాలని కోరారు. సమావేశంలో సీఐ శంకర్‌రెడ్డి, ఎస్సైలు టి.కిరణ్, శ్రీనివాస్, రాజు, ప్రజాప్రతినిధులు, మత పెద్దలు పాల్గొన్నారు.

లోకల్ వాయిస్

మట్టి గణనాథులను ఏర్పాటు చేయాలి



కాటారం: వినాయక చవితిని పురస్కరించుకొని ప్రతి గ్రామంలో మట్టి వినాయకులను ఏర్పాటు చేసుకోవాలి. పాస్టర్ ఆఫ్ ప్యారిస్‌తో చేసిన విగ్రహాల ద్వారా పర్యావరణానికి హానికలుగుతుంది. చిన్నవైనప్పటికీ సాధ్యమైనంత వరకు మట్టి విగ్రహాలనే ప్రతిష్ఠిద్దాం.

- గైని రమేష్, సాత్విక స్వచ్ఛంద సంస్థ కార్యదర్శి, కాటారం

న్యూస్ బాక్స్

పైప్‌లైన్ పనులతో ఇక్కట్లు



బురదమయంగా మారిన రహదారి

మహాముత్తారం: మండలంలోని కొర్లకుంట శ్రీపాదకాలనీ గుండా మిషన్ భగీరథ పైప్‌లైన్ నిర్మాణ పనులు చేపడుతున్నారు. దీంతో ప్రధాన రహదారి వెంట తీసిన గుంతలను సరిగా పూడ్చడం లేదు. దీంతో ప్రజలు నడవలేని పరిస్థితి నెలకొంది. అధికారులు స్పందించి మట్టిని తొలగించి ప్రజలకు ఇబ్బంది కలగకుండా చేయాలని గ్రామస్తులు కోరుతున్నారు.

సన్నబియ్యం పేరుతో మోసం



బియ్యాన్ని చూపిస్తున్న బాధితులు

కాళేశ్వరం: మహదేవపూర్ మండలం కాళేశ్వరంలోని మజీద్‌పల్లికి చెందిన వృద్ధురాలు ఆజమ్మను గుర్తుతెలియని వ్యక్తులు సన్న బియ్యం అని చెప్పి దొడ్డు బియ్యం విక్రయించి ఉడాయించారు. ఆదివారం సాయంత్రం గుర్తుతెలియని నలుగురు వ్యక్తులు సన్నబియ్యం రూ. 800లకు 25కిలోలు ఇస్తామని నమ్మబలకడంతో మజీద్‌పల్లికి చెందిన ఆజమ్మ తక్కువకు సన్నబియ్యం లభిస్తున్నాయని సంతోషించి 2 క్వింటాళ్ల బియ్యాన్ని కొనుగోలు చేసింది. కొనుగోలుకు ముందు 8బస్తాల బియ్యం సంచులు ఉండగా అందులోని ఒక సంచిలోంచి సన్న బియ్యాన్ని మోసగాళ్లు చూపించి అమ్మారు. వారు వెళ్లాక చూస్తే 7బస్తాల్లో దొడ్డు బియ్యం ఉన్నాయి.దీంతో వృద్ధురాలు లబోదిబోమంది.

మరిన్ని జోన్ వార్తలు 12వ పేజీలో

శరణం భజే గణేశా..



కాటారం: వినాయక చవితి పర్వదినం సమీపిస్తుండటంతో మండల కేంద్రంలో అందమైన గణనాథుల విగ్రహాలు అమ్మకానికి సిద్ధంగా ఉన్నాయి. కాటారంలో అనేక రూపాల్లో తయారు చేయబడిన గణనాథుడి విగ్రహాలు అందుబాటులో ఉన్నాయి.



మన కాటారం
సాక్షి జయశంకర్
సోమవారం । ఆగస్టు । 21 । 2017

వెండి తెర



భూపాలపల్లి:
ఊర్వశి థియేటర్ – జయ జనకీ నాయక
ఆనంద్ థియేటర్ – నేనే రాజు నేనే మంత్రి

గణపురం:
శ్రీనివాస – జయ జానకీ నాయక

చెల్పూరు:
అన్నపూర్ణ – జయ జానకీ నాయక

దేవాలయాల ఆవరణల్లో మొక్కలు నాటాలి

చిట్యాల: గ్రామాల్లోని దేవాలయాల ఆవరణల్లో భక్తులకు నీడ నిచ్చేందుకు మొక్కలు నాటాలని సీఐ గంద్రతి మోహన్ అన్నారు. మండలంలోని ఒడితల గ్రామం లోని శివాలయం, శ్రీవేణుగోపాలస్వామి ఆలయంలో ఆదివారం పోలీసుల ఆధ్వ ర్యంలో 100 మొక్కలు నాటారు. కార్యక్ర మంలో సెకండ్ ఎస్సై స్వామి, గ్రామ సర్పంచ్ పట్టెం సరోజన, ఎంపీటీసీ సభ్యు రాలు రాసూరి ప్రమీల, నాయకులు మొగిలి, శంకరయ్య, శ్రీనివాస్, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

'శంఖారావానికి' తరలిన ఉద్యోగులు

రేగొండ: సీపీఎస్‌ను రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ హైదరాబాద్‌లో ఆదివారం జరిగిన శంఖారావానికి మండలం నుంచి ఉపాధ్యాయులు, ఇతర ఉద్యోగులు తరలివె ళ్లారు. ఈ సందర్భంగా సీపీఎస్ జిల్లా ఉపా ధ్యక్షుడు సుదల సాంబమూర్తి మాట్లాడారు. సీపీఎస్‌తో రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగుల జీవితాలను దుర్భరం చేయాలని యోచిస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. పాత పింఛన్ విధానంతోనే రాష్ట్ర ఉద్యోగు లకు న్యాయం జరుగుతుందని తెలిపారు. కార్యక్రమంలో సీపీఎస్ మండల అధ్యక్షుడు కిరణ్‌కుమార్, అనిల్‌కుమార్, నాగరాజు, భద్రయ్య పాల్గొన్నారు.

ప్రభుత్వం రైతుల ఆగ్రహానికి గురికాక తప్పదు

రేగొండ: ఎన్నికల సమయంలో టీఆర్ఎస్ ప్రభుత్వం రైతుల రుణాలను మాఫీ చేస్తా మని చెప్పి మరింత అప్పుల ఊబిలోకి రైతు లను నెట్టిందని, ప్రభుత్వం రైతుల ఆగ్ర హానికి గురికాక తప్పదని టీడీపీ మండల అధ్యక్షుడు గుటోజు కిష్టయ్య అన్నారు. మండల కేంద్రంలో ఆయన ఆదివారం విలే కరులతో మాట్లాడారు. టీడీపీ జిల్లా అధ్య క్షుడు గండ్ర సత్యనారాయణరావు రైతులు, ప్రజా సమస్యలపై చేస్తున్న పాదయాత్రలో ప్రజల ఆదరణ చూసి ఓర్వలేక విమర్శలు చేయడం సరికాదు అన్నారు. నడిపెల్లి రామారావు, తెలుగు యువత రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అల్లం శ్రీనివాస్, మండల ప్రధాన కార్యదర్శి ఎడ్ల మల్లారెడ్డి, గైకోటి రవి, ముడుతనపెల్లి శంకరయ్య, శ్రీను, మాజీ సర్పంచ్ రాంబాబు, మండల కేంద్ర గ్రామ కమిటీ అధ్యక్షుడు రోంటాల సదానందం, మేకల భిక్షపతి తదితరులు పాల్గొన్నారు.

ఆహ్లాదం..



మహాముత్తారం: రహదారులు నిర్మాణ అనంతరం అటవీశాఖ ద్వారా రహదారులకు ఇరువైపులా మొక్క లను పెంచారు. మండలంలోని నిమ్మగూడెం, యామన్‌పల్లి, జీలపల్లి, మాదారం, పోలారం, మహబూబ్ పల్లి వెళ్లే రహదారి వెంట చెట్లు ఏపుగా పెరిగి ఆహ్లాదాన్ని పంచుతున్నాయి.

ఘనంగా రాజీవ్‌గాంధీ జయంతి

కాటారం: భారత మాజీ ప్రధాని రాజీవ్‌గాంధీ జయంతి వేడుకలను ఆదివారం మండల కేంద్రంలోని ప్రధాన కూడలిలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. రాజీవ్ గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. కాంగ్రెస్ పార్టీ జెడ్పీ ఫ్లోర్ లీడర్ చల్ల నారాయణరెడ్డి మాట్లాడారు. ప్రధానిగా రాజీవ్‌గాంధీ దేశానికి ఎనలేని సేవ లందించారని పేర్కొన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు వేము నూరి ప్రభాకర్‌రెడ్డి, యూత్ అధ్యక్షుడు చీమల సందీప్, సర్పంచ్ కొర్ర మనోహర్‌నాయక్, ఎంపీటీసీలు పంత కాని సమ్మయ్య, నర్సింగరావు, పట్టణ అధ్యక్షుడు మంత్రి నరేష్, నాయకులు బండి రమేష్, చీర్ల తిరుప తిరెడ్డి, బుర్రి రాజేష్, బండారి శ్రీధర్, మనోహర్, అంగ జాల అశోక్, రామిళ్ల కిరణ్, మేడిపల్లి కిరణ్, కడారి విక్రమ్, రాజు, బోడ తిరుపతి తదితరులు పాల్గొన్నారు.



కాటారం: కేక్ కట్ చేస్తున్న కాంగ్రెస్ నాయకులు

మల్హర్: మండలంలోని కొయ్యూర్ ప్రధాన కూడలిలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు బడి తల రాజయ్య, మాజీ జెడ్పీటీసీ కొండ రాజమ్మ, నాయ కులు సుంక వెంకటి, జంగిడి బాపు, జంగిడి సమ్మయ్య, విజయగిరి సమ్మయ్య, కమాలొద్దీన్, నర్సయ్య, అయ్యూబ్, తదితరులు పాల్గొన్నారు.

'శిలాఫలకాలే అభివృద్ధికి సూచికలా?'

భూపాలపల్లి రూరల్: శిలాఫలకాలే అభివృద్ధికి సూచికలా అని 19 వార్డు యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు చిత్తారి రాకేష్ అన్నారు. నగర పంచాయతీ పరిధిలోని కాసీంపల్లిలో ఆదివారం సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. టీఆర్ఎస్ ప్రజాప్రతినిధులు, అధికారులు గ్రామాల్లో పర్యటించి సమస్యలను పరిష్క రించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలోయూత్ నాయ కులు హరీష్, మహేశ్, రాజు, యాకుబ్ పాల్గొన్నారు.

సమత సైనిక్ దళ్ వార్డు కమిటీలు

భూపాలపల్లి రూరల్: భూపాలపల్లి సమత సైనిక్ దళ్ వార్డు కమిటీ ఎన్నికను ఆ సంఘం టౌన్ అధ్యక్షుడు దుర్గం భిక్ష పతి ఆధ్వర్యంలో పట్టణంలోని 15, 17, 18వ వార్డు కమిటీ లను ఎన్నుకున్నట్లు ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. 15వార్డు అధ్యక్షుడిగా బొడ్డు కృష్ణమూర్తి, ఉపాధ్యక్షుడిగా సతీష్, కార్యదర్శిగా లక్ష్మీస్వామి, కోశాధికారిగా కృష్ణస్వా మి, 17వార్డు అధ్యక్షుడిగా కోడి సతీష్‌కుమార్, ఉపాధ్యక్షుడి గా రాజు, ప్రధాన కార్యదర్శిగా ప్రవీణ్, కార్యదర్శిగా వరు ణ్, కోశాధికారిగా చందర్, 18వార్డు అధ్యక్షుడిగా సారన్న, ఉపాధ్యక్షుడిగా శివశంకర్, ప్రధానకార్యదర్శిగా శంకర్, కార్యదర్శిగా గోపీ, రాకేష్ ఎన్నికైనట్లు వివరించారు.

వ్యక్తిపై కేసు నమోదు

రేగొండ: మండల కేంద్రం శివారు గ్రామమైన పెద్దంపల్లి గ్రామంలో గుట్కాలు అమ్మిన ఎండీ.రాజ్‌మహ్మద్‌పై కేసు నమోదు చేసినట్లు ఎస్సై సదాకర్ ఆదివారం తెలిపారు. ఆయన తెలిపిన వివరాలు ప్రకారం ఎండీ.రాజ్‌మ హ్మద్ అంబార్, గుట్కాలను అమ్ముతున్నాడని పేర్కొన్నారు. కార్యక్రమంలో సిబ్బంది రమేష్, శశికుమార్ తదితరులు ఉన్నారు.

ఎన్నికలు చట్టబద్ధంగా నిర్వహించుకోవాలి

గణపురం: గణపురం మత్స్య పారిశ్రామిక సహకార సంఘం ఎన్నికల్లో చట్ట వ్యతిరేక చర్యలు చేపట్టితే కఠిన చర్యలు తీసు కుంటామని ములుగు డీఎస్పీ దక్షిణమూర్తి హెచ్చరించారు. స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఆదివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావే శంలో ఆయన మాట్లాడారు. కట్టుదిట్టమైన భద్రత చర్యలు చేపట్టినట్లు పేర్కొన్నారు. ములుగు సీఐ సాయిరమణ, తదితరులున్నారు.

బీఎంఎస్ బ్రాంచి కమిటీ

కోల్‌బెల్ట్: బీజేపీ అనుబంధ కార్మిక సంఘం బీఎంఎస్ భూపాలపల్లి బ్రాంచి కమిటీ ఎన్నిక ఆదివారం పట్టణంలో జరిగింది. బ్రాంచి ఉపాధ్యక్షులుగా బుర్ర సారయ్య, ఆర్గనైజింగ్ సెక్రటరీగా నల్లపు రాజశేఖర్‌రెడ్డి ఎన్నికైనట్లు బీఎంఎస్ జిల్లా అధ్యక్షుడు కొండపాక సాంబయ్యగౌడ్ ప్రకటించారు. కార్యక్రమంలో నాయకులు దొంగల రాజేందర్, బట్టు రవి, భగవాన్‌దాస్, పులి సంపత్, ఇందుపల్లి అరుణ్‌కుమార్, లింగాల రవికుమార్, బండి శ్రీనివాస్, భగత్ విద్యాసాగర్, మాచనవేని రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

ప్లేడేలను అమలు చేయాలి

కోల్‌బెల్ట్: నూరుశాతం ఉత్పత్తి నమోదు చేస్తున్న కేటీకే ఓసీపీ కార్మికులకు ప్లేడే లను అమలు చేయాలని సింగరేణి కాలరీస్ స్టాఫ్ అండ్ వర్కర్స్ యూనియన్ (ఐఎన్‌టీయూసీ)భూపాలపల్లి బ్రాంచి ఉపాధ్యక్షుడు రత్నం సమ్మిరెడ్డి డిమాండ్ చేశారు. పట్టణంలోని బ్రాంచి కార్యాలయంలో ఆదివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఏరియాలోని ఇతర గనుల కన్నా ఓసీపీ కార్మికులు అధికంగా బొగ్గును ఉత్పత్తి చేస్తూ సంస్థకు లాభాలను తీసుకరావటం జరుగుతోందన్నారు. అదే విధంగా ఓసీపీలోని అన్ని కేటగిరీలకు చెందిన కార్మికులకు రెయిన్ కోటులను అందజేయాలని, కేటీకే ఓసీపీ–1లో పని చేస్తున్న వారందరినీ ఓసీపీ–2కు బదిలీ చేయాలని సమ్మిరెడ్డి కోరారు. సమావేశంలో నాయకులు జోగ బుచ్చయ్య, షేక్ హుస్సేన్, ధరియా సింగ్, మధుకర్‌రెడ్డి, కానుగుల బుచ్చయ్య, దాసరి శ్రీనివాస్, సమ్మయ్య, క్రిష్ణమూర్తి, రాజేశ్వర్‌రావు, బండి శ్రీనివాస్, రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

'పోరాటాలను తాకట్టుపెట్టిన జాతీయ సంఘాలు'

కోల్‌బెల్ట్: కార్మిక వర్గ పోరాటాలను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు జాతీయ సంఘాలు తాకట్టుపెట్టాయని తెలంగాణ సింగరేణి ఉద్యోగుల సంఘం కేంద్ర కమిటీ ఉపాధ్యక్షుడు కామెర గట్టయ్య ఆరోపించారు. పట్టణంలోని బ్రాంచి కార్యాలయంలో ఆదివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. దేశంలోని బొగ్గురంగ పరిశ్రమలో పని చేస్తున్న కార్మికుల వేత నాలను పెంచడంలో జాతీయ సంఘాలు విఫలమవుతున్నాయన్నారు. 10వ వేతన ఒప్పందంలో కార్మికులకు మెరుగైన వేతనాలను సాధిస్తామని ప్రక టించిన జాతీయ సంఘాలు కేవలం 21 శాతం పెంచుటానికి కోలిండియా యాజమాన్యం ప్రతిపాదించగా ఆమోదించడం సరికాదన్నారు. ఈనెల 24న జరిగే సమావేశంలో జాతీయ సంఘాలు 30 శాతంకు తగ్గకుండా వేతనాల పెంపునకు కృషి చేయాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో గనుల వద్దకు వచ్చే జాతీయ సంఘాల నాయకులను నిలదీయాలని గట్టయ్య కార్మికలను కోరారు. రాజు, శ్రీనివాస్, జనార్దన్, బాపు, తదితరులు పాల్గొన్నారు.

ఇంటర్వ్యూ

అంశం: ఎంఆర్ టీకాలు
పేరు: ఉమాదేవి, వైద్యాధికారి, కాటారం

కాటారం:

ప్రశ్న: మండలంలో మీజిల్స్, రుబెల్లా టీకాల కార్యక్రమం ప్రారంభ మైందా?

జవాబు: మండలంలో ఈ నెల 17 నుంచి ఎంఆర్ వ్యాక్సినేషన్ కార్యక్ర మాన్ని ప్రారంభించాం.

ప్రశ్న: మండలంలో ఎంత మంది చిన్నారులను గుర్తించి ఎంఆర్ టీకాలు ఇవ్వనున్నారు?

జవాబు: మండలంలో 10405 మంది 9 నెలల నుంచి 15 సంవత్సరాల వయస్సు గల వారు ఉన్నారు. వీరికి ఎంఆర్ టీకాలు అందజేస్తున్నాం.

ప్రశ్న: వ్యాక్సినేషన్ కోసం ఎన్ని బృందాలను ఏర్పాటు చేశారు?

జవాబు: మండలంలో 136 బృందాలను ఏర్పాటు చేసి వ్యాక్సినేషన్ కొనసాగిస్తున్నాం.

ప్రశ్న: ఇప్పటి వరకు ఎంత మందికి ఎంఆర్ టీకాలు అందజేశారు?

జవాబు: సుమారు 4 వేల మందికి టీకాలు అందజేశాం. మిగితా వారికి నిర్ణిత గడువులోగా వ్యాక్సినేషన్ చేస్తాం.



ఆస్పత్రి ఎదుట రోడ్డు అస్తవ్యస్తం



ములుగు రూరల్: మండలకేంద్రంలోని ఏరియా ఆస్పత్రి ప్రధాన గేటు ఎదుట దారి అస్తవ్యస్తంగా మారింది. గేటు ముందు నీరు నిల్వ ఉండడంతో ఆస్పత్రికి వచ్చే రోగులు ఇబ్బందులు పడుతున్నారు. వర్షపు నీరు నిల్వ ఉండి రోడ్డు బురదమయంగా మారడంతో నడిచే పరిస్థితి లేకుండా పోయింది. పంచాయతీ అధికారులు స్పందించి ఆస్పత్రి వద్ద నిలిచిన నీటిని డ్రెయినేజీలోకి మళ్లించాలి.

– సింగరవేన వేణు, ములుగు

వాట్సప్ చేయండి..

మీ ప్రాంతంలో ఉన్న సమస్యను, దానికి సంబంధించిన ఫొటోను మాకు వాట్సప్‌లో షేర్ చేయండి. ఆ సమస్య ఎప్పటి నుంచి ఉందో రాయండి. వాటిని ప్రచురించి సమస్య పరిష్కారానికి 'సాక్షి' కృషి చేస్తుంది. పంపిన వారి పేరు, ఫొటో ప్రచురిస్తాం.

మా నంబర్ : 9705074445

భారీ వర్షానికి నేలకూలిన ఇల్లు



కూలిన ఇంటి వద్ద కూర్చున్న బాధితులు

ములుగు రూరల్: మండలంలోని కాశిందేవిపేటలో శనివారం రాత్రి కురిసిన భారీ వర్షానికి తుట్ట మహేందర్‌కు చెందిన పెంకుటిళ్లు పూర్తిగా నేలమట్టమైంది. ఇంటి గోడ కూలడంతో అప్రమత్తమయిన మహేందర్ కుటుంబ సభ్యులతో బయటకు పరిగెత్తారు. మహేందర్ తల్లికి స్వల్ప గాయాలయ్యాయి. ఇంట్లో వస్తువులన్నీ పూర్తిగా ధ్వంసమయ్యాయి. గ్రామస్తులు రెవెన్యూ అధికారులకు సమాచారం ఇవ్వగా అధికారులు సర్వే చేసి వివరాలు నమోదు చేసుకున్నారు.

సమాచారం

ములుగు: మండలకేంద్రంలోని 100 పడుకల ఏరియా ఆస్పత్రిలో ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు ఓపీ సేవలు ఉంటాయి. ఎమర్జెన్సీ సేవలు 24 గంటలు అందుబాటులో ఉంటుంది. ఓపీ సేవలో ముగ్గురు, వార్డు డ్యూటీలో ఒక డాక్టర్ అందుబాటులో ఉంటారు.

గ్యాస్ సమాచారం

లక్ష్మీగ్యాస్ ఏజెన్సీ పరిధిలో ఆదివారం వరకు బుకింగ్ చేసుకున్న వినియోగదారులకు సోమవారం గ్యాస్ సరఫరా ఉంటుంది. ములుగు, వెంకటాపురం, గోవిందరావుపేట మండల వినియోగదారులకు సరఫరా ఉంటుంది. బుకింగ్ కోసం వినియోగదారులు 9666012345కి ఇతర సమస్యల కోసం కార్యాలయంలో సంప్రదించాలి.

బస్సులు ఎరగని ఏజెన్సీపల్లెలు

- పది సంవత్సరాలుగా ఆర్టీసీ బస్సుల నిలిపివేత
- ప్రైవేటు వాహనాలను ఆశ్రయిస్తున్న ప్రజలు
- పట్టించుకోని అధికారులు, ప్రజాప్రతినిధులు



ప్రైవేటు వాహనంపై ప్రమాదకరంగా ప్రయాణిస్తున్న దృశ్యం

వెంకటాపురం(కె):

ఏజెన్సీ గ్రామాలకు బస్సు సౌకర్యం లేక ప్రయాణికులు ఇబ్బంది పడుతున్నారు. తప్పనిసరి పరిస్థితుల్లో ప్రైవేటు వాహనాలను ఆశ్రయించాల్సి వస్తోంది. ఇదే అదునుగా భావిస్తున్న ప్రవేటు వాహనదారులు భారీగా దండుకుంటున్నారు. పరిమితికి మించి ప్రయాణికులను ఎక్కించుకుంటూ ప్రమాదభరితంగా రావాణా కొనసాగిస్తున్నారు. మండలంలోని చిరుతపల్లి, బర్లగూడెం, మరికాల, ఏడుచర్లపల్లి గ్రామాలకు రోడ్డు సౌకర్యం ఉన్నప్పటికీ ఈ గ్రామాలకు బస్సు సౌకర్యం లేదు. రోడ్డు సరిగా లేనప్పుడు బస్సులు నడిచాయని, రోడ్లు సక్రమంగా ఉన్నప్పుడు ఆర్టీసీ అధికారులు సర్వీసులను నిలిపివేశారని స్థానికులు వాపోతున్నారు. పది సంవత్సరాల నుంచి అధికారులు బస్సు సర్వీసులను నిలిపివేయడంతో ఏజెన్సీ గ్రామాల అభివృద్ధికి ఇది ఆటంకంగా మారిందని ప్రజలు చెబుతున్నారు. బస్సులు, కళాశాలలకు వెళ్లే విద్యార్థులు బస్సులు లేక పోవటంతో ఇబ్బందులు పడుతున్నారు. బస్సుల వచ్చే గ్రామాల వరకు ఆటోల్లో ప్రయాణించి బస్సు ఎక్కాల్సి వస్తోందని విద్యార్థులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఎన్నికల సమయంలో హామీలు గుప్పించే నాయకులు సైతం బస్సులు వేసేందుకు కృషి చేయడం లేదు. అధికారులు, నాయకులు స్పందించి బస్స సౌకర్యం లేని గ్రామాలకు సర్వీసులను కొనసాగించి రావాణా సౌకార్యాన్ని మెరుగుపర్చాలని ప్రజలు కోరతున్నారు.

విద్యార్థులకు నాణ్యమైన భోజనం పెట్టడం లేదు

- మొగుళ్లపల్లి గురుకుల పాఠశాల విద్యార్థుల తల్లితండ్రుల రాస్తారోకో



రాస్తారోకో చేస్తున్న విద్యార్థుల తల్లిదండ్రులు.

ములుగు రూరల్: మండలంలోని మల్లంపల్లిలో కొత్తగా ఏర్పాటు చేసిన మొగుళ్లపల్లి బీసీ గురుకుల విద్యార్థులకు నాణ్యమైన భోజనం పెట్టడం లేదని ఆదివారం విద్యార్థుల తల్లిదండ్రులు జాతీయ రహదారిపై రాస్తారోకో చేశారు. గురుకుల పాఠశాలలు అరకొర వసతుల మధ్య నిర్వహిస్తున్నారని తల్లిదండ్రులు ఆరోపించారు. విద్యా సంవత్సరం మొదలై 2 నెలలు గడుస్తున్నా విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు ఇవ్వలేదని, మల్లంపల్లిలో గురుకులం కోసం ఏర్పాటు చేసిన భవనం వర్షాలకు కురుస్తుందని, విద్యార్థులు రాత్రి వెళ నిద్రకూడా పోవడం లేదన్నారు. మెనూ ప్రకారం సమయానికి భోజనం పెట్టడం లేదన్నారు. ములుగు ఎస్సై ఓదెల వెంకటేశ్ సంఘటన స్థలానికి చేరుకొని ధర్నాను విరమింప జేశారు.

అవార్డులు అందుకున్న బంజారా ఉద్యోగులు



అవార్డు అందుకుంటున్న వైద్యాధికారి రవీందర్

గోవిందరావుపేట: ఉత్తమ సేవలందిస్తున్న బంజారా ఉద్యోగులను ఆదివారం స్పీకర్ అభినందించారు. జిల్లా కేంద్రంలో తెలంగాణ స్టేట్ ట్రైబ్స్ ఎంప్లాయీస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన జిల్లా స్థాయి బంజారా ఉత్తమ సేవా పురస్కార్ కార్యక్రమంలో భాగంగా గోవిందరావుపేట పీహెచ్‌సీ వైద్యాధికారి పోరిక రవీందర్, ఉపాధ్యాయుడు పాడియా తులసీరాం అవార్డులు అందుకున్నారు. కార్యక్రమంలో టెస్టా జిల్లా అధ్యక్షుడు సక్రునాయక్‌తో పాటు నాయకులు పాల్గొన్నారు.

డీఈఓను నియమించాలి

ములుగు: రెగ్యూలర్ జిల్లా విద్యాశాఖ అధికారిని నియమించాలని ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు కుమ్మరి సాగర్ డిమాండ్ చేశారు. మండలకేంద్రంలో ఆదివారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రభుత్వ పాఠశాలలోని మౌలిక వసతులు, ఉపాధ్యాయుల కొరతను తీర్చాలని డిమాండ్ చేశారు. విద్యాశాఖ మంత్రి కడియం శ్రీహరి పాఠశాలలో సబ్జెక్ట్ టీచర్లు లేకుంటే విద్యావలంటర్లీను నియమించాలని ఆదేశాలు జారీ చేసినా నియమించలేదని ఆరోపించారు. ప్రభుత్వ పాఠశాలలపై అధికారుల పర్యవేక్షణ కొరవడిందన్నారు. కలెక్టర్ స్పందించి రెగ్యూలర్ డీఈఓను నియమించాలని కోరారు.

లోకల్ వాయిస్

కోతులు, కుక్కల బెడద



ఎస్ఎస్ తాడ్వాయి: మండలకేంద్రంలో కోతులు, కుక్కల బెడద ఎక్కువైంది. అదమారిస్తే కోతులు ఇళ్లలోకి చేరి గందరగోళం చేస్తున్నాయి. ఆహార పదార్థాలను ఎత్తుకెళ్తున్నాయి. మీద పడి కరుస్తూ అందరినీ భయాందోళనకు గురిచేస్తున్నాయి. గ్రామంలో కుక్కలు గుంపులు, గుంపులుగా తిరిగుతూ గ్రామస్తులను ఇబ్బందులకు గురిచేస్తున్నాయి. గ్రామపంచాయతీ అధికారులు స్పందించి కోతుల, కుక్కల నివారణకు చర్యలు తీసుకోవాలి.

– కోమరం కళ్యాణి

తహసీల్దార్ కార్యాలయంలో టాయిలెట్స్ నిర్మించాలి



ములుగు: తహసీల్దార్ కార్యాలయంలో టాయిలెట్స్ లేకపోవడంతో ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. డివిజన్‌కేంద్రం కావడంతో పలు మండలాల నుంచి వందలాది మంది తహసీల్దార్ కార్యాలయాని వస్తూ ఉంటారు. ముఖ్యంగా మహిళలు అవస్థలు పడుతున్నారు. అధికారులు స్పందించి మరుగుదొడ్లు నిర్మించాలి.

–చిందం శ్రావణ్, బరిగలోనిపల్లి,

మరిన్ని జోన్ వార్తలు 12వ పేజీలో





జయజానకీ నాయక
తిరుమల కళామందిర్ (ములుగు)
11.30, 2.30, 6.30, 9.30
జయజానకీ నాయక
మేయర్ రంగా (పస్రా)
11.30, 2.30, 6.30, 9.30
గౌతమినంద
వెంకటేశ్వర (ఏటూర్‌నాగారం)
11.30, 2.30, 6.30, 9.30

పొలాలను ముంచెత్తిన కొంగాల వాగు



నీట మునిగిన పంట పొలం

వాజేడు: రెండు రోజులుగా కురుస్తున్న వర్షాలకు మండల పరిధిలోని కొంగాల వాగు ఉధృతంగా ప్రవహించి పంట పొలాలను ముంచెత్తింది. మండలపరిధిలోని దూలాపురం సమీపంలో జాతీయ రహదారికి కింద ఉన్న పదెకరాల పంట పొలాలు నీటిలో మునిగిపోయాయి.

ఐటీడీఏ పీఓగా ఐఏఎస్‌ను నియమించాలి



మాట్లాడుతున్న రవి

ఎస్‌ఎస్‌తాడ్వాయి: ఐటీడీఏ పీఓగా ఐఏ ఎస్‌ను నియమించాల ని ఆదివాసీ విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కోప్పుల రవి డి మాండ్ చేశారు. ఆది వారం మండల కేం ద్రంలోని గ్రామపంచాయతీ అవరణలో డివిజన్ అధ్యక్షుడు దబ్బగట్ల శ్రీకాంత్ అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. 2012లో ఏజెన్సీ డీఎస్సీ పోస్టులను మైదాన ప్రాంతాల గిరిజన అభ్యర్థులతో భర్తీ చేశారని, ఆ పోస్టులను రద్దు చేసి ఏజెన్సీలోని ఆదివాసీ అభ్యర్థులకు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఆదివాసీల అభివృద్ధికి కృషి చేస్తానన్న పీఓ మైదాన ప్రాంతాల అభివృద్ధికి, ఆప్రాంత గిరిజనులకు ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు కంకణం కట్టుకున్నారన్నారు. ఐటీడీఏ పీఓగా విధుల్లో చేరిన నాటి నుంచి ఆదివాసీలకు అన్యాయం చేశారని ఆరోపించారు. రుణాలు సైతం ఐటీడీఏలో పనిచేస్తున్న ఉద్యోగుల కుటుంబాలకే చెందాయన్నారు. సమావేశంలో పిరీల సందీప్, కొర్నెబెల్లి సింగం, వినోద్ ఉన్నారు.

మృతురాలి కుటుంబానికి పరామర్శ

ములుగు రూరల్: మండలంలోని కొడిశకుంట గ్రామానికి చెందిన కొల్లెటి వెంకటమ్మ (80) ఆదివారం అనారోగ్యంతో మృతి చెందడంతో వారి కుటంబ సభ్యులను టీడీపీ మండల అధ్యక్షుడు పల్లె జయపాల్‌రెడ్డి పరామర్శించారు. వెంకటమ్మ మృతదేహం వద్ద నివాళులర్పించారు. వైస్ ఎంపీపీ దేవరనేని స్వామిరావు, నాయకులు వాకిట రామకృష్ణ, భూక్యా అమర్‌సింగ్, సూరం రమేష్, శ్రీనివాస్, బాలాజీ, హట్కర్ స్వామి, కుమార్ పాల్గొన్నారు.

భారీ వర్షాలకు నిండిన చెరువులు





మత్తడి పోస్తున్న లక్నవరం సరస్సు, కయాకింగ్ బోట్లలో పర్యాటకులు

గోవిందరావుపేట: రెండు రోజులపాటు కురిసిన వర్షాలకు మండలంలోని లక్నవరం సరస్సుతోపాటు అన్ని చెరువులు, కుంటలు నిండాయి. లక్నవరం సరస్సు రెండు రోజుల క్రితం 25 అడుగులు ఉండగా, ఇప్పుడు 10 అడుగుల మేర నీరు చేరి అడుగు ఎత్తులో మత్తడి పోస్తోంది. దీంతో రైతులు ఆనందం వ్యక్తం చేస్తుండగా, పర్యాటకులకు కనువిందు చేస్తోంది. కొద్ది నెలలుగా తక్కువ నీటిలో బోటింగ్ చేసిన పర్యాటకులకు చెరువులోకి నీరు చేరుకోగా పండుగ వాతావరణం నెలకొంది. లక్నవరం సరస్సుతోపాటు చల్వాయి శివారులోని గౌరారం చెరువు, కర్లపల్లిలోని లక్ష్మీపురం చెరువుతోపాటు అన్ని చిన్నా పెద్ద కుంటలు నిండాయి.

గత ఏడాది కంటే 20 రోజులు ఆలస్యంగా..

గత ఏడాది లక్నవరం సరస్సు జూలై 31నాటికి పూర్తి స్థాయిలో నిండగా రెండురోజుల తర్వాత అలుగు పడింది. 2015లో జూన్ నెలాఖరుకే మత్తడి పడి ఆశ్చర్యపరిచింది. ఈ ఏడాది రెండు రోజుల క్రితం వరకు 25 అడుగుల నీరే ఉండగా, వర్షాకాలపు సీజన్ వరకు నీరు అందుతుందనే ఆశతో ఉన్న రైతులు ప్రస్తుతం సరస్సు నిండడంతో సంతోషంలో మునిగితేలుతున్నారు.

వయోజన అక్షరాస్యులకు పరీక్షలు

ఎస్‌ఎస్‌తాడ్వాయి: మండలంలోని సాక్షరభారత్‌కేంద్రంలోని అక్షరాస్యులకు ఆదివారం నేషన్ ఇన్‌స్టూట్ ఆఫ్ ఓపెన్ స్కూల్(ఎన్ ఐఓఎస్) పరీక్షలు నిర్వహించింది. మండలంలోని కామరం సాక్షర భారతి కేంద్రంలో పరీక్ష నిర్వహించారు. గ్రామ సర్పంచ్ ప్రశ్నాపత్రాలను అందజేసి పర్యవేక్షించారు. అనంతరం మండల కోఆర్డినేటర్ బాగే శ్రీనివాస్ మాట్లాడుతూ 80 మంది అక్షరాస్యులు పరీక్ష రాసినట్లు తెలిపారు. కార్యక్రమంలో గ్రామ కోఆర్డినేటర్లు సృజన తదితరులు పాల్గొన్నారు.

రాజీవ్‌గాంధీ సేవలు చిరస్మరణీయం



కేక్ తినిపించుకుంటున్న నాయకులు

ములుగు: రాజీవ్‌గాంధీ 73వ జయంతిని కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆదివారం నిర్వహించారు. మండలకేంద్రంలోని పార్టీ కార్యాలయంలో టీపీసీసీ సభ్యుడు, మాజీ ఎమ్మెల్యే పోదెం వీరయ్య ఆధ్వర్యంలో కేక్‌కట్ చేసి సంబురాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా పోదెం వీరయ్య మాట్లాడుతూ దేశాన్ని సుభిక్షంగా పరిపాలించిన ఘనత రాజీవ్‌గాంధీకే దక్కుతుందని అన్నారు. ఆయన సేవలు చిరస్మరణీయమని కొనియాడారు. కార్యక్రమంలో ఎంపీటీసీ సభ్యుడు ఇమ్మడి రాజుయాదవ్, ఉమ్మడి జిల్లా ప్రధాన కార్యదర్శి మసరగాని వినయ్‌కుమార్, మార్కెట్ మాజీ కమిటీ చైర్మన్ మల్లాడి రాంరెడ్డి, మండల అధ్యక్షుడు వేములపల్లి భిక్షపతి, పట్టణ అధ్యక్షుడు యూనస్, నాయకులు చెన్న కిషోర్, దూడబోయిన శ్రీనివాస్, కాకా పురుషోత్తం, కొడిపాక మహేందర్ పాల్గొన్నారు.

ఘనంగా ఎంపీ సీతారాంనాయక్ జన్మదినం

వెంకటాపురం(కె): మండలం కేంద్రంలో మహబూబాబాద్ ఎంపీ సీతారాంనాయక్ జన్మదిన వేడుకలను ఆదివారం టీఆర్‌ఎస్‌సీనియర్ నాయకుడు చిడెం రవికుమార్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ ను కట్ చేసి స్వీట్లు పంచిపెట్టారు. కార్యక్రమంలో ఎంపీపీ ఎట్టి ఝాన్సీలక్ష్మిబాయి, సర్పంచ్ జెజ్జరి నారాయణమ్మ, నాయకులు ఉప్పల కృష్ణమూర్తి, పిలారి శెట్టి మురళి, వేల్పూరి లక్ష్మినారాయణ తదితరులు ఉన్నారు.



వైస్ ఎంపీపీకి కేక్ తినిపిస్తున్న విక్రాంత్

వాజేడు: ఎంపీ సీతారాం నాయక్ 61వ జన్మదిన వేడుకలను టీఆర్‌ఎస్ మండల నాయకులు ఆదివారం ఘణంగా నిర్వహించారు. ఎంపీడీఓ కార్యాలయంలో పార్టీ మండల అధ్యక్షుడు కాకర్లపూడి విక్రాంత్ కేక్ కట్ చేసి వైస్ ఎంపీపీకి తినిపించారు. విక్రాంత్ మాట్లాడుతూ ముఖ్యమంత్రికి కేంద్ర ప్రభుత్వం అవార్డు ఇవ్వడం హర్షించదగిన విషయమన్నారు. కార్యక్రమంలో రామకృష్ణారెడ్డి, సురేష్, సాంబశివరావు, ఎల్లయ్య, వాసు, మీనయ్య, వెంకటేశ్వర్లు, సరబాబు పాల్గొన్నారు.

ఇంటర్వ్యూ

– మునుకుంట్ల సంతోష్ ఏఓ



అంశం: వరుసగా కురుస్తున్న వర్షాలు, పంటల పరిరక్షణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలు

ములుగు: **ప్రశ్న:** వరుసగా మూడు రోజుల నుంచి వర్షాలు కురుస్తున్నాయి. పంటల సంరక్షణకు రైతులు ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలి

సమాధానం: వరుసగా కురుస్తున్న వర్షాలు వరి నాట్లు వేసుకునేందుకు సహకరిస్తాయి. రైతులు వరి నాట్లు వేసిన అనంతరం పొలాల్లో నీరు నిల్వ చేసుకోవాలి. దీంతో పాటు గండ్లను పూడ్చి తగిన చర్య తీసుకుంటే మూడు నుంచి నాలుగు రోజుల్లో నాట్లు అంటుకొని పిలకలు వేస్తాయి.

ప్రశ్న: ముదిరిన నారు విషయంలో ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలి

సమాధానం: ప్రస్తుతం రైతులు పోసిన వరినార్లు 40 రోజుల వరకు ఉండి ముదిరిపోయాయి. ఈ సమయంలో నాట్లు వేసే రైతులు ముదిరిన నారు కోసలను కత్తిరించి నాటు వేసుకోవాలి. దీంతో పాటు ఒకే చోట నాలుగు నుంచి ఏడు నారు మొదళ్లను వేసుకోవాలి. దీంతో నాట్లలలో పిలకలు ఎక్కువగా వచ్చి పంట వృద్ధి చెందుతుంది.

ప్రశ్న: పత్తి రైతులు ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలి

సమాధానం: వరుసగా పడుతున్న వర్షాలతో పత్తి పంట సాళ్లలో ఎక్కువగా నీళ్లు నిల్వ ఉండి పంటకు నష్టం కలిగే ప్రమాదం ఉంది. రైతులు దీనిని గమనించి పొలంలో నిల్వ ఉన్న నీటిని కాల్వల ద్వారా బయటికి పంపించాలి. లేనిపక్షంలో చెట్లు పాలిపోయి చనిపోయే ప్రమాదం ఉంది.

గిరిజన రైతులకు ఏవీటీ విత్తనాలు ఇవ్వాలి

వెంకటాపురం(కె): వెంకటాపురం మండలంలో గిరిజన రైతులకు ఏవీటీ బాండ్ విత్తనాలు ఇవ్వాలని, సన్న,చిన్నకారు,గిరిజన రైతులకు ఇచ్చే వరకు పోరాటాన్ని కొనసాగిస్తామని మండల అఖిలపక్షం నాయకులు అన్నారు. ఆదివారం నాటికి గిరిజన సన్న,చిన్నకారు రైతులకు ఏవీటీ బాండ్ ఇవ్వాలని కోరుతూ అఖిలపక్షం ఆధ్వర్యంలో చేపట్టిన రిలేనిరహార దీక్షలు మూడో రోజుకు చేరుకున్నాయి. అఖి లపక్షం నాయకులు కుమ్మరి శ్రీనుమాట్లాడుతూ దీక్షలను భగ్నం చేసేందుకు కొంతమంది అధి కార పార్టీ నాయకులు కుట్రలు పన్నుతున్నారని అన్నారు.

అభివృద్ధి పనులపై సమావేశం

ములుగు రూరల్: టీఆర్‌ఎస్ ఆధ్వర్యంలో చేపట్టిన అభివృద్ధి పనులపై మండలంలోని ఇంచర్ల లో మండల ప్రధాన కార్యదర్శి, గ్రామ ఇన్‌చార్జి గట్ల శ్రీనివాస్‌రెడ్డి ఆధ్వర్యంలో ఆదివారం సమావేశం నిర్వహించారు. శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర గిరిజన శాఖ మంత్రి అజ్మీరా చందూలాల్ సీడీఎఫ్ నిధుల నుంచి గ్రామంలో ఎస్సీ కాలనీలో డబుల్ బెడ్ రూం ఇళ్ల నిర్మాణం, సీసీ రోడ్లు , డ్రైనేజీలు, స్కూల్ బిల్డింగ్ నిర్మాణానికి మంత్రికి వినతి పత్రం అందించామన్నారు. గ్రామంలో నెలకొన్న సమస్యలను మంత్రి దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. ప్రభుత్వం రైతులకు రుణ మాఫీ మూడో విడత, నాల్గవ విడుత డబ్బులను సొసైటీ అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారని ఆరోపించారు. గ్రామ శాఖ అధ్యక్షుడు మోరె రాజయ్య, ఎంపీటీసీ సభ్యుడు శానబోయిన అశోక్, లక్ష్మన్, రమేష్, వెంకటేష్, చిన్నా, లింగయ్య, నారాయణస్వామి, రఘుపతి, రాజేందర్ పాల్గొన్నారు.